


# శిలలపై చెక్కిన కవిత్వం  - హంపి

*మానవునికి దేవునికి మధ్య స్పర్ధను తెలుసుకోవాలంటే భూమిమీద ఉన్న  ఒకేఒక ప్రదేశం -హంపి.*

*దశరథ్*



మూలం

Hampi Vijayanagara

By

John M Fritz & George Michell

స్వేఛ్ఛానువాదం

# శిలల పై చెక్కిన కవిత్వం

దశరధ్

ప్రవేశిక ..... 5

హంపి వేధన ..... 6

పౌరాణిక భూభాగం..... 8

విజయనగర మరియు దాని పాలకులు ..... 10

రాజధాని యొక్క విన్యాసం ..... 17

ఆస్తానజీవితం..... 19

శిల్పశాస్త్రము మరియు కళ ..... 22

ధార్మిక ఆరాధన..... 26

ఉత్సవాలు ,పండుగలు, తిరునాళ్ళు ..... 30

విజయనగరంలో ముస్లింలు మరియు యూరోపియన్లు..... 33

హంపి పరిశీలన ..... 36

హంపి కి ముప్పు..... 40

హంపి శోధన ..... 42

హంపి & విరూపాక్ష దేవాలయ సముదాయం ..... 43

మన్మధ తటాకము ..... 49

హిమకూట పర్వతం ..... 51

ఏకశిల వినాయకుళ్ళు..... 55

కృష్ణాలయ సముదాయము ..... 56

ఏకశిలా నరసింహస్వామి ..... 59

ఉద్దాన వీరభద్ర దేవాలయం & చాత్ర ..... 60

అష్టభుజ దొన మరియు భోజనశాల..... 62

భూగర్భ దేవాలయం ........ 64

రాజమందిరము........ 65

జెనానా ఆవరణము ........ 67

ఏనుగు లాయం మరియు దగ్గరలోని ఇతర నిర్మాణాలు ........ 70

వెయ్యి రాముళ్ళ గుడి. ........ 73

హజారరామ గుడికి పరమట పక్క........ 78

కొలువుకూటము ,మహానవమి దిబ్బ మరియు తటాకాలు ........ 79

రాణీగారి స్థానఘట్టం మరియు అష్టభుజ స్థానపుగది ........ 82

ఛంద్రశేఖరస్వామి ధేవళం........ 84

పురావస్తుశాఖ సంగ్రహాలయం........ 85

పట్టాభిరామ ధేవాలయ సముధాయం ........ 87

అర్ధగోళాకార ద్వారం ........ 89

గనగిట్టి జైన దేవాలయం మరియు ........ 90

భీముని ద్వారం ........ 91

మాల్యవంత కొండ........ 92

అహమ్మద్ ఖాన్ మసీద్, సమాధి మరియు తలారీ ఘట్ట ద్వారం........ 93

విఠల్ దేవాలయ ప్రాంగణము ........ 94

సుగ్రీవుని గుహ మరియు నరసింహుని దేవళము........ 99

తిరువేంగళనాథ) అచ్యుతరాయ (దేవాలయ సముదాయం........ 100

కొదండరాముని గుడి మరియు నదిఒడ్డున శిల్పకళ........ 101

హంపి బజారు చివర మరియు మాతంగ కొండ........ 103

హొస్పేట్ ........ 105



**అంకితం**

మాధవికి

తను కోల్పోయిన అనేక గంటల కాలానికి

# శిలల పై చెక్కిన కవిత్వం

## ప్రవేశిక

దక్షిణ భారతదేశం లో అతిపెద్ద, సంపన్నమైన, అత్యంత శక్తివంతమైన విజయనగర సామ్రాజ్యానికి రాజధాని అయిన హంపి(విజయనగర) ఆంధ్రప్రదేశ్ సరిహద్దు సమీపంలో, కేంద్ర కర్ణాటకలో తుంగభద్ర నదిఒడ్డున ఉంది. ఇది బెంగుళూర్ నుండి 353 కిలోమీటర్లు , 74 కిలోమీటర్ల దూరంలో బళ్ళారి , హోస్పేట్ నుండి 13 కిలోమీటర్లు దూరంలో మరియు తుంగభద్ర నది ఒడ్డునే ఉన్న మంత్రాలయం నుండి 150 కిలోమీటర్ల దూరంలో ఉంది . హంపి యొక్క చారిత్రక ప్రతిష్ట ,వైవిధ్యమైన , విస్తృతమైన భౌతిక అవశేషాలు - శిధిలాలు, ఎత్తు పల్లాల పర్వత శ్రేణులు , అద్భుతమైన అమరికతో నది తుంగభద్ర , గొప్ప ప్రకృతి దృశ్యలు, మైదానాలు మరియు కొనసాగుతున్న పురావస్తు పరిశోధనలు అన్ని కలసి పర్యాటకులకు ప్రముఖ అంతర్జాతీయ గమ్యమైంది. ఇది UNESCO చే ప్రపంచ వారసత్వ ప్రదేశం గా గుర్తించబడింది.1600 లకు పైగా మిగిలి పోయిన అవశేషాలు నుండి , ఒకప్పటి మహాసామ్రాజ్యానికి సంబందించిన పవిత్ర దేవాలయాల సముదాయాలు ,తీర్థాలు, పుణ్యక్షేత్రాలు , స్థంభాలతో కూడిన మండపాలు , స్మారక నిర్మాణాలు, ముఖద్వారాలు , తనిఖీస్థలాలు, నీటి పారుదల నిర్మాణాలు ,రాజభవన పునాది పీఠాలు, పూర్వకాలపు విపిణి వీధులు, కొత్తళములు , కొలువుకూటములు, ధన ధాన్యాగారాలు మొదలైనవి స్పష్టంగా గుర్తించవచ్చు. వీటిలో ముఖ్యమైన కృష్ణ దేవాలయ సముదాయం, నరసింహ, గణేశ దేవాలయాలు, హేమకూట గుడి సమూహం, అచ్యుతరాయ ఆలయ ప్రాంగణం, విఠల్ దేవాలయ సముదాయం, పట్టాభిరామ ఆలయ ప్రాంగణం, లోటస్ మహల్ కట్టడాలు ఎన్నో, సిరిపోయినా చిన్నెలు పోలేదనట్లు నిలిచిఉన్నాయి.

హంపి శిథిలమైన స్థితి లోఉన్నప్పటికీ, ఎంతో ప్రజాకర్షణ కలిగినది కావటం మూలంగా ప్రతి సంవత్సరం వందల వేలమంది యాత్రికులని ఆకర్షిస్తూనే ఉంది. విసిరేసినట్లుగా ఉండే బండరాళ్ళ కొండలు విరివిగా వ్యాపించి ఉన్న హంపి నేపథ్యం నిరుప మానమైనది. హంపిలోని ప్రతిమలుపు ఒక అద్భుతాన్ని ఆవిష్కరిస్తుంది. యాత్రికులకు ఇంపు , సందర్శకులకు సొంపు ను కలిగించే ఈ హంపి లో కనిపించే ప్రతి శిల్పం / శిధిలం వెనుక కనిపించని కధలు ఏన్నో!

## హంపి వేధన

సర్వనిర్మాణముని శిలాస్థావరంబు
నాడు హంపీ వెలుంగు విన్నాణమందు
సర్వనిర్మూలనము శిలాస్థావరంబు
నేడు హంపీ నసించిన పాడుస్థితిని
(కొడాలి సుబ్బారావు – హంపీక్షేత్రం)

విజయనగరం లో , దేవతలకు నెలవైన ఒకప్పుటి గుళ్ళు , ఇప్పటి ఈ నగరీకరణ పీడనానికి అణచివేయ బడుతున్నాయి.ఎంచి తేల్చిన 550 స్మారక నిర్మాణాలలో 58 ని మాత్రమే రక్షిత పథకంలో చేర్చారు. అనేక చారిత్రాత్మక గ్రామాలు, దేవాలయాలు, మండపాలు, నివాస భవనాలు మరియు దుఖాణాలు రక్షించ వలసిన వాటిలో చేర్చకపోవడం శోచనీయము.హంపి లో విస్తారమైన (400 ఎకరాలలో) భూబాగంలో పరచుకొని ఉన్న ఈ స్మారక నిర్మాణాలను పరిరక్షించడానికి , నిలిపి ఉంచడానికి ఒక సంస్థను ఏర్పాటు చేయడమే పెను సవాలు. ప్రతిరోజు పరిసరాలలో జరుగుతున్న నూతన నిర్మాణాల కోసం ఇక్కడినుంచి ప్రాచీన ద్రవ్యాన్ని, సంపధను త్వరితగతిని తొలగిస్తున్నారు. క్రొత్త రహదారులు, భవనాలు మన ఈ గుర్తింపు పొందిన వారసత్వపు సంపదను అన్యాయంగా ఆక్రమించుకుంటున్నాయి. ఈ స్మారక నిర్మాణాలకు అంగుళం దూరంలో , కొన్ని సందర్భాలలో పురావస్తు ప్రాధాన్యంగల స్థలాలలో నివాసగృహాలను, అంగళ్ళలను చూడవచ్చు.

అడవుల్ని నరికివేయడం, పెరుగుతున్న వాహనవినియోగము మరియు పారిశ్రామిక కాలుష్యం హంపిలోని సున్నితమైన ఈ సృజనాత్మక రచనకు హాని కల్గిస్తున్నాయి. వీటి దుష్పరిమాణాలలో మొదటిది, విరూపాక్ష దేవాలయం లోకప్పుపై చిత్రించిన చిత్తరువులు వెలసిపోయి కళతప్పిన వైనం చూస్తే కనులు చెమర్చడం ఖాయం. ఇవిఅన్నీ కూడా సహజసిద్ధమైన రంగులతో చిత్రించిన మహా అద్భుత కళాఖండాలు. అయితే , ఈ ప్రాంతంలో అనేక ఖనిజ (ఇనుప ఖనిజం, మాంగనీస్) నిక్షేపాలు ఉండటం, గనులతవ్వకం అనేక సంవత్సరాల నుండి జరిగుతుంది .అంతర్జాతీయ విపణిలో ఇనుప ఖనిజం సరఫరా కోసం ఇటీవలి అనూహ్యమైన పెరుగుదల, ఈ జిల్లాలో గనులతవ్వకం విపరీతంగా పెరగడానికి దారితీసింది. . 'గాలి' ఉన్నప్పుడే తూర్పార పట్టాలి అని వ్యాపారవేత్తలందరు,

ఈ గనుల్లోకే దిగారు. ఫలితంగా భారతదేశ వారసత్వపు సంపదలైన హంపి అలాగే తుంగభద్ర ఆనకట్టలకు పెనుముప్పు వాటిల్లేలా ఉంది, మన ప్రభుత్వాలు మాత్రం  ఆవును చంపి చెప్పులు దానం చేసినట్లు ఏవో పనికిమాలిన కార్యక్రమాలు చేస్తూనేఉన్నాయి కానీ మిగిలిన వాటినైనా మిగల్చడానికి తగిన చర్యలేమీ చేపట్టటంలేదు.

వ్వవసాయానికి, పరిశ్రమలకు మరియు బాద్యతారహితమైన పర్యాటక అవసరాలకు నేలను చాలా తీవ్ర స్థాయిలో వాడుతున్న పైనం , విజయనగర సహజత్వానికి , సాంస్కృతిక తత్వానికి, పురావస్తు పర్యవరణానికి కఠినహాని చేకూర్చేలాఉంది. కాలుష్యం, కొల్లగొట్టటం, నియంత్రణ లేని రాతి గనుల తవ్వకం మరియు అసలే అంతంతమాత్రంగా ఉన్న స్మారక నిర్మాణాల సంరక్షణ ప్రస్తుత రక్షణకు ప్రతిబంధకాలు గా నిలిచాయి..



### పౌరాణిక భూభాగం

ఒకకొండ కొకకొండ ఊపి రాడగనీని
ఉరిత్రాటి యుచ్చులా నొప్పునొకట
ఒకకొండ నొకకొండ యొడిలోన లాలించి
చుబుకంబు నిమురులా చొచ్చునొకట
ఒకకొండ నొకకొండ ఓడించి యెత్తులో
జబ్బలు చరచులా సాగునొకట
ఒకకొండ రాజు పేరోలగంబున గట్లు
కొలచి యుండినలాగు కుదురు నొకట
కొండలును రాతిబండలు గూడ నిట్లు
మానవుల చేష్టలం దోనమాలు దద్దు
వరవడి గ్రహింపగా జీర్ణవైభవముల
మరచి పోగల్గుదుమె తెల్గు చరితమందు. (కొడాలి సుబ్బారావు – హంపీక్షేత్రం)




మీరు ఎలాంటి సందర్శకులు అయినా యాత్రికులుగా కానీ, పర్యాటకులుగా కానీ , హంపి పరిసరాలలో ముందుగా గమనించే విషయం ఇక్కడి విశేషమైన ప్రకృతి దృశ్యాలే. కొన్ని ప్రాచీన ఉపద్రవముల ద్వారా ఎర్పడిన సుదీర్ఘమైన గట్లు వంటి వరుసలతో , బూడిద, జేగురు మన్ను మరియు గులాబీ రంగులలో విసిరేసినట్లుగా ఉండే బండరాళ్ల తో ఏర్పడిన కొండలు. ఈ ప్రాంతాన్ని, భూ ఉపరితలం పై ఉన్న అత్యంత పురాతనమైనది మరియు అచంచలమైనది గా గుర్తించవచ్చు. గత మూడు వందల కోట్ల సంవత్సరాలుగా మొదట భూగర్భం లోపల , బయట పడిన తరువాత భూకంపాలు మరియు ఇతర ఉపద్రవాల వల్లనే కాక ఎండ, గాలి మరియు వర్షాల కోతకు గురికావడమే ఇక్కడి విబిన్న రాతి రూపాలకి కారణమై ఉంటుంది. విస్తారమైన ఈ భౌతిక కాలవ్యవదిలో, గుండ్రని, గోళాకారాల్లోకి వేరుచేయబడిన బండరాళ్లు ఎంతో అందముగా, ధీమాగా నిలిచి ఉన్నాయి. ఈ ఏకరీతిలో ముక్కలు చెయ్యబడ్డట్లుండే రాళ్ళు, శతాబ్దాలుగా, భవన నిర్మాణానికి ముడి సరుకును అపరిమితంగా సరఫరా చేసాయి. ఈ రాళ్ల అందాలను ద్విగుణీకరిస్తూ మన వాస్తుశిల్పులు నిర్మించిన భవన నిర్మాణాలన్నీ ఇప్పుడు ప్రమాదపుటంచున దీనంగా నిలిచి ఉన్నాయి చీకటి కొన్నాళ్ళు వెలుతురు కొన్నాళ్ళు అన్నట్లు.



తుంగభద్రా నది ఈశాన్య దిక్కునుండి నల్లజాళ్ళ మీదుగా కనుపాటునంత దూరం పారు తుంది., తరువాత అది ఒక సుందరమైన లోయ గుండా ప్రవహించి ప్రవాహానికి ఎదురుగా ఉన్న పెద్ద పెద్ద రాళ్ళ వరుసల మధ్య వడి వడిగా పారుతు చిన్న చిన్న జలపాతాలుగా, అందమైన కొండ కాలవలుగా మారుతూ ఉంటుంది. దక్షిణ ఒడ్డున 11. 5మీటర్ల ఎత్తులో ఉన్న మాతంగ కొండ నల్లరాతి శిఖరాలు మరియు అంజనాద్రి కొండ ఉత్తర ఒడ్డు నుండి దాదాపు 140 మీటర్ల ఎత్తుతో ఒక ఇరుకైన ఇరుకుదారి లోకి నెట్టబడినట్లుగా, తుంగభద్ర నది హంపి చేరుకుంటుంది, "చిఱు తేనెలా, అచ్చరల గొంతులా, గజ్జియల మ్రోతలా" . వరదల వలన దెబ్బతిన్నతీరం వెంబడి రాళ్ళు , చిన్న చిన్న ద్వీపాలను , మడుగులను మరియు చిన్న కొలనుల్ని సృష్టిస్తూ ప్రవాహం వేగంగా ముందుకు సాగుతుంది. నైరుతి నుండి ఈశాన్య దిశలో ప్రవహించే నదికి సమాంతరంగా దక్షిణాన ఒక లోయ ఉంది. బహుశా పూర్వకాలం లో ఈ నది పోంగి పొర్లిపోయి, ఇక్కడ వెల్లువగా ప్రవహించే ఉంటుంది. ఇంకా మరింత దక్షిణంగా ఉన్న ఎత్తైన శిలలు క్రమంగా అదృశ్యం అవుతూ విశాలమైన మైదానం లోకి వయ్యారిలా బిలబిలా నడుచుకుంటూ బయటపడుతుంది. నిటారుగా, ఏటవాలుగా , నునుపుగా ఉండే సందుర్ కోండల పాదాలు తాకే వరకు ఈ మైదానం లో దాదాపు 10 కిలోమీటర్లు కొనసాగుతంది ఈ ప్రయాణం.

హంపి మరియు చుట్టుపట్ల వుండే పల్లెలు , కొండలు రామాయణ ఇతిహాసంతో సంబందం ఉండడం వల్ల వాటిని పవిత్రమైనవిగా భావిస్తారు. వాలినుండి రక్షణ కై సుగ్రీవుడు మాతంగ పర్వతాన్ని ఆశ్రయించడం, రాముడు , సీత జాఢ కనుక్కోవడానికి వెళ్ళిన హనుమంతునికై నిరీక్షిస్తూ మాల్యవంత పర్వతం పై నివసించడం, అంజనగిరి, ఋష్యమూక పర్వతము మరియు పంపాసరోవరము , ఇలా కిష్కిధ కాండలో వివరించిన ప్రతి ప్రధేశం ఇక్కడి పరిసరాలే.

## విజయనగర మరియు దాని పాలకులు

కాలనిర్ణయానికి అందని అతి పురాతన పౌరాణిక ఆనవాళ్ళని పరగణించకుండా ఉంటే , విజయనగరమనే మహానగరం 14 వ శతాబ్దం మధ్యలో ఇక్కడ స్థాపించబడింది అని చెప్పవచ్చు. దాని వైభవం 1565 లో దోచుకోబడి పాడుబడే వరకు కొనసాగింది. విజయనగర చరిత్ర మనకు సమకాలీన స్మారక శాసనాలు నుండి, సామ్రాజ్యాన్ని సందర్శించిన విదేశీ ప్రయాణీకుల పాఠాలనుండి, పెర్షియన్ చరిత్రకారుల గాథలనుండి, ఆకాలంనాటి తెలుగు,కన్నడ ప్రభందకారుల సాహిత్యం నుండి బాగానే తెలుస్తూఉంది.

ఢిల్లీ సుల్తానుల సైన్యాలు , 14 వ శతాబ్దం ప్రారంభంలో , దక్షిణ భారతదేశం పై చేసిన దాడులనుంచి బయటపడడానికి చేసిన పెనుగులాటల పరిణామమే విజయనగరం పునాదులుగా వేయబడ్డాయని చెప్పవచ్చు . విజయనగర సామ్రాజ్యం దక్షణ భారతదేశం అంతా వ్యాప్తి చెందక ముందు దేవగిరి యాదవ సామ్రాజ్యం, వరంగల్ కాకతీయ సామ్రాజ్యం, మధురై యొక్క పాండ్యన్ సామ్రాజ్యం, కంపిలి చిన్న రాజ్యం మాత్రమే దక్కన్ లోని హిందూ రాష్ట్రాలు. ఈ రాజ్యాల్లన్ని పదేపదే ముస్లిం రాజులు ఆక్రమించినవే. 1336 నాటికి ఈ రాజ్యాల్లన్ని ఢిల్లీ సుల్తానులు అల్లా - ఉద్దీన్ ఖిల్జీ (1296-1316) మరియు ముహమ్మద్ బిన్ తుగ్లక్ (1324-1351) చేతుల్లో ఓడిపోయాయి. హొయసల సామ్రాజ్యం మాత్రం, ఢిల్లీ సుల్తానుల దాడి , ఆక్రమణల క్రమంలో, మిగిలిన ఏకైక హిందూ రాష్ట్రంగా నిలబడింది. ఢిల్లీ సుల్తానులను అప్పటి హొయసల రాజు వీర బల్లాల III (1291-1343) కనుక నిలువరించ లేకపోయినట్లయితే దక్షణ భారతదేశ చరిత్ర ఇంకోకలాగ ఉండేది. అప్పటికే జయించిన హిందూ రాజ్యాలనుంచి కొత్తగా లభించిన భూములు కాపాడుకోవటం ఢిల్లీ ప్రభువులకి కష్టతరమైపోవడం వలన, స్థానిక ప్రాతినిధ్యం లేకపోవటం వలన రాజకీయ శూన్యత ఏర్పడింది.అదే అదనుగా, తన ఐదుగురు కుమారులతో కలసి శింగమ వంటి స్థానిక నాయకులు వారి స్వయంప్రతిపత్తి ని ప్రకటించడానికి అవకాశం ఇచ్చింది. శింగమల యొక్క మూలం, వారి పూర్వోత్తరాలు కొంత వివాదాస్పదమైన విషయం. బహుశా , వారు ఢిల్లీ దళాలు వచ్చినపుడు తుంగభద్ర లోయలో ఉన్న చిన్న రాజ్యం కంపిల యొక్క పాలకుని సేవ లో ఉండిఉంటారు. కంపిల రాజు, ఢిల్లీ దళాలతో ఎంతో శౌర్యముగా పోరాడి వారిని నిలువరించాడు, కాని చివరికి 1327 లో చంపబడ్డాడు. శింగమ సోదరులు హరిహరరాయలు-1 అని పిలవబడిన హుక్కరాయలు (1336-56) మరియు బుక్కరాయలు (

1356-77 ) తుంగభద్ర నది దక్షిణ ఒడ్డున హంపి వద్ద ఉన్న విరూపాక్షుని దర్శించి మందిరాన్ని ఆశ్రయించటం మరియు పశ్చిమ కనుమలలోని ప్రముఖ మఠం శృంగేరిని, సందర్శించడం ద్వారా ఆప్రాంతాలని వారి ఆధీనంలోకి తెచ్చుకొని, అక్కడ చట్టబద్ధమైన నాయకులుగా కుదుటబడ్డారు.

ఒక అన్యోక్తికథ లో - యువ నాయకులైన హుక్కరాయలు, బుక్కరాయలు ఒకనాడు మాతంగ పర్వత ఏటవాలు ప్రాంతంలో వేటకు వెళ్ళినప్పుడు ఒక కుందేలు వారి వేటకుక్కలను హఠాత్తుగా ఒక మలుపులో అడ్డగించింది. ఈ సంఘటన గురించి వారి ఆధ్యాత్మిక గురువైన విద్యారణ్యస్వామిని వారు సంప్రదించగా, ఆయన దానిని ఒక పవిత్రమైన చిహ్నంగా సూచిస్తూ ఆప్రాంతం ఒక కొత్త నగర నిర్మాణానికి అనుకూలమైన తావు గా అంచనా వేసారు. విద్యారణ్యస్వామి శృంగేరి శారాదా పీఠానికి 12వ జగద్గురు (1380-1386) . ఒక వైపు ఏకధారగా ప్రవహించే తుంగభద్ర నది హద్దుగా మరియు మిగతా మూడు వైపులా రక్షణాత్మక కొండలు చుట్టుముట్టి ఉన్న నైసర్గిక ప్రాంతాన్ని రాజధాని నిర్మాణానికి ఎంచుకున్నారు. అసలు రాజధాని తుంగభద్ర నది ఉత్తర ఒడ్డున ఉన్న అనగోంధి, అయితే, అనంతరం ఇది బుక్క రాయ I పాలనలో నది యొక్క దక్షిణ ఒడ్డున, సమీపంలోని విజయనగరానికి తరలించబడింది. మోదటగా ఇక్కడ బుక్కరాయలే ఉత్సవ మరియు నివాస భవనాలని నిర్మించి విజయనగరం అనే కొత్త రాజధానికి అంకురార్పణ చేసారు. వారు తరువాతి కాలంలో , గణనీయమైన సైన్యాన్ని ముస్లిం కిరాయి సైనికులతో సహా కూడగట్టి ఢిల్లీ ఆక్రమణదారులు కోల్ల గోట్టిన భూభాగాలను తిరిగి లాక్కోవటం మోదలుపెట్టారు. హరిహర మరియు బుక్కరాయలు కొన్ని దశాబ్దాల్లోనే, తమిళనాడు సుదూర ప్రాంతాల తో సహా దక్షిణ భారతదేశం యొక్క ప్రధాన భాగాన్ని వారి నియంత్రణలోకి తీసుకురావటంలో సఫలీకృతులైయారు. 1343 లో మధురై సుల్తాన్ ఘియాసుద్దిన్ కు వ్యతిరేకంగా, జరిగిన ఒక యుద్ధంలో, హొయసల రాజు వీర బల్లాల III యొక్క మరణం తో, హొయసల సామ్రాజ్యం దిక్కు మోక్కు లేని దివాణం అయ్యింది. తరువాత హొయసల సామ్రాజ్యం దక్షణ భారతదేశంలో శీఘ్రంగా విస్తరిస్తున్న విజయనగర సామ్రాజ్యం తో విలీనమైంది. బుక్క రాయ I, 1374 నాటికి ఆర్కాట్ రాజుని, కోండవీటి రెడ్డిరాజుల్ని, మధురై సుల్తాన్ను, పశ్చిమాన గోవాను జయించి తుంగభద్ర కృష్ణా నదీపరివాహక ప్రాంతం మీద నియంత్రణను సాధించాడు. కాని హంపీ ఉత్తరంగా ఉన్న, కొత్తగా ఏర్పడిన బహమనీ రాజ్యం లో విస్తరించడానికి చేసిన వారి ప్రయత్నాలు ఎక్కువగా నిష్ఫలమైనాయి . ఆసమయంలో, సుల్తానులు కూడ అదే విధంగా డెక్కన్ లో విస్తరించాలనే లాలసతో తమ విధానం కొనసాగిస్తున్నారు.

రాజధానిలో విస్తృతమైన భవన సముదాయానికి రక్షణ వలయాం గా క్లిష్టమైన భారీ కోట గోడల్ని మొదటి బుక్కరాయని వారసుడైన అతని రెండవ కుమారుడు హరిహర - 2 (1377-1404) నిర్మించాడు. ఈ కాలంలోనే అనేక హిందూ దేవతల అలాగే జైన తీర్థంకరులకు అంకితం చేసిన వివిధ ఆలయాల నిర్మాణం జరిగింది. ఇతను కృష్ణా నది దాటి రాజ్యన్ని విస్తరించి మొత్తం దక్షణ భారతదేశాన్ని ఒక గొడుగు కిందకి తీసుకువచ్చి, విజయనగర రాజ్యాన్ని విశాల సామ్రాజ్యంగా స్థిరపఱచాడు,

| విజయనగర రాజులు | |
|---|---|
| సంగమ రాజవంశం | |
| హరిహరరాయ -1 | 1336–1356 |
| బుక్కరాయ-1 | 136–137 |
| హరిహరరాయ -2 | 1377–1404 |
| విరూపాక్షరాయ | 1404–1405 |
| బుక్కరాయ-2 | 1405–1406 |
| దేవరాయ-1 | 1406–1422 |
| రామచంద్రరాయ | 1422 |
| వీర విజయ బుక్కరాయ | 1422–1424 |
| దేవరాయ-2 | 1424–1446 |
| మల్లిఖార్జునరాయ | 1446–1465 |
| విరూపాక్షరాయ-2 | 1465–1485 |
| ప్రౌఢరాయ | 1485 |

సంగమ రాజవంశంలో తరువాత వచ్చిన రాజులు , ముఖ్యంగా దేవరాయ 1 ( 1406-22 ) పాలన సమయంలో విజయనగర సామ్రాజ్యం దక్షిణ భారతదేశం యొక్క తూర్పు తీరంలో ఒడిషా గజపతులను ఓడించి బంగాళాఖాతం నుండి పశ్చిమాన అరేబియా సముద్రం వరకు , ఉత్తరాన కృష్ణా నది నుండి దక్షిణాన తమిళనాడు కొన మొనల వరకు విస్తరించింది. ఈ విస్తారమైన భూభాగం యొక్క అపారమైన శక్తి సంపదలను దేదీప్యమాన మైన సామ్రాజ్య శోభకై విజయనగర నగరం వైపు మళ్లించాడు. వంపులున్నచోటికే కదా వాగులు! రక్షణ మరియు నీటిపారుదల రంగాలలో ముఖ్యమైన నిర్మాణాలు చేపట్టాడు. దేవరాయ-1 మరియు ఫిరౌజ్ షా బహమనీ (1397-1422) మధ్య ఒక వివాహ సంబంధం ఉన్నప్పటికీ , తుంగభద్ర , కృష్ణా నదుల మధ్య ఉన్న సారవంతమైన భూముల నియంత్రణపై ఉత్తరాన బహమనీ రాజ్యంతో నిరంతర సంఘర్షణతో ఇరు రాజ్యాల మద్యా పరిస్తితి ఎదురొమ్ము కుంపటిలా ఉండేది. ఎక్కడైనా మామ కాని వంగతోట దగ్గర కాదు కదా!. దేవ రాయ II (1424-1446) ని గజభితేకర అని పిలిచేవారు 1424 లో సింహాసనాన్ని అధిరోహించింది మొదలు కనులు నెత్తికెక్కిన భూస్వాముల్ని అలాగే దక్షిణ కాలికట్ దేశము యేలే సమ్రాట్ ను మరియు క్విలన తిరుగుబాటును

తీవ్రంగా అణిచివేశాడు. ఇతను సామంతరాజులను చేప్పుచేతల్లో ఉంచుకోవడంలో అందెవేసిన చేయి. లంక ద్వీపాన్ని ముట్టడించాడు మరియు బర్మా రాజులను సామంతుల్ని చేసుకొని వారికి కూడా చక్రవర్తి అయ్యాడు. యుద్ధవీరుడుగా గానే కాక సాహిత్యకారుడిగా కూడా దేవ రాయ II కు మంచి పేరు ఉంది. ఇతను కన్నడలో సొబగిన సోన, అమరుక వంటి కావ్యాలను, మహానాటక సుధానిధి వంటి సంస్కృతకావ్యాము రచించాడు. కత్తికి రెండోవైపు ఘంటం. సంస్కృత,కన్నడ భాషలలో కవి పండితుడైన గౌడడిండిమ బట్టును సాహిత్య వాదప్రతివాదము లలో ఓడించిన తెలుగు కవి శ్రీనాధునికి 'కవి సార్వభౌమ' బిరుదును ఇచ్చి గౌరవించినది ఇతని ఆస్థానంలోనే. దేవ రాయ II ను సంగమ రాజవంశ పాలకులలో బహు సమర్ధుడుగా చరిత్రకారులు గుర్తిస్తారు.

| సాలువ రాజవంశం | |
|---|---|
| సాలువ నరసింహ దేవరాయ | 1485–1491 |
| తిమ్మ భూపాల | 1491 |
| నరసింహరాయ- 2 | 1491–1505 |

15 వ శతాబ్దం మధ్య వరకు ప్రగతి పధం లో నిరాటంకంగా సాగిన సామ్రాజ్య యాత్ర , అదృష్టం కలసిరాకపోవడం తో క్షీణించిటం ప్రారంబమైంది. ముఖ్యంగా సంగమ రాజవంశం లో తరువాత వచ్చిన పాలకులు కార్య సాధకులు కాకపోవడం వలన , అలాగే రాజ్యం లోపల తిరుగుబాటు నాయకుల ప్రచ్చాన్న యుద్ధాల వలన రాజ్యం శక్తి సన్నగిల్లి పోయింది. అవిధేయులు పై చేయిగా ఉండడం వలన సాదించిన భూముల్ని క్రమంగా పోగొట్టుకొనే పరిస్థితి వచ్చింది. 1485 లో అధికారము చిక్కించుకోన్న నరసింహ సాల్వ ఈ పరిస్థితికి ముగింపు పలికి, విజయనగర ప్రతిష్ట పునరుద్ధరించి రెండవ రాజవంశం స్థాపించాడు. అతని హయాం 1491 వరకు మాత్రమే కొనసాగింది.ఈ సమయంలో రాజధాని లో ఏలాంటి భవననిర్మాణం జరిగిందని సూచించే చిన్న ఆధారం కూడా లేదు. అతని వారసులు అసమర్థులు కావడంచే పరిస్థితి ఒకసారి మళ్ళీ అతలాకుతలమైంది . తుళువ కుటుంబం ప్రభావంతో పనిచేసే అధికారులు ప్రభుత్వ రాజప్రతినిధులుగా మారారు. సాలువ నరసింహ దేవ రాయలు తరువాత 1491 లో తుళువ నరస నాయక తీవ్రమైన ప్రయత్నాలు చేసి తిరిగి పట్టుసాధించాడు . 1505 లో వీరా నరసింహ తుళువ

| తుళువ రాజవంశం | |
|---|---|
| తుళువ నరసనాయక | 1491–1503 |
| వీర నరసింహరాయ | 1503–1509 |
| కృష్ణదేవరాయ | 1509–1529 |
| అచ్యుత దేవరాయ | 1529–1542 |
| వెంకట-1 | 1542 |
| సదాశివరాయ | 1542–1570 |

సింహాసనాన్ని ఆక్రమించి అధికారాన్ని దక్కించుకోవడం విజయవంతమైన పాలకుల పరంపర కొనసాగించేందుకు సంకేతములు పంపుతూ మూడవ విజయనగర రాజవంశానికి తెర తీసింది.

కృష్ణ దేవరాయ (1509-1529) మరియు అతని వారసుడు , సవతి తల్లి కుమారుడు అచ్యుతరాయ(1529-42) కాలం లో విజయనగర సామ్రాజ్యం దాని శక్తి మరియు సజీవత్వాన్ని పతాకస్థాయికి చేర్చారు. అనేక మతపరమైన సముదాయాల సంస్థాపనము ద్వారా కేంద్రీకృతమైన నివాస ఆవాసములతో నగరాన్ని విస్తరించారు.వీటిలో కొన్ని ప్రత్యేకమైన శివారు స్థావరాలు నిర్మించటంతో నగరం యొక్క ప్రధాన ప్రహరీ నుండి బాగా దూరంగా ఉన్న నగర పరిసర ప్రదేశం కూడా విస్తరించింది.

దురదృష్టవశాత్తు తుళువ రాజవంశం పరిపాలన లో ఎక్కువ కాలం పెక్కుసార్లు పునరావృతం అయిన యుద్ధాలతోనే గడిచింది ముఖ్యంగా 1515-16 లో విజయనగర రాజ్యం ఉత్తర సరిహద్దుపై ఉన్న బీజాపూర్ రాష్ట్ర బహమనీ రాజు ఆదిల్ శాహిస్ సందడిలో సడేమియా అన్నట్లు , కృష్ణ దేవరాయలు బంగాళాఖాతం తీరంలో ఒక సైనిక కార్యక్రమం లో ఉన్న సమయం చూసి విజయనగరం మీద దాడి చేసి చాలాకోద్ది భూబాగాన్ని ఆక్రమించుకోగలిగాడు. ఏనుగు దాహానికి చూరునీళ్ళా? తరువాత అనతికాలం లోనే జరిగిన యుద్ధాం లో ఆక్రమించిన భూబాగం తో సహా మరి కోంత భూబాగాన్ని బీజాపూర్ రాష్ట్రం వదులుకోవలసి వచ్చింది. అతికించిన కోరమీసం ఎంతసేపు నిలుస్తుంది?



శ్రీ కృష్ణదేవరాయలు (తిరుమల దేవాలయం లోని కాంస్య విగ్రహం

తరువాతి దశాబ్దాలలో విజయనగర సామ్రాజ్యం దక్షిణ భారతదేశంలోని అన్ని ముఖ్య రాజ్యాలు మరియు ఐదుగురు దక్కను సుల్తానుల (బీజాపూర్, అహ్మద్ నగర్, , బేరార్ , గోల్కోండ , బీదర్) మిద ఆధిపత్య దండయాత్రలు చేసి పోరాడారు. సామ్రాజ్యం కృష్ణదేవరాయ పాలనలో విజయనగర సైన్యాలు నిలకడగా విజయాలు సాధించారు. ఆవహిస్తున్న సూర్యునికి అంధకారము ఎదురా ? ఎందరో అతిరథ మహారథులు, సామంతరాజులు కృష్ణదేవరాయలకు అగ్ర తాంబూలం ఇచ్చి అడుగులకు మడుగులోత్తారు.

కృష్ణదేవరాయలు జీవించి ఉన్నంత కాలం, ఐదుగురు దక్కను సుల్తానుల పక్కలోబల్లేమై, వారికి గుండె దిగులైనాడు. 1529 లో కృష్ణదేవరాయలు ఆదిల్ షా యొక్క ఆధీనంలో ఉన్నబెల్గాం పై దాడి కి సిద్ధమవుతున్నసమయంలో అనారోగ్యానికి గురై , తర్వాత మరణించాడు. ఈ పిడుగులాంటి వార్త విన్న అచ్యుతరాయ(1529-42) తానకు తానే తిరుపతి సమీపములోని కాళహస్తి దేవాలయాం లో పట్టాభిషేకం చేయించుకొని 1542 లో మరణించె వరకు విజయనగర సామ్రాజ్యాన్ని అవిచ్ఛిన్నంగా , శ్రేయస్కరంగా ఎంతో సమర్ధ నాయకత్వం కింద ఉత్తరాన ఉన్న సుల్తానులను నియంత్రిస్తు , రాజధాని యొక్క సంపదను పెంపొందిస్తు స్థిరంగా పరిపాలించాడు. అచ్యుత దేవ రాయలు 1542 లో మరణించినప్పుడు , అచ్యుత రాయ మేనల్లుడు, చిన్నవాడైన సదాశివ రాయను రాజుగా నియమించారు ,కానీ అతను ఉత్సవవిగ్రహమే. ఏకులాగ వచ్చి మేకులాగా అయినట్లు కృష్ణదేవరాయని అల్లుడు రామ రాయలే పూర్తి రాజ్యాధికారం చెలాయించెవాడు. సదాశివ రాయ పెద్దవాడై , రాజార్హుడై అధికారం కోసం అడిగాడు. వంతుకు గంతేస్తే దిగింది బుడ్డ అన్నట్లు , అతనిని చెరసాలలో బందించి, , అలియా రామ రాయే అసలు రాజయ్యాడు.

| అరవీడు రాజవంశం | |
|---|---|
| అలియ రామరాయ | 1542–1565 |
| తిరుమల దేవరాయ | 1565–1572 |
| శ్రీరంగ-1 | 1572–1586 |
| వెంకట-2 | 1586–1614 |
| శ్రీరంగ-2 | 1614 |
| రామదేవరాయ | 1617–1632 |
| వెంకట-3 | 1632–1642 |
| శ్రీరంగ-3 | 1642–1646 |

కృష్ణా నదికి ఉత్తరంగా ఉన్న బీజాపూర్, అహమద్ నగర్ , బేరార్ , గోల్కొండ , బీదర్ రాజ్యాల సుల్తానుల మధ్య ఎవరికి వారే యమునాతీరే లా ఉన్న అనైక్యతను ఆసరాగా చేసుకొని రామ రాయలు చొరవతో వారి రాజకీయ వ్యవహారాల్లో స్వయంగా జోక్యం చేసుకొనేవాడు. ఇద్దరు దెబ్బలాడితే మూడోవాడికే కదా లాభం.ఒక్కొక్క సుల్తానుకు వ్యతిరేకంగా వేరొక సుల్తానుకు సైనికపరంగా సహాయ మందిస్తు, తరచుగా పొత్తులు మార్చె దొరణి, సుల్తానులు నలుగురు నాలుగు దారులు గా ఉన్నన్నాళ్ళు మంచి ప్రతిఫలమే ఇచ్చింది. అయితే , 1563 నాటికి అతని ధురాలోచనల తో, తరిగిపోయన కఠిన ప్రత్యర్థులు అందరు ఒక కూటమి గా ఏర్పాడ్డారు. రాచపగ - పాము పగ కదా?. ఈ కుటమి రామ రాయాని కి వ్యతిరేకంగా సైన్యాన్ని కదిపి జనవరి 1565 లో విజయనగర దళాల పై ఘోరమైన యుద్ధం చేసారు. ఈ ధారుణ యుద్ధం విజయనగరానికి 100 కిలోమీటర్లు దూరంలో తళ్ళికోట అనే గ్రామం లో అలియా రామ రాయ ని బందించి , చంపిన తర్వాత

అయోమయం గందరగోళం లో ఉన్న విజయనగర సైన్యాలపై కూటమికి విజయం సులభమైంది. దొంగలు దొంగలు కలిసి ఊళ్ళు పంచుకున్నట్లు, తరువాత హంపిని సుల్తానుల సైన్యం దోచుకుటానికి , నాశనం చేయటానికి, కాల్చివేయడానికి కొన్ని నెలల పాటు అక్కడ ఉండిఉంటారు. హంపిలో ఎంత ఆమూలమైన ధ్వంసము జరిగిందంటే, తరువాతి విజయనగర రాజులు ఎన్నోసార్లు ఎంతగానో ప్రయత్నించినా దానిని పునః నిర్మించటం సాద్యం కాలేదు.

యద్దం తరువాత బ్రతికి బయటపడిన ఏకైక సేనాధిపతి , రామ రాయా తమ్ముడు అయిన తిరుమల దేవ రాయలు , సుల్తాలుల కనుగప్పి, 1000 ఏనుగులపై విస్తారమైన ఖజానాతో పాటు రాజకుటుంబాన్ని, చిన్న యువరాజు సదాశివ రాయల్ని విజయనగరం నుంచి పెనుకొండకు తరలించుక పొయాడు. తర్వాత అదే విజయనగరం దిక్కుమాలినదై, శిధిలమైపొయింది. ఆ తరువాత ఏరాజు దానిని ఆక్రమించలేదు. పరశురామునికి ప్రీతి అయితే ఇంక ఏరాజుకు ప్రీతిఅవుతుంది

విజయనగర సామ్రాజ్యాన్ని సందర్శించి , అప్పటి జీవనవిధాన్నాన్ని , రాజు శక్తిసామర్ధ్యాలను , రాజకీయ, ఆర్ధిక , సమాజిక పరిస్థితులను నమోదు చేసిన విదేశీ చరిత్రకారులు

| వరుస సంఖ్య | చరిత్రకారుడు | దేశం | సంవత్సరం | విజయనగర రాజు |
|---|---|---|---|---|
| 1 | Nicolo De Conti (నిఖొలో డి కొంటీ) | ఇటలీ | 1419-1444 | దేవరాయ I |
| | Nicolo De Conti (నిఖొలో డి కొంటీ) | | | బుక్కరాయ III |
| | Nicolo De Conti (నిఖొలో డి కొంటీ) | | | దేవరాయ II |
| 2 | Duarte Barbosa (దార్తే బర్భోసా) | ఫోర్చుగల్ | 1504-1514 | కృష్ణదేవరాయ |
| 3 | Fernao Nuniz | ఫోర్చుగల్ | 1536-1537 | అఛ్యుతదేవరాయ |
| 4 | Domingo Paes | ఫోర్చుగల్ | 1520 | కృష్ణదేవరాయ |
| 5 | Abdur Razzak | పర్షియా | 1443 | దేవరాయ II |
| 6 | Athanasius Nikitin | రష్యా | 1468-1474 | విరూపాక్షరాయ II |
| 7 | Garcia Da Orta | ఫోర్చుగల్ | 1534 | అఛ్యుతదేవరాయ |
| 8 | Ludovico di Varthema | ఇటలీ | 1502-1507 | కృష్ణదేవరాయ |
| 9 | Caesaro Federici | ఇటలీ | 1567 | వీర సధాశివరాయ |
| 10 | Firishtah | పర్షియా | 1596 | వెంకటపతి దేవరాయ II |
| 11 | Pietro della Valle | ఇటలీ | 1623 | తామ దేవరాయ |

## రాజధాని యొక్క విన్యాసం

అపారమైన సంపద , శక్తి, సామర్థ్యాలు మరియు బలం కలిగి , 25 చదరపు కిలోమీటర్ల వరకు విస్తరించిన విశాలమైన భూబాగం తో రెండువందల సంవత్సరాలు అధికారం, పెత్తనము చెలాయించిన విజయనగర మహానగరానికి సాటిరాగల సమకాలీన నగరం భారతదేశం లో ఇంకొకటి లేదు. రాజధాని నిర్మాణానికి రచించిన ప్రణాళికా ప్రతిభే ఇంత గొప్పగా నిలబడడాన్ని ప్రతిబింబిస్తుంది.

రాతి నిర్మాణలైన ప్రాకారం గోడలు ,ముఖద్వారాలు , దేవాలయాలు , పుణ్యక్షేత్రాలు, మండపాలు, తటాకములు మరియు రాజు ఆస్థానానికి , సైనిక విబాగానికి సంబంధించిన ఉత్సవ వినోద మరియు నివాస నిర్మాణాలు మాత్రమే కాల వైపరీత్యాలకు, ధారుణ దహనకాండలకు, అమానుష దోపిడీ దమనకాండలకు తట్టుకొని నిలబడి మనుగడలో ఉన్నాయి.

నేల మీద నిలచి ఉన్న పూర్తి భవనాలు , రాళ్ళూ రప్పలూ గా మిగిలిన గుర్తులను బట్టి వాటి ప్రణాళికల ప్రాభవాన్ని, భూస్థాపితము అయిన భవన భగ్నావశేషాల ద్వారా వాటి వాటి పరిపూర్ణతని అర్థం చేసుకోవచ్చు. సాధారణ జనాభా కి సంబంధించిన ఇళ్ళు మరియు దుకాణాలను మాత్రం కలకాలం నిలిచి ఉండే రాతి కట్చడాలుగా కాక మట్టి , రాళ్లు కలప, తాటి మరియు టెర్రకోట పెంకులు వంటి అశాశ్వతమైన పదార్థాలతో నిర్మించటం వలన నేలమట్టమై ఇప్పుడు మచ్చుకి కూడా లేకుండా హరించిపోయాయి. ఇంటికన్న గుడే పదిలం. ఇప్పటికే లభ్యమైన ఆదారాలతో , అసంపూర్ణమైనప్పటికి, రాజధాని మరియు దాని వివిధ మండలాల మొత్తం ప్రణాళికను గుర్తించవచ్చు .విజయనగర యొక్క కిలక ప్రదేశం చుట్టూ వలయాకారం లో కట్టిన భారీ కోట గోడలు రాజధాని పట్టణ బాగాన్ని తెలియచేస్తుంది. ఇక్కడ అత్యధిక జన సాంద్రత కలిగి ఉండే మత మరియు లౌకిక భవనాల , మట్టి కుండల శకలాలు అసంఖ్యాకంగా కనబడతాయి. ఇక్కడ హిందువులు, జైనులు మరియు ముస్లింలు , విభిన్న సాంఘిక మరియు ఆర్థిక నేపథ్యాలు కలిగిన జనాభా ఉండి ఉన్నట్లు గా లభించిన ఈ ఆధారసామగ్రి తెలియజేస్తుంది.

వివిధ జాతులకు చెందిన ప్రజలు ప్రత్యేక గృహసముదాయాలలో తమ తమ సొంత ప్రార్థనా స్థలాలు, మందిరాలు కలిగి నివసించేవారని పురావస్తు ఆధారాలు సూచిస్తున్నాయి. ఈ గృహసముదాయాలను కలుపుతూ అనేక మార్గాలు వాటిని జోడిస్తూ చిన్నచిన్న త్రోవలు ఉన్నాయి.

ఈ పురాతత్వ అన్వేషణ ఇంకా జరిగి ఈ నివాస మండలాల గురించిన సమాచారం పూర్తిగా తెలియాల్సిన అవసరం ఇప్పటికీ ఎంతైనా ఉంది.

ముఖ్యమైన కోట గోడలు నగరానికి తూర్పు చివర్లో ఉన్న మాల్యవంత కొండ పైన ఆలయ సముదాయాన్ని కలుపుతూ దాదాపు అండాకారముగానున్న ప్రదేశం గా ఏర్పడింది. ఈ ప్రాంతం నైరుతిమూల నుండి ఈశాన్యపు అంచు వరకు 4 కిలోమీటర్ల కంటే ఎక్కువ. కైవారము గోడలు సక్రమంగా లేకుండా ఎగుడుదిగుడుగా ఉండటానికి కారణం ఒక ప్రక్కనుండి మరియొక ప్రక్కకు అంతటా వ్యాపించిఉన్న నల్లజాయి మిట్టలే.మిగిలిఉన్న ముఖద్వారాలు , విగ్రహాలు, మరియు గుర్తించబడని నిర్మాణాల అమరికల ప్రకారము ప్రముఖ రహదారుల యంత్రాంగం అంతా పట్టణ కేంద్రానికి పశ్చిమంగా చివరలో ఉన్న ఒక చిన్న ప్రహారీ గోడ వైపు కిరణ సదృశంగా ఉంది.

ఈ ప్రాంతం నగరం యొక్క ముఖ్య కేంద్రంగా ఉండి , చక్రవర్తి మరియు అతని ఆస్తానం లోని వారు అందరు అక్కడ నివసించేవారు. పట్టణ కేంద్రం వలే రాజభవన కేంద్రం కూడా దాదాపు 1.5 కిలోమీటర్ల ప్రాంతం రక్షణ వలయం ఉంది, కానీ, ఇది పూర్తిగా నిర్మంచబడలేదు. రాజభవనం లోపలి స్థలం లో క్రమరహితంగా కట్టిన గోడలు , గదులు వివిద ప్రయోజనాల కోసం ఉద్దేశంచినవిగా తెలుస్తుంది. వీటిలో కొన్ని ప్రజా వేడుకలు కొరకు , కొన్ని నివాస అవసరాలకొరకు ఉపయోగించారు. దేవరాయ-1 చే నిర్మంచబడిన, హజారా రామాలయం విజయనగరం గుండెలా ఉండి విజయనగర చక్రవర్తికి వశిష్ఠ సేవలందించింది. దీని చుట్టూ ఉత్సవాల మందిరాలు, వేదికలు, దుకాణాలు, గుర్రపు శాలలు, రాజు పరివార గృహాలు నిర్మించారు. పట్టణం లోని చాలా దారులు హజార రామ ఆలయ ముందు ప్రదేశాన్ని కలుపుతూ నిర్మించిన ప్రణాళికే , ఆలయ ప్రాముఖ్యత ఎంతో తెలియ చేస్తుంది.



## ఆస్తానజీవితం

సమకాలీన ఆదారాలు అయిన విదేశీ సందర్శకులు గాథలు మరియు కన్నడ మరియు ముఖ్యంగా తెలుగు లోని సాహిత్య రచనల ప్రకారం విజయనగరంలో జీవనం అంతా రాజు , అతని కుటుంబము మరియు అతని సేవకాగణం చుట్టూ ఉండేదని స్పష్టం చేస్తున్నాయి. విజయనగరం లో రాజకీయమైన విషయ వ్యవహరమల కొరకు ఒక కృత్రిమ రాజధాని పరిగణనలోకి తీసుకోని ఉంటారు. వాస్తవానికి రాజు మరియు సైన్యం పొరుగు శత్రు ప్రాంత రాజులతో పోరాటాలు చేస్తూనో, రాజ్య పర్యటనలోనో ఉండి రాజధానికిదూరంగా అనేక నెలపాటు గడపవలసి వచ్చేది .అలాంటి సమయం లో కూడా రాజ కుటుంబం మరియు పిల్లలు విజయనగరం లోనే కొనసాగించినట్లు తెలుస్తోంది .విజయనగర పాలకుల రోజువారీ జీవితం అధికబాగం లాంఛనప్రాయము మరియు ఆచార కార్యకలాపాలతో నిండిఉంటుంది .పరిచారకులు వింజామరలు వీవ రాజసం ఉట్టిపడేలా బిరుదుపెండెములను దరించి అనేక గంటల తరబడి రాజు తన కనుసన్నల మెదలే మంత్రులతో, అధికారులతో, గూఢచారులతో మరియు ఆగంతుక సందర్శకులతో ఏకాంత రహస్య సమాలోచనలతో గడిపేవాడు .ఈ సందర్భాలలో అతను చెప్పివ్రాయించిన ఉత్తర ప్రత్యుత్తరాలను ,మంత్రి , రాజ ప్రాసాదం లోపల ఉండే అధికారవర్గానికి రాజప్రతినిధులకు,సుదూర ప్రాంతాలలోని చక్రవర్తికి సంబంధించిన సామంత రాజ్యాలకు ఆజ్ఞలుగా తెలియచేస్తాడు .రాజు ధర్మ స్వరూపులుగా ఉండి నైతిక బాధ్యతతో ముఖ్యమైన వివాదాల తీర్పులను ఇవ్వటం లేదా కనీసం ఒక ప్రతినిధిని నియమించి అతనికి కావలసిన అధికారాన్ని అప్పగించేవాడు. అప్పుడు ఆ ప్రతినిధులే న్యాయాధిపతులుగా వ్యవహరించెవారు. మతపరమైన విషయాలలో రాజు జోక్యం ఎక్కువగా ఉండేది.

రాజప్రాసాదం లోని దేవాలయాల్లో రాజవంశ పారంపర్యంగా వస్తున్న పూజలను , వివిద కార్యక్రమాలను రాజు నిర్వహించవలసి వచ్చేది. విజయనగర చక్రవర్తులు తరచుగా మార్గదర్శకత్వం కోసం మతపరమైన నాయకులు మరియు బ్రాహ్మణ సలహాదారులులతో సమావేశాలు జరుపుతుండెవారు.

విజయనగర సామ్రాజ్యం యొక్క అంతర్విభాగ రాజ్యతంత్రాన్ని రాజ్య మంత్రులు , అస్తానాదీశులు మరియు సలహాదారులు వారివారి పరిధి మేరకు నియమించిన శాఖాధికారుల ద్వారా నియంత్రించేవారు. ఆహ్వానం, స్వాగత సత్కారాలతో అతిధులకు ఆతిథ్యమివ్వటం ,విందు, వేడుక,

వినోదాలతో ముఖ్యంగా ప్రభుత్వం ఆచార వ్యవహారములపై



దృష్టి కేంద్రీకరించడం ద్వారా విజయనగర సామ్రాజ్యాధిపతి ప్రధానమైన , ప్రతీకాత్మకమైన పాత్రని పోషించేవాడని సమకాలీన సాహిత్య గ్రంధాలు ఉద్ఘాటిస్తున్నాయి .పురావస్తు పరిశోధకులచే రాచనగరులో వెలుగులోకి వచ్చిన అనేక నిర్మాణాలు ముఖ్యంగా , సభికుల కొరకువంద స్తంభాలతో నిర్మించిన ఒక విశాలమైన ధర్మసభ భారీ సమావేశములకు అనుకూలమైన అనేక బహిరంగ ప్రాంగణాలు ,మతాచార సంప్రదాయక ఆచారకర్మకాండలు అనుష్ఠించుటకు వీలుగా అనేక వరుస కొలనులు, రాజు యొక్క రోజువారీ జీవితంలోని ఆచార వ్యవహారములను,



జీవనసళిని ధ్రువీకరిస్తున్నాయి. అనేక సందర్భాలలో రాజు విస్తృతమైన బహుమతులు ఇచ్చి సభికులను, అతిధులను సన్మానించటం పరిపాటి అని అన్ని మూలగ్రంధాలు ఏకీభవిస్తున్నాయి. ఇలాంటి సన్మానాలలో రాజు, అతిధికి తాంబులం ఇచ్చి గౌరవించేదె అసలైన అగ్ర తాంబూలం. పరువిచ్చి పరువు తెచ్చుకోవడం.

రాజు సరస సల్లాపాలకు కొదవేముంటుంది. అసంఖ్యాకంగా తయారుచేసిన రుచికరమైన వంటకాలు, సంగీతం మరియు రంగస్థల ప్రదర్శనలు , నగరం శివార్లలో వన విహారాలు, వేటాటడం తో విస్తారమైన విందుల వినోదాల వివరాలు ఇంపుగా సమకాలీన గ్రంధాలలో ఇవ్వటం జరిగింది. వీటితోపాటు తరచుగా రాజు సభాసదుల తోడుగా యుద్ధ కళల ప్రదర్శనలు, కుస్తీ పోటీలు మరియు జంతు



పోరాటాలు చూచి ఆనందించేవాడు. అందమైన పరిచారికలు ఎప్పుడూ వెంటఉండేవారు, ఉంపుడుగత్తెలు ఎక్కువగా రాజును అనుసరించేవారు. పురుషులందు పుణ్య పురుషులు వేరయా! అతనినే ఆరాధించే కన్నుకలువలతో, జిగిబిగి సోయగము, సింగారముతో

పరివేష్టించిన కన్యలు అడ్డగింపనశక్యమైన మోహ పూరిత శృంగారమూర్తి తో సరసాలాడినట్టు ఆకాలంనాటి ప్రబంధకావ్యాలన్ని వర్ణించాయి.అతను రాజప్రాసాదం వదలి బయటకు వచ్చినపుడు కూడా రాజు తన అభిమానుల్ని వదలి ఉండే సందర్భాలు చాలా అరుదు. ఈ వేశ్యలు చాలామంది విద్యాభ్యాసం చేసినవారు మరియు ఆట పాటల్లో సిద్ధహస్తులై ఉండి మంచి దుస్తులు, ఆభరణాలు దరించేవారని ఎంతోమంది విదేశీయులు చేసిన ప్రశంసల ద్వారా రూఢీఅవుతుంది. అయితే జనసాధారణ సందర్భాలలో రాజుతో రాజప్రాసాదం లోపల కనిపించే స్త్రీలు మాత్రం రాణులే. రాజప్రాసాదం లోపలే , స్త్రీ కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక ప్రాంతాలు కెటాయించబడి నిష్కర్షగా జాగరూకులైన, నమ్మకమైన సేవకులు రక్షకులుగా ఉండేవాళ్లు. రాజభవనాల లోపలి స్త్రీలకు , పిల్లలకు, వారి బంధువులకు జతగా దాసీలను నియమించేవారు. ఈ దాసీలు వారిని కనిపెట్టుకొనియుంటే వీళ్ళుమాత్రం రాజు మరియు రాజకుమారుల సందర్శనలకై ఎదురుచూస్తుండే వారు.ఈ చుట్టుకుపోయిన రసికమణులతో ఏకాంతముగా వుండటానికి , చాటు సరసం నెరపటానికి వేరోకరికండ్ల పడకుండా గోప్యమైన కేళిమందిరములను చేరటానికి నానాయాతన పడి ఎన్నో ముఖద్వారాలు , ఆవరణలు మరియు వరండాల ద్వారా నడవవలసి వచ్చేదని రాజప్రాసాద ప్రాంతాల్లో మిగిలిఉన్న నిర్మాణాలను చూస్తే నిశ్చయమౌతుంది. అర్ధరాత్రి యుద్ధం ఎక్కడంటే మల్లెల మంచం మీదే. ఎత్తులో రాజభవనాలను మించి ఉన్న కాపలా బురుజులు ఆనుకొనిఉన్న ఇంటి ఆవరణములోకి మరియు చేరువలోని దారులను తొంగి చూస్తున్నట్లుండి అదనపు భద్రతను కల్పిస్తాయి.



## శిల్పశాస్త్రము మరియు కళ

విజయనగరం సార్వభౌమ అధికార పీఠమై ,శిల్ప నిర్మాణం మరియు కళల యందు అత్యుత్తమ ప్రాముఖ్యత గల ప్రదేశంగా భాసిల్లింది. ఎన్నో కళాఖండాలవంటి భవనాలు, రాజులు మరియు వారి కుటుంబసభ్యులు , అలాగే వారి సేనాధిపతులు మరియు అధికారులు వారి వారి పేర్లతో నిర్మించినప్పటికీ , 1565నాశనం తర్వాత వాటి ఆనవాళ్ళు కూడా లేకుండా పోయాయి. గుళ్ళు, గోపురాలు , ఎలాంటి సున్నం వాడకుండా కట్టిన నల్లరాతి నిర్మాణాలు కాబట్టి రెండువందల ఏళ్ళ విజయనగర కాలంలో జరిగిన ఆలయ నిర్మాణ శైలిలోని అభివృద్ధిని ప్రతిభింబించడానికే ఉన్నట్లు నిలిచి ఉన్నాయి. విజయనగరంలో మునుముందుగా నిర్మించిన గుళ్ళలో హెమకూటం కొండ పై నున్న 14 వ శతాబ్దపు గర్భగుడి ప్రధానమైంది. దేశీయమైన నిర్మాణ రీతికి అనవాలుగా వుండే ఈ సొగసైన కట్టాడాలు అన్ని రాతి నిర్మాణాలే. వీటిలో విలక్షణమైనవిగా చెప్పుకోదగినవి - ప్రవేశ ద్వారముతో ప్రజలు కుర్చోవటానికి వీలుగా వసార కలిగిఉన్న మండపములు, రాతి దూలాలకు రెండువైపులా దన్నుగా నిలిపిన అలంకృతముకాని వరస స్తంభాలతో కట్టిన చావళ్ళు లేక మండపాలు, కూచిగానుండు గాలి గోపురాలు, బురుజులు.. విజయనగర సామ్రాజ్యం లోకి విలీనమైన తమిళ దేశం యొక్క పాక్షిక ప్రభావంతో కలసి 15 వ శతాబ్దంలో ఆలయ నిర్మాణం వికసించింది, విస్తృతంగా విస్తరించింది. తమిళశైలి ప్రేరణతో నిర్మించిన కట్టడాలలో, హజార రామ దేవాలయం, ఉత్తమమైన ఉదాహరణ. సొగసుగా అలంకరించిన అడుగు పీఠము మీద వుబికినట్లుగా చెక్కిన పని, అలికిన గోడలు ఈవిషయాన్ని స్పష్టంచేస్తున్నాయి. ఇటుక మరియు సున్నం గచ్చుతో ,






వరుసగా తగ్గుతున్న అంతస్తులతో నిర్మించిన గర్భగుళ్ళు కూడా తమిళ సంప్రదాయాన్నే అనుసరిస్తున్నాయి. మూడు వైపులా ప్రవేశ ద్వారాలున్న విశాలమైన మండపాలు ద్వారా ఈ గర్భగుడిని చేరుకోవచ్చు.



హంపీ లోని విరూపాక్ష దేవాలయ సముదాయానికి , తన పట్టాభిషేక తరుణాన , ఒక అద్భుతమైన మండపాన్ని జత చేసిన కృష్ణదేవరాయలుతో మొదలై తుళున రాజవంశ పాలనలో విజయనగరంలో దేవాలయ నిర్మాణం పతాకస్థాయికి చేరింది. అతనే , కొత్తగా పునర్నించిన ఆలయం ముందుబాగం లో, బహుళ అంతస్థులతో ఒక ఎత్తైన సింహద్వారము, గోపురమూ (తరువాత సమయం లో పునఃస్థాపించారు) కూడా నిర్మించాడు.తమిళ మూలము అయిన విశాలమైన మండపాలు మరియు ఉన్నతమైన గోపురాలు తుదకు పరిణితి చెందిన విజయనగర శైలి లక్షణాలకు ప్రతీకలుగా నిలిచిపోయాయి. ఈ



సంప్రదాయం తరువాతి కాలం లో పరిమాణముతో సంబంధంలేకుండా అన్నీ ఆలయ ప్రాంగణంలో పునరావృతం అయ్యింది. విఠల్ ఆలయ ప్రాంగణంలో దాని కళాత్మక అగ్రస్తానానికి చేరింది. ఇతర ప్రధాన ఆలయ సముదాయాలలో వలె, విఠల్ దేవాలయం లో కూడా ఒకే వరసలోనున్న నిడుపైన మండపాలు, ముందుగా ప్రధాన ఆలయం లోకి నడిపిస్తాయి. లోపల ఒక ఇరుకైన దారి ప్రధాన దేవతామూర్తి చుట్టూ ప్రధక్షణగా తిరగడానికి ఉంటుంది. సంబంధిత ధేవుళ్ళు ,దేవతలు ప్రధాన ఆలయానికి ఇరువైపులా ఉన్న చిన్న చిన్న దేవాలయాల్లో ప్రతిష్ఠించబడి ఉంటారు.

అప్పటి వరకూ ఉన్న  శిల్పకళా, నిర్మాణకళా సంప్రదాయలకు ఆచారాలకు ప్రతిస్పందిస్తూ , అనుసరిస్తూ జరిగిందే ఈ విజయనగర నిర్మాణ పరిణామము. ఒక భూమికను ఆధారంగా తీసుకొని,



నల్లరాతి స్తంభాలమీద, ఆలయ ప్రాకారాలమీద తొలిచిన , లోకప్పుకి అనుసందానించి చెక్కిన , పౌరాణిక, వర్ణనాత్మకమైన వృత్తాంతాలలోని ప్రధాన, అనుబంధ పాత్రలు, కన్పపడుచు. పనికత్తె, బానిసె. పాలకుడు, రక్షకుడు లేక సహాయకుడు మోదలగు ఆకృతులు మరియు రూపాలు పైకి ఉబ్బుగా వచ్చి ఉండేట్లు సాగిన శిల్ప రచనా రీతిని గమనించవచ్చు. హజార రామ దేవాలయంలో , రామాయణ ఉదంతం ఆదారంగా మొత్తం కధను రెండు పర్యాయాలు రాయి పై వర్ణించారు చిత్రీకరించారు. ఈరెంటికి ఆదారం రామాయణమే అయినా అవి వేరువేరు కవులు రచించినవి. రెండు రచనలలోని కవన వ్యత్యాసాన్ని శిల్పం లో ప్రస్పుటంగా ప్రతిభింబించటమే ప్రముఖంగా పేర్కొనదగిన వషయం. హజార రామ దేవాలయానికే చెందిన ప్రహరి ప్రాకారము బయటిపైపు జంతువులు, సైనికులు, నాగరిక మహిళలు, నొగసుగత్తెలను శిల్పీకరించడం దక్షిణ భారతీయ కళ లో ప్రత్యేకం. అదేవిధమైన రాజ విషయాలను వివరించే శిల్పాలను , సమీపంలోని మహానవమి వేదికను నిర్మించిన నల్లసేనపురాళ్ళ పై కూడా చెక్కారు. విజయనగరంలో ప్రతి తావు లోను చెల్లాచెదరై పడి ఉన్న బండరాళ్లు మీద కూడా  రామాయణ దృశ్యాలతో చెక్కిన శిల్పాలు  గాని లేదా  వీరభద్రుని మరియు ఆంజనేయ రూపంతో  హనుమంతుని చేసిన బొమ్మలు గాని విరివిగా కనిపిస్తాయి. సుప్రతిష్ఠిత స్థాయిలో శిలలపై శిల్పాలను చెక్కే అపురూప కళ మరియు మాధ్యమం యొక్క నిర్వహణ లో సాంకేతిక నైపుణ్యానికి విజయనగరం విలక్షణమైనది నగరం లోని . గర్భగుళ్ళ పైన మరియు గోపురాల పైన శృంగారించిన దేవతలు మరియు దేవుళ్ళ సన్నగార శిల్పాలను  నాగరిక భక్తులు తరచుగా మొక్కడం చూడవచ్చు. ఇటువంటి ప్లాస్టర్ శిల్పాలను రాజ నివాసాల వద్ద కూడా అలంకరించారు కానీ ఈ తునా తునకలైన తునుకలతో వాటిని గుర్తించలేము . కాంస్య ప్రతిమలు, విగ్రహాలు గుళ్ళ లోపల ప్రతిష్ఠించేఉంటారు కానీ ఆ  కాలానికి చెందిన ఒక్కటీఆ ,

.ప్రాంతంలో మచ్చుకి కూడా కనిపించలేదు (ప్రస్తుతం హంపీ వద్ద విరూపాక్ష ఆలయ ప్రాంగణంలో పూజలు చేస్తున్న ఇత్తడి విగ్రహాలు, ఆధునిక కాలంలో ప్రతిష్ఠించినవి)

విజయనగర కాలంనాటి చిత్రలేఖనపు గుర్తులని ,సూచనల్ని దేవాలయాలలో అస్పష్టగా చూడవచ్చు .అయితే ఎలాంటి వివరాలు గోచరమయ్యే అవకాశం కానీ, గ్రహించే అవకాశం కానీ లేదు. వారు తప్పనిసరిగా పౌరాణిక పాత్రలనే చిత్రించి ఉంటారని ఊహించవచ్చు.( విరూపాక్ష దేవాలయంలోని కృష్ణదేవరాయ మండపం లో సంరక్షించబడిన చిత్తరువులు 19 వ శతాబ్ధములో పునరద్ధరణ నాటివి) రాజప్రాసాదం లోని కొలువుకూటము, న్యాయస్థలము, ధర్మసభ, చావళ్ళు అన్నీ కూడా కుడ్యచిత్రాలతో అలకరించి ఉంటారు. రంగులు అద్దిన, చిత్రించిన మృదువైన, ముకమలుతోను, నూలుతోను నేసిన మరియు జరీబుటా వలువలు , అదేవిదంగా ఏనుఃగుదంతముతో చేసిన సింహాసనము మరియు పడకలు, బంగారు రేకువేసి ప్రకాశింపచేసిన గడపకమ్మిలు, వాకిళ్ళు మరియు పై కప్పు శిఖరములు అన్నీ దోపిడీకి గురై కను మరుగైనాయి.



విజయనగర వాస్తుకళ యొక్క ఘనత , విశిష్టమైన ఇస్లామిక్ పద్ధతిలో నిర్మించిన లోటస్ మహల్ మరియు ఏనుగు లాయం వంటి నిర్మాణాలు గమనించగుండా పూర్తి అవుతుందా ? ఈ భవనాలు అన్నీ పొరుగు బహమనీ రాజ్యంలోని సమకాలీన నిర్మాణశైలి ప్రేరణతో నిర్మించినవే. కొన్ని ఇతర భవనాలు కూడా ఇస్లామిక్ తోరణాలతో, విలువంపైన పైకప్పు గల కట్టడాలుగా , గుమ్మటమువలె నుండు శిఖరములతో, శైలీకృత పూల రూపాల్లో అలంకరించిన లోకప్పులు కలిగి ఇటువంటి శైలిలో నిర్మించారు. డెక్కన్ కళాత్మక సంప్రదాయంతో ఈ సృజనాత్మక ప్రతిస్పందన , విజయనగర రాజాస్థాన సంస్కృతి యొక్క జాతిభేదరహితమైన స్ఫూర్తినీ, చైతన్యాన్ని స్పష్టపరచటంగా పరిగణించాలి.



## ధార్మిక ఆరాధన

హంపి యొక్క పౌరాణిక చిత్రపటాన్ని దర్శిస్తే , ధార్మిక సంప్రదాయం ఈ ప్రాంతంలో ఎలా వృద్ధిపొందిందో అది అప్పటి నుండి ఇప్పటి వరకు ఎలా జీవించిఉందో విశదంగా వెల్లడిస్తుంది. మునుపే చెప్పబడినట్లు, హంపి తీర్థం, తుంగబద్రా నది ఒడ్డున ఉన్న శివుడ్ని , విరూపాక్ష పేరుతో ఆరాదించే శైవ క్షేత్రం. విరూపాక్ష ఆరాధన, నిజానికి , లభించిన ఆధారాల ప్రకారం 12 వ శతాబ్దం నాటిది. కర్ణాటక లోని ఈ ప్రాంతం, బసవ(1134-1196) ని వీరశైవ ఉద్యమం ప్రభావం చే ప్రేరితమైంది. ఇక్కడ విజయనగర స్థాపించడంతో ఈ ,ధార్మిక సంప్రదాయపు పరిధి సామ్రాజ్యమంతా వ్యాప్తిచెందింది .మొదటి విజయనగర రాజులు వారి , దస్తావేజులను, ప్రమాణ పత్రాలను ' శ్రీ విరూపాక్ష ' అని లిఖించి , రాగి పలకలపై చెక్కించి ఆరంభించెవారు. విజయనగర రాజధానిలో, తరువాతి చక్రవర్తులు అదే ఆనవాయితి కొనసాగించారు. విరూపాక్షుని అపార కృపాకటక్షాల కోసం విజయనగర పాలకులు , ఎన్నో దానధర్మాలని , హంపిలోని విరూపాక్షాలయ సముదాయనికి ఇచ్చారు. అలాగే రాజప్రాసాద యెల్లలలో ఇంకొక చిన్న మందిరాన్ని విరూపాక్షుని కై నిర్మించారు. ఇది ముఖ్యంగా రాజకుటుంబం, వారి పరివారల ఏకాంత సేవకై ఉద్దేశించి నిర్మించినట్లుగా కనిపిస్తుంది.

దేవత పంపా, విరూపాక్షునికి అధీన సహచరి అయిఉండి అనేకమంది పౌరాణిక రాజుల్ని కాపాడిందనీ, ఈ దేవతను పోలిన దేవత లేదనీ, హజార రామ దేవాలయం కుడ్యాల మీద ఉన్న ఒక శాసనంలో, దేవరాయ-1 కు ఈమెను రక్షకదేవత గా నిర్దేశించి చెక్కారు. రాజధాని వద్ద పూజలు చేయడానికి ఒక్క పంపా మాత్రమే స్త్రీ దేవత అని అనుకోకూడదు. రాళ్ళపై చెక్కిన, రక్తపిపాసి కాళీ విగ్రహాలు ఈ ప్రాంతంలో కనిపిస్తాయి.ఎల్లమ్మ పేరుతో ప్రధాన రహదారి లో నిర్మించిన కాళి మందిరం , వాయువ్యం నుండి రాజప్రాసాదం లోకే దారితీస్తుంది. ఇప్పటికీ పూజాదులు నిర్వహిస్తున్న ఈ గుడిలో సంవత్సరిక జాతరలో జంతుబలులు మరియు నిప్పుమీద నడకలు జరుగుతూనే ఉన్నాయి.

విజయనగర కాలంలో ఆరాధించబడిన ఇంకొక రౌద్రమూర్తి , శివుడే కానీ , వీరభద్రుని రూపంలో ఉండి రక్షణ సూచిస్తూఉంటాడు. నిజానికి, ఈ ఆరాధిన, ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. దళసరియైన , పలకవలె వుండే నల్లరాయి పై చెక్కిన వీరభద్రుని బొమ్మలను , ముఖ్యంగా కొండ చివర్లన మరియు ముఖద్వారాల వద్ద ఏర్పాటుచేసారు. 3.6 మీటర్లు ఎత్తైన అతిమనోజ్ఞమైన వీరభద్ర ప్రతిమను

చాపరాయిపై మలిచి, హంపి నుండి దక్షిణం వైపు వెళ్ళే  రహదారి పై ఒక సింహద్వారం లోపల అమర్చారు. చాలమట్టుకు దీనినే తరువాత ఉద్దాన వీరభద్ర ఆలయాంగా మార్చారు. అనేక ప్రాంతలలో , బండరాళ్లు పై , రామాయణ కథ లోని ప్రధాన పాత్రల్ని  పోలిన బొమ్మలను తిరిగి తిరిగి చెక్కారు. అడపదడప ఒక శిల్పాన్ని పోలిన అనేక శిల్పాల్ని గుర్తించవచ్చు. చక్రతీర్థంలో నిలబడి తుంగబద్రను పర్య వేక్షిస్తునట్లుండే కోదండరామ దేవాలయంలోను మాల్యవంత ,కొండ శిఖరం మీద కోలుపైఉన్న రఘునాధాలయంలోను  ,రామాయణ సన్నివేశ చిత్రాలని రమణీయంగా చెక్కారు . హజార రామ దేవాలయం లో బహుశా రాముడు, సీత మరియు లక్ష్మణుడు విగ్రహాలకు పూజలు చేసిఉంటారు ,కానీ ,రాతితోనో లేదా కంచుతోనో చేసిన ఆవిగ్రహాల్ని దోచుకున్నారు. కొండ గుట్టల్లోని లెక్కలేనన్ని బండరాళ్లమీద ,ఆలయ స్తంభాలమీద  ఒక చేయి పైకెత్తిన ఆంజనేయునిగా చెక్కాన హనుమాంతుని విగ్రహాలు అనేకం .వీరుడు, శూరుడు, పరాక్రమవంతుడు అయిన ఈ వానరరాజు  , ఒక చేయి పైకెత్తడం తిరస్కారమా ?,  అలక్ష్యమా ?, పంతమా?, నీచేతకాదనడమా?, జగడానకు పిల్వడమా?. ఇలాంటి విగ్రహాలన్ని, రక్షణనే సూచిస్తున్నాయని పరిగణించాలి, ఎందుకంటే ఇటు వంటివే వీరభద్రని విగ్రహాలను కూడా తరచుగా రహదారులు మరియు మార్గాల పక్కన నిలిపి ఉంచారు.

పౌరాణిక భూబాగమైన హంపిలో స్వతస్సిద్ధంగా , సహజంగా, అంతర్గతబాగంగా ప్రసిద్ధిచెందిన ఈ మతవిశ్వాసాలు, సంప్రదాయాలు పూర్తిగా అర్ధవంతంములై, దేశీయములై ఉండి ఇప్పటికీ వర్ధిల్లుతూనే ఉన్నాయి. ఇతర సంప్రదాయాలు, అనేకం, నాగరిక ప్రాపకం ద్వారా విజయనగరంలో ప్రవేశించాయి,. కాని , ఈ రాజధాని నాశనం అయిన తరువాత, అవేవీ మనుగడలో లేవు. అవిఅన్నీ, 12 వ శతాబ్దంలో దక్షిణ భారతదేశంలో  రామానుజాచార్యులు స్థాపించిన శ్రీవైష్ణవ ఉద్యమముతో ముడిపడి ఉంటాయి. ముఖ్యంగా తుళువ చక్రవర్తుల పాలనలో శ్రీవైష్ణవానికి విశేషమైన అభిమానం, ఆదరణ లభించాయి. శ్రీవైష్ణవ దేవాలయాలలో, తిరుపతి సమీపంలోని తిరుమలలోగల వెంకటేశ్వరస్వామి దేవాలయం లోకప్రియమైనది. కృష్ణదేవరాయ మరియు అచ్యుతరాయ , ఈ దేవాలయాన్ని , ఒక ప్రముఖ పుణ్యక్షేత్రం గా అభివృద్ధి చేయటమేకాక ఎన్నో విరాళాలతోపాటు కృతజ్ఞాతాపూర్వకంగా తామే శిల్పాలుగా దేవునికి సమర్పించుకున్నారు. వెంకటేశ్వరుని పై భక్తితో , విజయనగరంలో  , కనీసం ఎనిమిది తిరివేంగళనాధ దేవాలయాలు , మంటపాలు నిర్మించారు. కర్ణాటకలోని ఈ ప్రాంతంలో వెంకటేశ్వరుని తిరివేంగళనాధ అని పిలవడం పరిపాటి. అటువంటి వాటిలో

అతిపెద్దది అచ్యుతరాయ మందిరం. దీనిని 1534 లో, రాజుకు బావమరిది మరియు ముఖ్యమంత్రి పునాదివేసి, స్థాపించాడు. కృష్ణుని ఆరాధించటం కూడా శ్రీవైష్ణవ సంప్రదాయంలో ఒక ముఖ్యమైన భాగం. ఒరిస్సా లో విజయనగర సైన్యం విజయానికి జ్ఞాపకార్థంగా కృష్ణదేవరాయ , ఈ దేవుని కోసం ఒక ఆలయం నిర్మించాడు. ఈ కొత్తగా నిర్మించిన ఆలయ గర్భగుడిలో , బాల కృష్ణుని రాతి విగ్రహాన్ని ప్రతిష్ఠాపించాడు. ఈ విగ్రహం , ఆంధ్ర ప్రదేశ్ లోని వ్యూహాత్మకమైన ఉదయగిరి కోట నుండి ఒక దండయాత్రలో కొల్లగొట్టిందే. నరసింహ ఆరాధన, సింహం తల మనిషి మొండెము తో ఉన్న విష్ణువు అవతారం , తూర్పు కనుమలలోని మలుగున ఉన్న అడవి మధ్యలోని అహోబిలం ఆలయానికి చెందినది. ఈ నరసింహ ఆరాధన , తూర్పు కనుమ ప్రాంత తెలుగు వీరనాయకులతో తుళువ చక్రవర్తులకు ఉన్న సత్సంబంధాలను సూచిస్తుంది. ఈ తెలుగు నాయకులతో ఉన్న సంబంధాన్ని తెలిపే మరొక భారీ ఏకశిలా నరసింహస్వామి విగ్రహాన్ని కృష్ణదేవరాయలు, విజయనగరంలో ఎర్పాటుచేసాడు. ఇది భక్తి, భయం మరియు విస్మయలను కలిగిస్తూ ఎంతో స్పూర్తినిస్తూంది. ఇక్కడ ఇంకొక విషయమేమంటే, విజయనగరంలోని విఠల్ , దక్షిణ మహారాష్ట్ర లో ప్రముఖ పుణ్యక్షేత్రం పండరిపూర్ కృష్ణునికీ గల సారూప్యం. ఈ విజయనగరం విఠల్ దేవాలయంలో ప్రతిష్ఠాపించిన కృష్ణ విగ్రహం ఢిల్లీ సైన్యం దక్షిణ భారతదేశంపై దండయాత్రల సమయంలొ పండరిపూర్నుంచి తరలించిందేననే ఒక అస్పష్టమైన కథ ఉంది, కానీ ఈ కథ ఎంత నిజమో, నిజానికి నిరూపించబడలేదు. 16 వ శతాబ్దం విజయనగరంలోని పవిత్ర పురవీధులన్ని , ముఖ్యంగా శ్రీవైష్ణవ సంప్రదాయంలోని కృష్ణ, విఠల మరియు తిరివేంగళనాథ సేవలకే అర్పితమైనాయి. ఆల్వారుల సంప్రదాయం కూడా శ్రీవైష్ణవ ఉద్యమంలో ఒక ముఖ్య పాత్ర పోషించింది. రాజధాని వద్ద ఈ ఆచార్యులకు అంకితముచేయబడ్డ ఎన్నో మండపాలు ఇందుకు సాక్ష్యంగా నిలిచాయి. విఠలాలయ సముదాయం చుట్టుపక్కల ఉన్న మండపాలలోని రామానుజ, తిరుమంగాయ్ మరియు ఇతర ఆల్వారుల విగ్రహాలు చుట్టూ పవిత్రమైన ప్రదక్షణాలతో భక్తులు సందర్శించేవారు.

జైన్ తీర్థంకరులను కూడా విజయనగరంలో ఆరాధంచినట్లు పట్టణ కేంద్రాలలోనూ మరియు నగరశివారు బసలలోనూ నిర్మించిన జైన్ ఆలయాల వల్ల అవగతమౌతంది. హరి హరా – 2 వద్ద ఘనత పొందిన సేనీధిపతి ఇరుగప్పను ఒక జైనునిగా భావించవచ్చు. అతను కమలాపురం మరియు అనెగొంధి వద్ద తీర్థంకరుల దేవాలయాలు నిర్మించారు



విజయనగర కాలంలో దేవతలు , దేవుళ్ళు మరియు ఋషుల్ని పూజించటమే కాక యుద్ధంలో మరణించిన సాధారణ మానవుల్నీ, ముఖ్యంగా సతిసహగమనం చేసిన వీరుల భార్యల్నీ కూడా ఆరాధించటం వాడుక లోఉంది. చెల్లాచెదురుగా పడిఉన్న పలకల రాళ్ళపై చెక్కిన మరణించినవారి జ్ఞాపకార్ధ శిలలు విస్తృతంగా ఉండి వారిపై భయభక్తులతో గూడిన గౌరవము కలిగిఉండెవారని నిరూపితం అవుతుంది. వీర మరణం పొందిన నాయకులు లేదా వారి భార్యలను గుర్తించటానికి  అప్పుడప్పుడు శిలాశాసనాలు వేసేవాళ్ళు. అలాంటివి కొన్ని హంపికి పశ్చిమముగా కొద్ది దూరంలో తుగభద్రానదికి అభిముఖంగా ఉన్న ఒక చిన్న గుడి వెనుకబాగం లో చూడవచ్చు. (అనేక స్మారక రాళ్ళు ఇప్పుడు కమలాపురం లోని పురావస్తు సంగ్రహాలయం వద్ద ప్రదర్శిస్తున్నారు ) .

## ఉత్సవాలు ,పండుగలు, తిరునాళ్ళు

ప్రతి ఏడాది రాజధాని పుర వీధులలో అత్యంత జనరంజకంగా జరిగే సంఘటనల్లో ఎన్నో గొప్ప పండుగలు ఉన్నాయి. విరూపాక్ష , పంపాదేవి ల ప్రధానం మరియు కళ్యాణోత్సవాల సందర్భాలలో విజయనగర పుర వీదులలో రథోత్సవం నిర్వహించేవారు. విజయనగర కాలం లోని ఈ రథోత్సవం , ఇప్పటికీ పురప్రజలంతాకలసి ఈ రథాన్నిలాగే వేడుకను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. ఈలాంటి శుభ సమయాల్లో , విరూపాక్ష ఆలయం ముందు బజార్ వీధి లో, అనేక రకాల వస్తువులు అమ్మకానికి పెట్టి హడావుడిగా ఉండే సంత విశేషమైన ఆకర్షణ. 16 వ శతాబ్దపు సమకాలీన రచయిత , అహోబల రచించిన విరూపాక్ష వసంతోత్సవ చెంపు కావ్యం లో యువరాజు , ఒక వేశ్యను కూడేటందుకు వేసుకొన్న పథకాన్ని, నాయకీ నాయకులు చేసుకొన్న సంకేతాల్ని ఎంతో శృంగారభరితంగా వర్ణించాడు. ఈ కళ్యాణోత్సవాలనీ, వసంతోత్సవలనీ తిలకించటానికి భారీసంఖ్యలో , సందర్శకులు వచ్చేవారని ఈ కావ్యం ద్వారా అవగతమౌతుంది. ఇలాంటి రథోత్సవాలు ,సంబరాలు, వేడుకలు శ్రీవైష్ణవ సముదాయాలలోను అనుష్ఠించేవారు , కానీ ప్రస్తుత రోజున ఎవరూ అనుసరించనందునలన మరుగున పడిపోయాయి.

రాజధానిలోని గొప్ప అలయాలలోను, మత సంబంధమైన పవిత్ర మందిరాల చుట్టూఉన్న పురవీధులలోను అన్ని పండుగలను ఎంతో ఉత్సాహంతో ఉత్సవాలు జరుపుకున్నారు. మార్చి - ఏప్రిల్ మధ్య కాలంలో జరిగే హోలీ పండుగలోలాగా, వసంత ఋతువులో వసంతోత్సవాన్ని ఆస్థానికులు, రాజభృత్యులు మరియు నాగరవాసులు కలసి రంగులు కలిపిన నీళ్లుచిమ్ముకుంటూ ఉరకలు పరుగులతో ఆనందాన్ని పంచుకుంటారు. విజయనగర కవులు యింపుగా వర్ణించినట్లు రాజు ఇతని రాణులు వారివారి చెలికత్తెలు, పరిచారికలతోనూ కలసి కొలనులలో జలకాలాడుతూ , సరసముగా ఒకరిపై ఒకరు నీళ్లుచిమ్ముతూ ఆనందించే వారు. జలకాలాటలలో ఏమి హాయిలే హల. అప్పుడప్పుడూ సరస్సులలో పడవప్రయాణం ... లాహిరి లాహిరి లాహిరిలో... రాజ భవన సముదాయంలో ఉన్న అనేక స్నానం మడుగులు, నీటి మంటపాలు విజయనగరం లో వసంతోత్సవం ప్రాముఖ్యాన్ని విశిదపరుస్తున్నాయి. నాగరవాసులు ఒకరిపై ఒకరు సరసంగా నీళ్లుచిమ్ముతున్నట్లు చెక్కిన దృశ్యాలను మహానవమి వేదికకు అమర్చిన ఫలకరాళ్ళపై చూడవచ్చు. మన్మధుడు తన దేవేరి రతితో కామ యుద్ధాలు కలిసి చేస్తున్నట్లూ, సరసమైన

పడతులు విల్లు చేతిలో పట్టుకొని పూల బాణాలు విసురుతున్నట్లు, మద్దెల వాయిస్తున్నట్లు , తెడ్డుతో పడవను నడుపుతూ శృంగారంగా విహారిస్తున్నట్లు చెక్కిన చిత్రాలన్నీ ఈ వసంతోత్సవానికి సంబందంచినవే.విజయనగర శిల్పులు శిలలతో సంగీతం పలికించటమే కాకుండా శృంగార నాట్య రసాన్ని ఒలికించటంలోనూ సిద్ధహస్తులు.

చక్రవర్తి , మహానవమి సందర్భంగా అతని సేనాధిపతులను, సామంత రాజ్యపాలకులను మరియు అధికార అనధికార ప్రముఖులను విజయనగరం రాజధానికి ఆహ్వానించేవాడు. అందుకే, మహానవమి గొప్ప ఉత్సవం గా ఉద్భవించింది. మహానవమి సెప్టంబర్- అక్టోబర్ లో వస్తుంది కనుక , ఆ వర్షాకాలం చివర్లో పండుగ తరువాత దండయాత్రలు ప్రారంభించడానికి అనువైన సమయం. నిజానికి, ఈ పండుగను క్రమంతప్పకుండా తొమ్మిది రోజులు మరియు రాత్రులు విజయనగర రాజులు దేవికి విశిష్టమైన పూజలు చేసి , వారికి విలువైన ఆయుధాలు మరియు విజయాలు ప్రసాదించమని కోరుకుంటూ దేవికి ఎన్నో బహుమతులు , జంతుబలులు సమర్పించుకుంటారు. ఈ పర్వదిన పూజా విధానము అంతా ఒక యుద్ధ వాతావరణాన్ని సూచిస్తూ ఉంటుంది .పదవ రోజు అనగా దసరారోజు, చక్రవర్తి తన గజ, అశ్వ, కాల్బలాల ఊరేగింపులు సమీక్షించడంతో ఈ పండుగ పరిసమాప్తి అవుతుంది.

మహానవమి , విజయనగరంలో నూతనకల్పన కాకపోయినప్పటికీ, పాలకులు దీనిని ఒక అద్భుతమైన మత రాజకీయ సంఘటనగా రూపొందించి అభివృద్ధి చేసిఉంటారు. పురాణానికి సంబంధించినంతవరకు , రాముడు రావణాసురుడితో యుద్ధం చేసే సందర్భంగా చివరిరోజు, నవమినాడు, దుర్గాదేవి మద్దతు , అనుగ్రహాము కోసం ఆమెను పూజించి సంతుష్టిరాలును చేస్తాడు. ఈ మహానవమి ఆ రామాయణ కధనుంచి ఉద్భవించినదే. కాబట్టి రాముడి వలె, విజయనగర రాజులు కూడా తన సామ్రాజ్యాన్ని పాలించడానికి మరియు వారి శత్రువులపై విజయము సాదించటానికీ తగినంత శక్తినీ, మందీమార్బలాన్నీ ప్రసాదించమని దుర్గదేవిని మనసులో కోరుకొని, పూజలు నిర్వహించి ఉంటారు. మహానవమి ముగిసిన తర్వాతనే , విజయనగర రాజులు , తమ శత్రువుల మీద దండయాత్రలకు పూనుకొనేవారు. ఈ పండుగకు, దాని సైనిక ప్రాధాన్యత పాటు, రాజకీయ ప్రాముఖ్యత కూడా ఉంటుంది, ఎందుకంటే, ఈ తరుణములోనే సామంతులు, ఉన్నతాధికారులు, విజయనగర చక్రవర్తిని కీర్తించి , వారి వారి ప్రభుభక్తినీ, విశ్వాసాన్నీ, అధీనతనూ



ప్రకటించి, గజ, అశ్వ, కాల్బలాలను ప్రత్యేకముగా ప్రదర్శించి, సామ్రాజ్యంలో వారి వారి స్థానాలను సుస్థిరం చేసుకుంటారు.

విజయనగర రాజు యొక్క అధికారం,సంపద నూ ప్రదర్శించించి, తద్వారా సామ్రాజ్యం యొక్క ఆడంబరం, వైభవము ను నగరవీధులలో కిక్కిరిసిన సందర్శకులకు , పౌరులకు తెలియచేయటమే ఈ మహానవమి మఖ్య ఉద్దేశం. శోభాయమానముగా అనేక ఆభరణములతో అలంకరించిన గుఱ్ఱములు, ఏనుగులు మందు నడుస్తూ ఉండగా, రత్నములు, మణులు పొదిగిన కంఠహారములు ,చేతులకు పట్టీలు , కంకణాల తోనూ, కాలి అందియల తోనూ కన్యపడుచులు, పరిచారకుల సాయం తీసుకుంటూ నడిచే మహిళలు , సంగీతకారులు, తెల్లని చామరధారులుడోలు కొట్టువా ,ళ్ళు, పైకెత్తిన పతాకాలను, రాజ చిహ్నాలను పట్టుకు నడిచేనాళ్ళు, విదూషకులు, ఆటలు ఆడుతూ దొమ్మరవాళ్ళు, పల్లకీలలో రాణులు ఊరేగింపును అనుసరించేవారు. నగర శివారులలో ఆగిఉన్న సామంతరాజుల సేనల, అశ్వ గజ బలగాల కవాతులు చూసిన రాజు , వారికి తగిన వినోదాన్ని, దివ్యమైన విందులు అందించటం ఈ వేడుకలకు పతాక సన్నివేశం.

## విజయనగరంలో ముస్లింలు మరియు యూరోపియన్లు

అప్పట్లో దక్షిణ భారతదేశం లో విజయనగరం అతిపెద్దది, భాగ్యవంతమైనదీ మాత్రమే కాక విశాలదృష్టి గల రాజధాని . తరచుగా ఉత్తర సుల్తాన్ రాజ్యాలతో యుద్ధం ఉన్నప్పటికీ, రెండు విభిన్న సాంస్కృతిక దేశాల మధ్య స్థిమిత రాకపోకలు, నిలకడైన క్రయవిక్రయాలు జరుగుతుండేవి. ఈ విజయనగర సైన్యం అశ్వికదళ విద్యామర్మం, మెళుకవలు సుల్తానుల పద్ధతులు వారి నుంచే నేర్చుకున్నారు. పెర్షియన్ శైలిలో ఉండే కంచుకం, మొనదేలిన తూరాయిలు రాజులు, రాకుమారులు , మంత్రులు ధరించేవారు. రాజభవన సముధాయం లో నిర్మించిన రచ్చ సావిళ్లు , మంటపాలు మరియు కావలివాడు నిలిచే బురుజుల నిర్మాణాలు సుల్తాన్ల శైలి ప్రభావమే. వీటివలన, రెండు రాజ్యాల మధ్య యాతాయాతాలు ఎక్కువే అని తెలుస్తుంది. మత మార్పిడులతో ముస్లింలుగా మారిన భారతీయుల్నీ, మధ్య తూర్పు దేశాలనుండీ మరియు భారతీయ మధ్య ప్రాంతం నుండీ వలసదారులు పట్టిన ముస్లింలను విజయనగర పాలకులు పెద్ద సంఖ్యలో పనిలో నియమించేవారు అని విదేశీ సందర్శకులు నివేదికలు మరియు రాజధాని లోఉన్న అనేక మసీదులు ,ముస్లింల సమాధులు మరియు ముస్లింల గృహసముదాయాల ఉనికి ద్వారా నిర్ధారించబడింది . దేవరాయ 2 పరిపాలనా కాలంలొ , ముస్లిం మతానికి చెందిన అధికారులచే ప్రమాణస్వీకారం చేయించడానికి అనువుగా , తన సింహాసనం పక్కన ఖురాన్ ప్రతిని ఉంచడం ప్రఖ్యాతమైంది. అతను తరచుగా ' హిందూ మతం రాజులలో ఒక సుల్తానుగా స్వయంగా చెప్పుకునేవాడు. ఇదే పద్ధతిని ఇతర విజయనగర చక్రవర్తుల పాఠించారు.

విజయనగరంలో ఉన్న ముస్లింలు, గుర్రాలను పెంచడం, శిక్షణనివ్వడం, దిగుమతి చేసుకోవడం ఇలా , అత్యంత తరచుగా సంబంధం కలిగి ఉండేవాళ్ళు.దక్షిణ భారతదేశంలో గుర్రాల సంతానోత్పత్తి బాగా లేకపోవడం వలన మరియు విజయనగర రాజులకు గుర్రాల కొరకు ఉన్న నిరంతర అవసరాల దృష్ట్యా స్థిరమైన సరఫరా చేయగల ముస్లిం దిగుమతిదారుల పైనే ఆదారపడవలసివచ్చేది. విజయనగర సైనిక, రక్షణ అవసరాల కోసం మెరుగైన పెద్ద అశ్వకదళం అనివార్యమైంది , అంతేకాక , రాజు వ్యక్తిగత ఉపయోగాలకు, రాజును కాపుకాసే వారికోసము కూడా మేలిమి గుర్రాలు కావలసివచ్చేది. ఏనుగుల కంటే ఎక్కువ గుర్రాలను కలిగిఉండటమే విజయనగర కాలంలో గొప్ప హోదాగా బావించేవాళ్ళు, అందుకనే చక్రవర్తులు అరేబియా ద్వీపకల్పం నుండి ఉత్తమమైన జంతువులు దిగుమతి

చేసుకునేవాళ్ళు. అరబ్ వ్యాపారులు అరేబియా సముద్ర వర్తకం మీద పూర్తి ఆధిక్యం కలిగిఉండేవారు. అరేబియా సముద్రపుదొంగలుగా పేరుగాంచింది వీళ్ళే. 14 నుంచి 15 వ శతాబ్దాల కడవఅకు పశ్చిమ తీరంలో నౌకాశ్రయాల నుండి అటవీ పశ్చిమ కనుమల గుండా జంతువులను నడిపించి రాజధానికి తీసుకవచ్చేది  అరబ్ వ్యాపారులే. గుర్రాల వ్యాపారంలో వీరిది అందెవేసిన చేయి. విజయనగర రాజులకు బహమనీలతో ఉన్న స్పర్ధ కారణంగా దిగుమతి అయిన అన్ని గుర్రాల్నీ జట్టిబేరము కుదుర్చుకొని , గుత్తాగా తీసువేసుకోవడమే కొనసాగింది. ఆ క్రమములో, దక్షిణ భారతదేశం తెచ్చిన గుర్రాలన్నింటికీ, ప్రయాణంలో మరణించిన వాటితో  సహా , బంగారంలో చెల్లింపులు చేసేవాళ్ళు.

రాజ ప్రాసాదం లోపల ఉన్న మహానవమి వేదిక మరియు హజార రామ దేవాలయం లో చెక్కిన బొమ్మలకు ఉన్న టోపీలు, పొడవైన గడ్డాలు, వేలాడే కట్టుబట్టలు కేంద్ర ఆసియా తురుష్కులనే వర్ణిస్తున్నాయి. విజయనగరంలో ముస్లిం లకు, అరబ్ గుర్రాలకు ఏదో అవినాభావ సంబంధం ఉండేది. ఈ విదేశీయులు రౌతులు గా లేక యోధులు గా కంటే గుర్రాలను తోమి , మాలీసుచేయు పనివాళ్ళ గానో, శిక్షకుల పాత్రలోనో అరబ్ గుర్రాల వెంట చూపబడ్డాయి.  ఆయుధాలు కలిగిఉండే ద్వారపాలకులకూ, ఒంటెల మీద స్వారిచేస్తూ దండులో నేరస్థులను కొరడాతో కొట్టేవాళ్ళకూ, గిలక తప్పెట లేక కంజీరా మోగిస్తూండే నృత్యకారులకూ, విధూషక  సిబ్బంది కీ అధికారులుగా కూడా వీరిని చిత్రీకరించారు. 14వ మరియు 15వ శతాబ్దం విజయనగర రాజులు బహుశా టర్కిష్ బానిసల్ని తమ చుట్టూ ఉండే ఆంతరంగిక అధికారులుగా , విధూషకులుగా మరియు రక్షకభటులుగా నియమించుకున్నారు. దక్షిణ భారతదేశం ఆక్రమణదారులైన డిల్లీ సుల్తానులు కూడా ఇదే ప్రయోజనం కోసం టర్కిష్ బానిసల్ని ఉపయోగించుకున్నరు.అంటే ఈ విషయంలో,  విజయనగర రాజులు , డిల్లీ సుల్తానులని అనుకరించి ఉండవచ్చు. ఇది మరొక దృష్టాంతము - విజయనగరంకి మధ్య తూర్పు మరియు మధ్య ఆసియా ముస్లిం ప్రపంచంతో పరస్పర సాంస్కృతిక సంబందాలు ఉండేవని నిరూపించడానికి.

విజయనగర యొక్క కీర్తి మధ్య ప్రాచ్యానికి కూడా వ్యాపించింది. హెరాట్ ని రాజధాని గా చేసుకొని పెర్షియన్ భాష ని మాట్లాడే చాలా భూభాగాన్ని పాలించిన తైమురిడ్ సుల్తాన్ షారుఖ్ రాయబారిగా అబ్దుల్ రజాక్ ఈ నగరాన్ని 1443 లో సందర్శించారు. అబ్దుల్ రజాక్ ఆయా కాలమందు జరిగిన రాజ్య వృత్తాంతాన్ని అధికారిక నివేదిక రూపంలో నివేదించాడు కానీ అతని ఆసక్తి స్పష్టంగా తెలుస్తూనేఉంది. విజయనగరానికి ప్రయాణం చేసిన  మొదటి వ్యక్తి ఇతను కాదు. దీనికి ముందు

కొన్ని సంవత్సరాల క్రితం , ఇటాలియన్ యాత్రికుడు నికోలో డీ కొంటి దేవరాయ 1 ఆస్థానానికి వచ్చాడు.అయితే, విజయనగరానికి అత్యంత ముఖ్యమైన పోర్చుగీసులు యూరపుఖండం నుంచి 16 వ శతాబ్దంలో మాత్రమే వచ్చారు. రాజధానికి 350 కిలోమీటర్ల పశ్చిమాన ఉన్న గోవా ఓడరేవులో పోర్చుగీసులు నిలకడైన తరువాత, అరేబియా సముద్ర వాణిజ్యం చేచిక్కించుకొని అరబ్బుల నుండి విజయనగర గుర్రపు వాణిజ్యం పై పట్టు సాధించారు. ఆ కాలానికి చెందిన గుళ్ళలో ,యూరోపు శైలి టోపీలు, చొక్కాలు మరియు షరాయిలు దరించిన వ్యక్తుల నేతృత్వంలో, గుర్రాలను తీసుకొనిపోతున్నట్లు ఉల్బణ శిల్పాలపై చెక్కడమే తార్కాణము. 16 వ శతాబ్దం మొదటి సగం అంతా విజయనగర రాజులతో పోర్చుగీస్ వాళ్ళు ధృఢమైన, నమ్మకమైన సాన్నిహిత్యం కలిగిఉండటం వలన గుర్రాలు, వజ్రాలు మరియు ఇతర విలువైన రాళ్ళ వ్యాపార వాణిజ్యంలో స్థిరపడిపోయారు. దీనివలన గోవా కు అపారముగా మేలు ఒనగుడింది. దిగుమతి చేసుకున్న గుర్రాలతోపాటు, విజయనగర చక్రవర్తులు ప్రాచ్యాచ్చుల సేనలను, తుపాకీలను కూడా సొంతానికి వినియోగించుకొని ఉండవచ్చు. 1520 లో కృష్ణదేవరాయ చక్రవర్తి రాయచూరు కోటను విజయవంతంగా ముట్టడించినపుడు తుపాకీలు పట్టుకొన్న పోర్చుగీస్ సిపాయిలు తోడ్పడినట్లు ఫెర్నౌ నునిజ్ నివేదికల ప్రకారం తెలుస్తుంది. 1565 లో విజయనగరం ద్వంసమైన తరువాత



పోర్చుగీసులు వారి ధనిక మరియు ఉత్తమ ఖాతాదారుడ్ని కోల్పోయింది.ఆ తర్వాతే వారు బీజాపూర్ సుల్తానులతోను, దక్షిణ భారతదేశం లోని ఇతర పాలకులతోను వ్యాపారం మొదలుపెట్టారు.

### హంపి పరిశీలన

దోపిడీకి గుర్రై శిధిలమైన విజయనగరం తిరిగి ఎప్పటికీ దాని పూర్వ రాచరిక , సాంస్కృతిక వైభవాన్నీ, వాణిజ్య కేంద్రంగా దాని ప్రాధాన్యతను తిరిగి పొందలేదు. స్థానిక ముఖ్యులకు , హైదరాబాద్ నిజాంకు, మరాఠాలకు, హైదర్ ఆలీ మరియు టిప్పు సుల్తాన్ కూ మధ్య హంపి ప్రాంతాధీనం కోసం జరిగిన పోరాటాల వల్ల సంక్షోభం ఉన్నప్పటికీ , 17, మరియు 18 వ శతాబ్దాల వరకు హంపి లోని విరూపాక్ష దేవాలయం లో ప్రార్థనలు, పూజలూ ఏదో విధంగి కొనసాగాయి. 1799 జరిగిన చివరి ఆంగ్లో - మైసూర్ యుద్ధం తో ఈ ప్రాంతం బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ చేతుల్లోకి వచ్చి , స్థిరత్వం కొంత పునరుద్ధరించబడింది

ఈ కాలంలో విజయనగరం మరియు దాని కాలంచెల్లిన నిర్మాణాల రీతి గురించి తెలిసింది చాలా తక్కువ. కాలిపోయిన రాజభవనాల పునర్వినియోగం, భవనాలపై రాళ్లతో నిర్మించి పునరావాస ప్రయత్నాలను సూచించే ఆధారాలు ఉనప్పటికీ , అవి ఎవరు, ఎప్పుడు చేసేరో తెలియదు. కానీ ఈ ప్రయత్నం , విస్తారంగా జరిగిన మరో విధ్వంసం అని మాత్రం స్పష్టమౌతుంది. బహుశా నిధుల కోసం వెతికే కఱకు వాళ్ళ వల్ల కూడా చాలా గర్భగుడులు జీర్ణమైపోయాయి. నానావిధములుగా వినాశనానికి గుర్రైన విజయనగరం దేవాలయాలు 1565 లోజరిగిన విధ్వంసం ఒక ముఖ్య కారణమైతే, 19 వ శతాబ్ద చరిత్రకారులు నమోదుచేసిన చరిత్ర ద్వారా మరాఠా సైన్యం మరియు హైధర్ ఆలీ కూడా ఇంకొక కారణంగా తెలుస్తుంది.

ఇన్ని కష్టసుఖాలను ఉన్నప్పటికీ, , విజయనగర యొక్క పూర్వ వైభవం నిజానికి పూర్తిగా ఎప్పుడూ మర్చిపోలేదు. బ్రిటిష్ ఔత్సాహిక పురావస్తు శాస్త్రవేత్త కెప్టెన్ కోలిన్ మెకెంజీ దృష్టిని ఆకర్షించించిన, దక్షిణ భారతదేశం లోని మొదటి చారిత్రక స్థలం ఇది. ఇతను తరువాతి కాలంలో భారతదేశం యొక్క సర్వేయర్ జనరల్ అయ్యాడు .మెకెంజీ , అనగొంది ని తన మూలస్థావరంగా చేసుకొని 1799 డిసెంబర్ లో హంపిని సందర్శించాడు. ఈ ప్రదేశం జనవాసానికి దూరంగా వదిలివేసి నదిగానూ, కాకులు దూరని కారడవి గా ఉండి క్రూరమృగాలు వాసము చేయునది గాను వివరించాడు. క్రూరమృగాల నుండి రక్షణకై అతను మరియు అతని జట్టు నిరూపాక్ష ఆలయంలో తలదాచుకున్నారు, ఎందుకంటే, రాత్రిపూట తాళంవేసుకొని సురక్షితంగా ఉండగలిగిన చోటు అది ఒక్కటే.

అప్పుడప్పుడు కుతూహలంతో ప్రత్యేకంగా సందర్శించిన పర్యాటకులు కాక , విజయనగరంలో ఒక క్రమ పద్ధతిలో ఏదైనా వాస్తవమైన పని ప్రారంభించటానికి మరొక 50 సంవత్సరాలు పట్టింది. 1856



లో శిధిలాల ఛాయాచిత్రణ ప్రమాణపత్రీకరణ (ఫోటోగ్రాఫిక్ డాక్యుమెంటేషన్ ) నిర్వహించటం ద్వారా కల్నల్ అలెగ్జాండర్ గ్రీన్లా కీలక భూమిక పోషించాడు.

కొత్తగా అభివృద్ధి చెందిన సెలోటైప్ పద్ధతి ఉపయోగించి , హంపిలో , ఆ సమయంలో నిలబడిఉన్న అనేక దేవాలయాలు మరియు నాగరిక నిర్మాణాలను అత్యంత కూలంకషం గా 60కి పైగా ఛాయాచిత్రాలను తీసాడు. ఇలాంటి ఒక గొప్ప ప్రయత్నం , అప్పటివరకూ భారతదేశం లోని ఏ ఇతర చారిత్రాత్మక ప్రధేశం లోను జరగలేదు. గ్రీన్లా తీసిన అద్భుతమైన ఛాయాచిత్రాలు , ఇంగ్లాండ్ లో ఒక స్వతంత్ర సేకరణాలయం లో భద్రపరిచినవి అదృష్టవశాత్తు తిరిగి 1980 లో అగపడ్డాయి.ఆవి ఏవీ అంతకుముందు ఎన్నడూ ప్రచురించకపోవటం గమనార్హం. ఈ ఛాయాచిత్రాలు, నిర్మాణాలు అప్పుడు ఎలా ఉన్నవో చూపించి తద్వారా వాటి పరిరక్షణ మరియు భవిష్యత్ పునఃనిర్మాణ పనులుకు సంబందించిన అమూల్యమైన సమాచారాన్ని అందిస్తాయి.

దాదాపు మరో 30 సంవత్సరాల తర్వాత, 1885 లో , గొప్ప పండితుడు అలెగ్జాండర్ రే దృష్టిలో పడింది. ఇతను మద్రాస్ ప్రెసిడెన్సీ పురావస్తుశాఖకు కి కొత్తగా వచ్చిన ముఖ్యఅధికారి గా ఉండి , నగరం యొక్క వివిధ ప్రాంతాలలో శిధిలావస్థలో ఉన్న ప్రధాన నిర్మాణాలన్నిటినీ, అబ్దుల్ రజాక్ (1413-1482) వర్ణించిన ప్రతిని ఆదారంగా చేసుకొని , సర్వేక్షణ చేసాడు. దీనికి కొన్ని సంవత్సరాల క్రితమే అబ్దుల్ రజాక్ రాసిన ప్రతికి ఆంగ్లానువాదం ప్రచురితమైంది. ఈ కాలంలోనే, ఆ ప్రాంతంలోని స్మారకనిర్మాణాలపై ఉన్న అనేక శాసనాల్ని అనుకరించి నఖలు తయారుచేయడమూ, ఎత్తి వ్రాయటమూ, అనువాదం చేయడమూ చేశారు. 20వ శతాబ్దం లో ప్రఖ్యాత చరిత్రకారుడు రాబర్ట్ సెవెల్ (1845-1925) అందరికీ దారి చూపిస్తూ 'A Forgotten Empire' పుస్తకం తీసుకొచ్చేదాకా ఇది కొనసాగింది. ఈ పుస్తకంలో విజయనగరం గురించి తెలిసిన అన్ని చారిత్రక మూలాల సమీక్ష లతో సహా , పోర్చుగీసు సందర్శకులు డొమింగో పేస్ మరియు ఫెర్నవ నునిజ్ లు రాజధాని కి సంబందించి ఇచ్చిన వివరణలకు మొదటి ఆంగ్ల అనువాదాలు కూడా ఉన్నాయి

20 వ శతాబ్దం ఆరంభ సంవత్సరాలలో పురావస్తుశాస్త్రవేత్తలు సరికొత్త ఉత్సాహంతో , విజయనగరాన్ని అర్థమైనదిగా గుర్తించి దానిపై ప్రత్యేక దృష్టిని సారించారు. రియా , అతని వారసుడు లంఘుర్స్ట తో కలిసి పలు స్మారకనిర్మాణాలను పరిష్కారము మరియు మరమ్మతులు చేసి, వాటికి పేర్లు కూడా పెట్టారు. ఎలిఫెంట్ స్టేబుల్స్, గార్డ్స్ క్వార్టర్స్, లోటస్ మహల్ వంటి పేర్లు ఇప్పటికీ నిలిచిఉన్నాయి. ఈ స్థలం గురించి, హంపిలో ఉన్న శిథిలాల గురించి ఎంతో చాతుర్యముతో, టూకీగా ఏరుక పర్చారు. సచిత్ర వివరణతో ఒక మార్గధర్శక పుస్తకాన్ని 1925 లో లంఘుర్స్ట ప్రచురించచం, హంపికి రహదారి నిర్మిచటం , కమలాపురంలో ఒకచిన్న గుడిని రహదారి వసతి గృహంగా మార్చటం , వీటన్నిటివలన హంపి ని సందర్శించడానికి మొట్టమొదటిసారి అనుకులమైన పరిస్తితి ఎర్పడింది.

హంపి వద్ద పురావస్తు పరిశోధన ఆశాజనకమైన ప్రారంభం అయితే అయ్యింది కానీ ఎక్కువకాలం కొనసాగలేదు. కనీస నిర్వహణ పనులను మాత్రమే చేపట్టి , మిగిలిన పరిశోధనల్ని రద్దచేసారు. 1950 లలో తంగభద్రా నది మీద ఆనకట్ట పూర్తిఅయ్యేనాటికి పరిస్తితి కొంత మెరుగుపడింది అయితె, పాతకాలువలకి మళ్లీ ప్రాణము వచ్చేటట్టు మరమ్మతులు చేయడము మరియు కొత్త నీటి కాలువలు కట్టడం తో పోనుపోను హంపి పరిసరప్రాంతాలు ప్రజలతోనిండి కోలాహలం మొదలయింది. ఈ కొత్త నీటిపారుదల వ్యవస్థ వలన రైతులు ఎంత బాగుపడ్డారో తెలియదు కాని, ఆలోచింపఁదగినంతగా పురావస్తు వారసత్వపు సంపద నాశనం అవుతుంది. ఇక్కడి ప్రాచీనమైన లక్షణాలని నలిపి వేస్తూ, శివారుప్రాంత ప్రకృతిని పూర్తిగా రూపుమాపుతూ, వినాశకారమైన వ్యవసాయాన్ని ప్రోత్సాహిస్తూ ఈ నాశనం శరవేగంగా సాగుతుంది. అది అట్లా వుండగా, హంపి మాత్రం యధావిధి నిర్లక్ష్యానికి గురౌతూనేఉంది.

70వ దశకంలో , విజయనగరం మీద ప్రభుత్వాలకూ, ప్రజలకూ ఆసక్తి కొంత పెరిగింది. భారతదేశం యొక్క పురావస్తుశాఖ విడుదల చేసిన ధేవకుంజరి వ్రాసిన అద్భుతమైన కొత్త మార్గదర్శక పొత్తం, ఈ ప్రేరణకు పాక్షికంగా ఊతం ఇచ్చింది. ఆతర్వాత, ఈ పుస్తకం ఇనేకసార్లు ముద్రింపబడింది కూడా. ఇద్దరు ప్రముఖ విధ్యావేత్తలు , ఫెర్రి శల్వైన్ మరియు వసుధర ఫిల్లిఒజత్ లు స్వంతముగా శాసనాలు పరిశీలించడం ప్రారంభించారు.వీరు ముఖ్యంగా విఠల్ ఆలయములోని శాసనాలు పరిష్కరించటమే కాక ఆలయ ప్రమాణిత నమూనా చిత్రములు వ్రాసి పునరుద్ధరణకు పాటు పడ్డారు. పురావస్తు అన్వేషణలకు సంబంధించినంతవరకు, హంపితో సహా మరో రెండు మధ్యయుగ కట్టడాలను పరిరక్షించేందుకు ఒక జాతీయ పథకాన్ని ప్రారంభించడానికి భారత ప్రభుత్వం 1975 లో

తీసుకున్న నిర్ణయం ఒక ముఖ్యమైన ముందడుగు. ఫలితంగా, జాతీయనిధులతో, భారతీయ పురావస్తు సర్వే మరియు కర్ణాటక ప్రభుత్వ పురాతత్వ సంగ్రహాలయాలు, రెండు విభాగాలు కూడా కొన్ని అవాంతరాలు ఎదురౌతున్నప్పటికీ , రాచనగరులో తవ్వకం పని కొనసాగింస్తూ, విస్తృత స్థాయిలో పరిరక్షిస్తూ, చిక్కు ముడుల శాసనాలను పరిష్కారిస్తూ శోధనసాగిస్తున్నారు. రంగులువేసినట్లుండి, పలకలు పలకలుగా చీలు అభ్రకము వంటి రాతిబండలతో, అంచెలంచెలుగా కిందికి దిగే లోతైన తటాకము, అనేక నివాస నిర్మాణాల అడుగుమట్టములు ,ప్రాచీన శిథిలాల కోసం తవ్వకాలు జరిపేవారు పేరుపెట్టినట్లుగా అనేక రాజభవనాలు ఇలా ఎన్నో వీరి , అతి ముఖ్యమైన ఆవిష్కరణలు గా చెప్పవచ్చు.విజయనగర పరిశోధనా ప్రణాళికలో భాగంగా ,పురావస్తు మరియు వాస్తుశిల్పుల అంతర్జాతీయ బృందం జాన్ ఎమ్ ఫ్రిట్జ్ మరియు జార్జ్ మిచెల్ దర్శకత్వంలో 1981 నుంచి ఇక్కడ పని చేస్తుంది.



## హంపి కి ముప్పు

హంపి లోని అలయాలని, రాజప్రాసాధంలోని భవన సమూహాన్నీ , UNESCO 1986 లో గుర్తించి ప్రపంచ వారసత్వ ప్రదేశాల జాబితాలో చేర్చింది. అంతర్జాతీయ స్థాయిలో ఘనమైన గౌరవానికి అర్హమైన హంపికి ఈ గుర్తింపుతో తగిన రక్షణ కల్పించబడుతుందని అందరూ అనుకున్నారు. అయితే , అప్పటి నుండి ఇప్పటివరకు జరిగిన సంఘటనలన్నీ అభివృద్ధికి పట్టం కడుతూ ,పురావస్తు , సాంస్కృతిక వారసత్వాల భద్రత .రక్షణ సన్నగిల్లాయి .ఇంకా చాలా ప్రాధమిక సదుపాయాల పెంపొందించవలసిఉంది. కానీ ఈ పెరిగిన సదుపాయాలుతోనే వరదలా వస్తున్న యాత్రికుల ప్రవాహంతో హంపి మళ్ళీ మునిగిపోతుంది .గ్రామ వాతావరణం రూపాంతరం చెంది , పెరిగిన అవసరాలకు అనుగుణంగా బహుళ అంతస్తుల ఆశ్రమములు చిల్లర డబ్బులు సంపాదించాలని హంపి ని చుట్టుముట్టాయి .వీరిప్పుడు కోట్లకు పడగలెత్తరు. ఖాళీస్థలాలు అన్ని కొత్త కంకర తో నిర్మింస్తున్న భవనాల కోసం పురావస్తు , పురాతన నిర్మాణాలు అనికూడా చూడకుండా అలక్ష్యముగా నేలమట్టం చేసి మార్గలు వేయడానికి దురదృష్టవశాత్తు సాధ్యం అయ్యింది. హంపిశిథిలాలు ఛిన్నాభిన్నమై మరొకసారి శిథిలమౌతున్నాయి. అయితే ఒక మంచి విషయం ఏమంటే, జార్జ్ మిచెల్ దీక్ష , పట్టుదలతో , ప్రముఖ న్యాయమూర్తులు చలమేశ్వర్ గారు మరియు వెంకటాచలయ్య గారి చొరవ తో విఠల్ దేవాలయం దగ్గరలో తుంగభద్రా నదిపై సగం నిర్మించిన వంతెన పనిని ఆపగలిగారు. 1990 లో నిర్మాణం ప్రారంబించి, అనేక సంవత్సరాలు అసంపూర్తిగా నిలిచిఉన్న ఈ వంతెనని 22 జనవరి 2009 లో కర్ణాటక రాష్ట్రప్రభుత్వం యనెస్కో ఒత్తిడి వలన కూల్చివేసారు. విఠల్ దేవాలయానికి , వీరు చేసిన మేలు మరువకూడనిది.

దురదృష్టం కొద్ది ఈ మొత్తం హంపికి ఎంతో హాని పొంచిఉంది .బండరాళ్ల కోసం బెజ్జాలు వేసి , అతిబలిష్టమైన ప్రేలుడుమందులు వాడి గనులు తవ్వడం తొలచడంమే కాక ,ఈ ప్రాంత భూభాగం పై ఉన్న బండరాళ్ల మీద వింత వింత రాతలు రంగులతో రాయడం ఖచ్చితంగా ఈ అద్వితీయ అందానికి చెరుపు మాత్రమే కాదు ,పురావస్తు సమగ్రతను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది .ఇది యిట్లా వుండగా భూమిలోపలికి , కొత్తగా పొలాలను సాగులోనికి తీసుకరావడానికి ,కుంగిపోతున్న గొట్టపుభావులు భూస్థాపితము అయిన లేక పూడ్చిపెట్టిన పురావస్తు నిక్షేపాలు దెబ్బతినే ప్రమాదం ఉంది .చదవనూ లేదు ,చూడనూలేడు వీటిని ఇంకా .పురావస్తు పరిశోధన శాఖ లేదా కర్నాటక

ప్రభుత్వం కానీ ఈ 25 చదరపు కిలోమీటర్లు విస్తరించిన పట్టణ ప్రాంతంలో కనీస గస్తీ ఏర్పాటులు చేయడానికి కూడా సన్నద్ధంగా లేవు. UNESCO ను గట్టిగా అడుగినట్లుగా , హంపి మొత్తాన్నీ ఒక పురావస్తు ఉద్యానవనము గా మార్చి ఉండవలసింది . జబ్బొకటీ మందొకటీ లాగా కేవలం విడివిడిగా కొన్ని గుళ్ళు, మోరికొన్ని చారిత్రక ఆవశ్యకత ఉన్న శిథిలాల సముదాయం ని మాత్రమే గుర్తిస్తే సరిపోదు. 2002 లో స్థాపించబడిన హంపి ప్రపంచ వారసత్వ ఏరియా మేనేజ్మెంట్ అథారిటీ, ఇప్పటికే సిద్ధం చేసిన , సమగ్ర నిర్వహణ ప్రణాళికను అమలు చేసే ప్రక్రియలో ఉంది. ఇది పురావస్తు వారసత్వసంపదను రక్షంచడంలో సహాయపడుతుంది అని ఆశిద్దాం.

హంపి వద్ద పురాతత్వశాఖ చేస్తున్న ప్రయత్నాలు పరిశీలించవలసిన అవసరం ఉంది .వారి సంరక్షణలో ఉన్న చాలా స్మారక మంటపాలు విరూపంచేయబడినాయి కాబట్టి మరమ్మతులు చేయ్యాలి కొన్ని మంటపాలు .తోటలలో ఉన్నాయి కనుక నీటి గొట్టాలనీ ,ఎత్తుగా ఉండి నీరు నిల్వ చేసుకోవడానికి వీలైన తొట్లని ,వాటి చుట్టూ ముళ్ల తీగల్ని ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనాఉంది. 1980 లో ప్రజా నిరసన వలన ఆగిపోయిన నరసింహ ఏకశిలా విగ్రహం మరమ్మత్తు పని ఒక దురదృష్టకర అనుభవంగా మాత్రమే మిగిలి పురావస్తుశాస్త్రజ్ఞులకు, పరిరక్షకులకు మధ్య ఉండే అంతరం చూపించటానికి నిలబడి ఉంది. నిజంగా హంపిని సమర్థవంతంగా భవిష్యత్తు తరాల వారి కోసం కాపాడుకోవాలంటే, అప్పుడు వైఖరి పూర్తి గా మార్చుకోని ప్రభుత్వ అధికారులు , పురావస్తు, ఆలయ కమిటీలు , గ్రామ నాయకులు , వ్యవసాయదారులు మరియు పర్యాటక సంస్థలు సహా అందరు అధికారులు ఈ పరిరక్షణలో భాగంపంచుకోవడం ఎంతో అవసరం. విజయనగరం యొక్క అసాధారణ సాంస్కృతిక వనరులను సంరక్షించేందుకు, భవిష్యత్తు తరాల కోసం దాచేందుకు అందరు సామరస్యంతో పని చేయాలి.



## హంపి శోధన

అపార మైన విజయనగరం యొక్క కఠిన భూభాగంపై చల్లినట్లుగా ఉండే వివిధ రకాల పురాతన నిర్మాణాలని చూడడానికి సందర్శకులు ఒక క్రమపద్ధతిలో సంచరించటానికీ అనువుగా ఉండవు. హంపీని సంపూర్ణముగా దర్శించటానికి, విరూపాక్ష ఆలయ సముదాయం వద్ద ప్రారంభించి తిరిగి విరూపాక్ష ఆలయం వద్దే ముగించే సుమారు ఒక వృత్తాకార ప్రయాణమే సముచిత మార్గము. ఎక్కువ సమయం, అవకాశామూ ఉన్న ప్రయాణికులు సమీపంలోని




అనెగొంధి మరియు ఇతర గ్రామాలు కూడా సందర్శించవచ్చు.

## హంపి & విరూపాక్ష దేవాలయ సముదాయం

హంపి లోఉన్న ఆలయాలలో విరూపాక్ష ఆలయం ఇప్పటికీ భక్తులచే పూజలందుకుంటూ ఆరాధించబడే ప్రధాన ఆలయ సముదాయం. దక్షిణ భారతదేశం నలుమూలల నుండి మరియు ఉత్తర భారతదేశం వివిద ప్రాంతాలనుండి హంపి వచ్చే చాలామంది సందర్శకులకు విరూపాక్ష దేవాలయం ప్రధాన గమ్యస్థానంగా ఉంటుంది కాబట్టి , ఇక్కడ వివరించిన విధంగా మిగిలిన ప్రయాణానికి , ఇది ఒక స్పష్టమైన ప్రారంభ స్థానం అవుతుంది. 1500 ల జనాభా ఉండే హంపి, పండుగ సందర్భాలలో , ప్రధాన అలయంలోని విరూపాక్షుని , అతని ఇద్దరు భార్యలు పంపా మరియు భువనేశ్వరి దేవేరులను పూజించటానికి వచ్చే భారీ సమూహాలు నియమము తప్పకుండ హెచ్చవుతూనే ఉన్నాయి. తదనంతరం , యాత్రికులు తుంగభద్ర దక్షిణ తీరం వెంట నడచి రామాయణ కాలంనాటి అనేక ప్రదేశాలని సందర్శిస్తారు. గుడి ఎదురుగా ఉండే ఒక విస్తృత వీధిలో ఉన్న రద్దీ బజార్ గతంలోలాగా ఇప్పటకీ యాత్రికులను, పర్యాటకులను అలరిస్తూనే ఉంటుంది. 1950 నుంచి ఇక్కడ విశ్రాంతి గృహాలు, ఉపాహారశాలలు, దుకాణాలు మరియు గృహాలు నిర్మించటం మొదలుపెట్టారు. విజయనగర కాలంనాటి మండపాలు , స్తంభావళి, వసారా ఈ నివాస మరియు వాణిజ్య నిర్మాణాల మరుగున దాగి అగపడకుండా పోయాయి. ఈ నడుమనే ప్రభుత్వ అధికారులు ఈ నివసాలను కూలగొట్టి మండపాలను వెలుగులోకి తెచ్చారు.

గంభీరమైన, ఎత్తైన విరూపాక్ష దేవాలయ ప్రవేశ గోపురాల తూర్పు చివరివరకు హంపి బజార్ వ్యాపించి ఉంటుంది.50 మీటర్ల కంటే ఎత్తైన ఈ గాలిగోపురం , వెల్లవేసినందువల్ల పగలు సూర్యరశ్మికి దివ్యమైన వెలుగు విరజిమ్ముతూ, రాత్రి ప్రకాశవంతమైన తెల్లరంగు విద్యుత్ దీపాల వెలుగులో ప్రకాశిస్తూ కనుల నిండుగా ఉంటుంది. ఆలయ ప్రధాన ద్వారం లాంటి ఈ గాలిగోపురానికి ఎంతో మతపరమైన మరియు చారిత్రాత్మక ప్రాముఖ్యత ఉన్నప్పటికీ , ప్రస్తుతం నిలిచిఉన్న నిర్మాణం, ప్రాచీనత్వ పరంగా అంత ఘనమైనదేమీకాదు. అడుగు పీఠము లో చాలాభాగము , రంగులు వేసిన ఇటుకలు, లేపనం చేసిన గోపుర భాగమూ అన్ని కూడా 19 వ శతాబ్దం ప్రారంభంలో పునర్నిర్మించినవే. అప్పుడే, ఈ గోపురంతోపాటుగా బజార్ వీధి లోని అనేక నిర్మాణాలు విస్తృతమైన పునర్నిర్మాణానికి గురయ్యాయి. ఆసక్తికరంగా ,విజయనగర కాలం తరువాత జరిగిన ఊ పునర్నిర్మాణం ఎవరి ఆధ్వర్యంలో ఎప్పుడు జరిగిందో ఖచ్చితమైన చారిత్రక సమాచారం

అందుబాటులో లేదు. విరూపాక్ష ఆలయ గోపురం మరింత ఇటీవలి నిర్మాణంగా ఉన్నప్పటికీ, అంచలంచలుగా తగ్గుతూ అంతస్తులుగా విభజించబడి, గంభీరమైన ఎత్తులో బంగారు రేకువేసిన కలశ గోపుర శిఖరముతో,



అద్భుతావహమైన ఔన్నత్యము ప్రదర్శిస్తుంది. ఈ గోపురం మొదటి రెండు శ్రేణులను అనేక ఆసక్తికరమైన శిల్పాలతో అలంకరించారు. మీరు వాటిని గోపురానికి కొంత దూరంలో నిలబడి కనుల పండువగా చూడవచ్చు. ఉదాహరణకు , గోపురం దక్షిణ భాగంలో ఉన్న కామోత్తేజకమైన రసిక జంటల శృంగార బంగిమలు. సంతానోత్పత్తి కర్మలు తో సంబంధం ఉండే ఇటువంటి చిహ్నాల్ని గుడిగోపురాలపై పవిత్రమైనవిగా భావిస్తారు.

విజయనగర కాలం నాటి గోపురాలలో విలక్షణమైన ఈ 9 అంతస్తుల గోపురం ,11 వ మరియు 12 వ శతాబ్దాల తమిళ నమూనాలను నుండి ఉద్భవించిందిగా తెలుస్తుంది. సందర్శకులు ఉన్నతమైన తలుపులలో గుండా నడుస్తున్నప్పుడు , విలువంపుగా కట్టిన సరంబిని గమనిస్తారు. అలాంటి నిర్మాణం గల ఈ తలవాకిలి ఇటీవలి కాలం నాటిదనేది ఒక స్పష్టమైన సంకేతం. ఈ గోపురం , ఎత్తైన



గోడలు సరిహద్దులుగా గల ఒక విశాలమైన దీర్ఘచతురస్రాకార ప్రాంగణానికి నేరుగా దారితీస్తుంది. ప్రవేశించగానే ఎడమవైపున అసాదారణమైన మూడు తలల నందిని గమనిస్తారు. ఈ ప్రాంగణం మద్యలో ఉన్న చిన్న మండపంలో ఎత్తైన దీపస్తంభము, గుడిని చూస్తున్నట్లుగా

రెండు నంది విగ్రహాలు ఉన్నాయి. ముందుకు వెళితే వేరొక చిన్న గోపురం ఉంటుంది. ఇది ఒక ప్రామాణికమైన విజయనగర కాలం నాటి నిర్మాణం. ఎత్తైన పీఠంతో , కుడ్యస్తంభాలతో మూడు అంచలుగా నిర్మించిన ఈ గోపురం 16 వ శతాబ్దపు శైలి లక్షణాలని కలిగిఉంది. 1510లో కృష్ణదేవరాయ పట్టాభిషేకం సందర్భంగా నిర్మించిన ఈ గోపురం , ప్రస్తుతం కొంచం నేలలోకి కృంగి, , పునర్మించిన ఇటుకలున్నప్పటికీ, గర్వంగా నిలిచిఉంది. ఇదే ఆవరణము లోపల ఎడమ చేతి వెనుక ( నైరుతి ) మూలలో నిర్మించిన 100 స్తంభాల మంటపం కూడా కృష్ణదేవరాయలు కట్టించినదే. మూడు ఆరోహణ స్థాయిల్లో విశాలంగా , ప్రాకారము పొడుగునా నిడుపుగా కట్టి వుండె ఈ మంటపము , చెక్కిన స్తంభావళి ఏర్పాటు 16 వ శతాబ్దం శైలి యొక్క మరో విలక్షణ గుణం. వెనుక వైపు (సౌత్ ) గోడకు ఒక చిన్న దారి వంటగదికి దారితీస్తుంది. నది నుండి వంటగదికి నీటిసరఫరా వ్యవస్థను అనసంధానం చేసారు. గుడిబయట వాయువ్య మూలలో వాటి అవశేషాలను ఇప్పటికీ చూడవచ్చు.



బయటి ఆవరణంలోని ఇతర నిర్మాణాలు తక్కువ ఆసక్తికరంగా ఉంటాయి కాబట్టి సందర్శకులు చిన్న గోపురాన్ని ఒకసారి తేరిపార చూసి, వారి పాదరక్షలు అక్కడే జమచేసి నేరుగా లోపలి ఆవరణ సముదాయం లోకి కదులుతారు. ఒకేరీతిగా మలచిన రాతి స్తంభాలు ఉత్తరంవైపు మరియు దక్షిణంవైపు నిలిపి ఏర్పరచిన మంటపం మధ్యలో చిన్న నంది మంటపం, బలిపీఠము, హోమగుండము, దీపస్తంభాలు ఉన్నాయి. ఈ బహిరంగ రంగ మండపం ఆవరణ ప్రధాన ఆలయానికి పచ్ఛిమంగా ముగుస్తుంది. 1510 లో ఈ రంగ మండపాన్ని కృష్ణదేవరాయలు నిర్మించినట్లు ప్రవేశ మెట్ల ప్రక్కన ఫలకంపై ఉన్న శిలాశాసనం ఉద్ఘాటిస్తుంది. నిజానికి, ఈ మండప అద్భుత సహజ నిర్మాణ కౌశలము, శృంగార భూషణమైన వాస్తుకళ, దీని ఏర్పాటులో ఈ రాజ పోషకుని తోడ్పాటు

ఏమిటో ప్రత్యక్షముగా కన్నులకు కట్టినట్లుగా కనిపిస్తూనేఉంది. ఒకదానిలో ఒకటి దూరిలట్లుండే దూలాల అమరిక, స్తంభాలపై పెద్దగా శిల్పించిన యాలి శిల్పాలలో విజయనగర లక్షణాలు



ప్రస్ఫుటంగా చూడవచ్చు (అనేక హిందూ దేవాలయాల స్తంభాలు పై చెక్కిన ఒక పౌరాణిక జంతువు ఇది. కొంత భాగం సింహం , కొంత భాగం ఏనుగు మరియు కొంత భాగం గుర్రం పోలిన ఆకారాలుగా చిత్రీకరించారు. అలాగే, ఇది కొన్నిసార్లు ఒక భాగం సింహం మరియొక భాగంగా రాబందు, గండభేరుండ పక్షి గా కూడా అభివర్ణించారు. యాలి భారతీయ శిల్పకళ లో ఒక మూలాంశం మరియు ఇది విస్తృతంగా దక్షిణ భారత శిల్పా సంప్రదాయంలో వాడుతున్నారు. యాలి యొక్క వర్ణనలు మరియు సూచనలు చాలా పురాతనమైనవి. కానీ ఈ శిల్పరీతి 16 వ శతాబ్దంలో దక్షిణ భారత శిల్పకళలపై ప్రముఖ ప్రభావం చూపింది.యాలిని సింహం లేదా ఏనుగు కంటే మరింత శక్తివంతమైనదిగా నమ్ముతారు). వీటి ముందరికాళ్ళు పైకెత్తి, భయంకరమైన సింహపు తలలతో, కళ్ళు మరియు కోరలు పొడుచుకు వచ్చినట్లుగా ఈ అద్భుతమైన జంతువులను చెక్కారు.జంతువులముట్టె తో మకరాలను ( జల జంతువులు ) కూడా కింద చూడవచ్చు.బరువైన చూరు మూలంగా ముందుకువాలిన స్తంభాలు, బయటకి వచ్చినట్లుండే అఖండమైన ఇటుకలు, గారవేసిన చెయిగోడ అన్నీకూడా 19 వ శతాబ్దపు పునరద్ధరణ లో బాగమే.

మండపం లోపల ఒక విశాలమైన వసారా పదహారు స్తంభాలలో .ఉంటుంది. అయితే, ఇక్కడ ఈ స్తంభాలపైన యాలిని సాయుధ యోధులు స్వారి చేస్తున్నట్లుగా చెక్కారు. 8 మీటర్ల కన్నా పొడపైన రాతి దూలాలని విలోమ T- ఆకారంలో ఉపయోగించారు , లోకప్పు ని మోయడానికి. ఈ లోకప్పుని గడులు గడులుగా విభజించి , కొన్నిగడులలో పంపా విరూపాక్ష వివాహ్ వేడుకలనీ, , మరికొన్నిగడులలో సీతారాముల వివాహ్ వేడుకలతోను అద్భుతమైన వర్ణచిత్రలేఖనముతో నింపివేశారు. శివుడు ఒక రథంపై వెళుతూ రాక్షసరాజులపై బాణం సందించినట్లుగానూ అలాగే ఇంకొక చిత్రంలో మన్మధుడు తన పూల బాణాలు ధ్యానం లో కూర్చొనిఉన్న శివునిపై ప్రయోగిస్తున్నట్లుగానూ చిత్రించారు. మంటపము తూర్పుచివరగాఉన్న చిన్నగడిలో విద్యారణ్యస్వామి

ఒక పల్లకిలో  కూర్చునపెట్టి సైనికులు మరియు సహాయకులు ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు ఉన్న చిత్రం  ప్రత్యేకమైన ఆసక్తిని రేకెత్తిస్తుంది. సైనికులు మరియు సహాయకులు ధరించిన వస్త్రాలు, తుపాకులు, ప్రమాణాలను బట్టి ఈ వర్ణచిత్రం , 200 సంవత్సరాల కంటే పాతదై ఉండదు. అసలు విజయనగర కాలంనాటి వర్ణచిత్రాల స్థానంలో 19 వ శతాబ్దం ప్రారంభంలో జరిగిన పునరద్ధరణ పనులలో బాగంగా లోకప్పుపై  నూతన చిత్రాలని కూర్చిఉండే  అవకాశం ఉంది. ఈ రోజుల్లో, పైన వివరించిన మండపం ద్వారా భక్తులు ఆలయ ప్రవేశం చేయటం లేదు. బదులుగా వారు ప్రధాన అలయంలోని విరూపాక్షస్వామిని పూజించటానికి లేక ప్రార్ధించటానికి ప్రధాన ద్వారం వద్ద రవంత నిలుచి, లోపలి మండపానికి దక్షిణ వాకిలి గుండా ప్రవేశిస్తారు. గర్భగుడిముందు మందిరంలో ద్వారానికి ఇరు వైపులా నాలుగు చేతులతో 8 అడుగుల ఎత్తైన ద్వారపాలకులు నిలిచి ఉంటారు. ఈ లోపలి మందిలము పైకప్పు పై వికసించిన పద్మాన్ని చెక్కారు. గర్భాలయాన్ని చుట్టి లోపల చిన్న



నడవ ఉంటుంది. ఇక్కడ విరూపాక్షస్వామి ముఖ లింగము వంటి ప్రాతినిధ్యంతో ఇత్తడితోచేసిన ఉబికిన ముఖకవచం ధరించి దర్శనం ఇస్తారు. ఉత్తర వాకిలినుంచి బయటికి వచ్చిన భక్తులు, ప్రధాన అలయానికి ఆనుకొని ఉత్తరంగా ఉన్న పంపాదేవి , భువనేశ్వరి యొక్క చిన్న మండపాలలోని విగ్రహాలకు మొక్కుకొని వెళతారు.పలకలు పలకలుగా చీలు అభ్రకమువంటి జాయితో చేసిన చిన్న స్తంభాలను ఇక్కడ అమర్చారు. బూడిద ఆకుపచ్చ రంగులతో, వృత్తాకార స్తంభాలు, దూలాలు , తలుపులు, పైకప్పు పలకలు మరియు చిల్లుల తెరలపై ఘనంగా చెక్కబడ్డ శిల్పనిర్మాణం  ద్వారా గణనీయమైన ప్రాచీనతను భువనేశ్వరిదేవి మందిరానికి ఆపాదించవచ్చు. అయితే, విజయనగర కాలంలో , ఈ 10 వ లేదా 11 వ శతాబ్దం అంశాలు మరియు సామగ్రి చాలావరకు విచ్చిన్నం అయిన ఆలయాల నుండి తొలగించి, వాటినే మళ్లీ ఇక్కడ ఉపయోగించి ఉండవచ్చు. దేవస్థానములో చుట్టూ చాలుగా వుండే మంటపాలకు తూర్పుగా ఒక మెట్లవరస భుగర్భంలోని విడిగదికి దారితీస్తుంది.ఆ చిన్న మందిరంలో శివరూపమైన పాతాళేశ్వరుడు కొలువైఉంటాడు. అక్కడే ఒక ఎత్తు అరుగుపై నవగ్రహాలనీ ప్రతిష్ఠించారు.     దీని దగ్గరలో, గొప్ప

అలంకరణతో ఒక భారీ రాతి పాత్ర ఉంది. అదే చివరలో, జంట గంటలు మరియు వేలాడుతూ ఒక పెద్ద తోలు వాయిద్యం చూడగలరు.

గర్భగుడి వెనుక ఉన్న మెట్లదారి ప్రధాన ఆలయ సముదాయం వెనుకు దారితీస్తుంది. నిష్క్రమణకు కొంచం ముందుగా కుడి వైపున ఉన్న చీకటి గదిలో , గోడకు పెట్టిన ఒక చీలికను గమనిస్తారు. ఆరంధ్రంద్వారా వచ్చిన చిన్న వెలుగు గోడమీద తిరగబడిన గోపురం నీడను ఎర్పరుస్తుంది. సూచీబిందు (pinhole camera) చిత్రగ్రాహి. కల్పించిన వంటి ఫలితాన్నే రాయిని మలచడం ద్వారా సాదించారు. మరికొన్ని మెట్లుఎక్కి దేవాలయ ప్రాంగణంలో బయటకు వస్తారు. ఆ సమీపంలోనే స్థాపక గురువర్యులు విద్యారణ్యస్వామి గుడి ఉంది. ఇక్కడ కూడా ఒక చిన్న మందిరం గదిలో సూచీబిందు చిత్రగ్రాహి విలోమ నీడలు చూడవచ్చు. ఆక్కడ దీనిని మీకు , ప్రత్యక్షంగా చూపేవాళ్ళు కొంత ఈనాం ఆశించవచ్చు.

ప్రధాన అలయాం చుట్టూ ఉన్న ఇతర చిన్న మందిరాలలో అతి బాహుళ్యమైన వాటిలో మోదటిది మహిషాసుర మర్ధిని రెండవది ఆదిశేషు.



ఆలయం నుండి తుంగభద్రనది ని చేరుకోవటానికి సాధారణంగా, భక్తులు లోపలి ఆవరణకు ఉత్తర భాగంలో ఉన్న ఒక పెద్ద ద్వారం ద్వారా నిష్క్రమిస్తారు. స్థానికంగా కనకగిరి గోపురాలు అని పిలవబడే ఈ వెల్లవేసిన తెల్లరంగు గోపురాన్ని, 1830 లో FW రాబిన్సన్, అప్పటి బెల్లారే జిల్లా కలెక్టర్ పునరుద్ధరించారు. (హంపికి ఉత్తరంగా 25 కిలోమీటర్ల దూరంలో విజయనగర రాజ్యానికి చెందిన కనకగిరి అనే పట్టణం ఉంది. ) రాతి నిర్మాణాలయిన ఈ గోపురపీఠము, ఇతర ప్రామాణికమైన అమరికలను బట్టి 15 వ శతాబ్దం నాటి విజయనగర నిర్మాణమని రూఢీగా చెప్పవచ్చు. ఆ దారిలో ఏర్పాటుచేసిన రెండు రాతి పలకలపై చెక్కినవి 12 మరియు 14 శతాబ్దాలకు చెందినవని.

## మన్మథ తటాకము

కనకగిరి గోపురం నేరుగా మన్మథ తటాకానికి  దారితీస్తుంది. ఇది ఒకప్పుడు విరూపాక్ష మందిర సముధాయాన్ని సందర్శించటానికి వచ్చేభక్తులకు ప్రధాన స్నానం స్థలం గా ఉండేది. ఇప్పుడు చుట్టుకొనియున్న మెట్లు కొంతవరకు శిధిలమై భక్తుల తాకిడి కొంత సద్దుమణిగింది. కొండమీద వరసగా చేర్చినట్లుండే చిన్నచిన్న మందిరాలు నది పశ్చిమ అంచును చూస్తూనట్లుగా లిచి ఉండి , వచ్చేభక్తులను నదిపైపుకు నడిపిస్తాయి. వీటిలో మునుముందటి, చెక్కుచెదరని నిర్మాణం దుర్గాదేవి మందిరం ఒకటి. దీనిని మాత్రమే ఇసుకరాతితో నిర్మించారు. గోడ నుండి ముందుకు పొడుచుకొని వచ్చే దీర్ఘచతురస్రాకారంలో ఉండే స్తంభాలు, గోపురం కూచిగాఉండి శిఖరాగ్రం పై కూట ( చదరపు గోపురం ) పైకప్పు పొదగబడినట్లుండే నిర్మాణాలు, 9 వ శతాబ్దంలో ప్రస్తుత కర్నాటక భూభాగంపై, రాష్ట్రకూట శైలి కి చెందినవి. విరూపాక్ష మందిరం కూడా అదే విధమైన ఆకృతిని కలిగిఉండి, అదే కాలానికి చెందినది అయినప్పటికీ , తర్వాత జరిగిన పెంపు కారణంగా ఆ శైలి



మరుగునపడి ఇప్పుడు కనిపెట్టలేము.

దుర్గాదేవి మందిరం ముందు వాకిలి రాతి స్తంభాల అదరువుతో పైకప్పు పలకలు ఏటవాలుగా నిర్మించారు. అదనంగా ఇక్కడ ఏర్పరచిన రాతి పలకపై చెక్కినది మాత్రం 1199 వ సంవత్సరాన్ని సూచిస్తుంది. ఇది నమోదుచేసిన నాటికి హంపిలో పంపా విరూపాక్షారాధన ప్రారంభం కాలేదు.





సమీపంలో పరిమాణాత్మకంగా మలచిన సింహంతో పోరాడుతున్న యోధుని శిల్పం కూడా విజయనగర పూర్వ కాలానికి చెందిన 13 వ శతాబ్దపు హొయసల అవశేషమే. అయితే, ఇప్పుడు పూజాధులందుకుంటున్న బహుళాయుధ దుర్గాదేవి విగ్రహం మాత్రం తరువాతికాలంలో ప్రతిష్ఠించినదే. ఈ భయంకరమైన దుర్గ దేవత ని మహిషాసుర మర్ధిని అని కూడా అంటారు. ఆమె కుడి చేతిలో ఒక చక్రాయుధం , బాణం, కత్తి మరియు ఒక త్రిశూలాన్ని పడిపోయిన రాక్షసుడ్ని నొక్కి ఉంచినట్లుగా,ఎడమ చేతిలో శంఖం , విల్లు మరియు ఒక డాలు పట్టుకుని ; నాలుగో ఎడమ చేతితో దున్న రూపంలోఉన్న రాక్షసుడి నాలుకలు లాగుతున్నట్లుగా, ఆమె ఎడమ కాలుతో రాక్షసుడ్ని భూమిలోకి నొక్కుతున్నట్లు చెక్కారు. దుర్గదేవి ఎక్కికుర్చొనే వాహనం అయిన సింహం దగ్గరలోనే ఉంది.



ఇతర గుడి సముదాయం 13 వ మరియు 14 వ శతాబ్దాలకు చెందినదైనప్పటికీ, తక్కువ ఆసక్తి వలన ఎక్కువ ఉపయోగించటం లేదు.

### హిమకూట పర్వతం

హంపి పర్యటన , విరూపాక్ష దేవాలయ సముదాయం ప్రధాన గోపుర ద్వారం నుంచి బయటికి వచ్చిన వెంటనే కుడి వైపుకు మలుపు తిరిగి హిమకూట (దక్షణం వైపుకు)కొండ చేరుకొని ,మెట్ల మార్గం అనుసరించటం ద్వారా కొనసాగుతుంది ఈ కొండ మీద ఆలయాల సమూహం హంపి లోని అందమైన చూడదగిన ప్రదేశాలలో ఒకటి. ఇక్కడఉన్న దేవాలయాలు జైన్ సంప్రదాయాన్ని పోలిఉండటం వలన , అందరూ వాటిని దూరంనుంచి చూసి , జైన దేవాలయాలని పొరబడుతుంటారు. ఒకప్పుడు సుల్తాను సైన్యం కూడా అలా పొరపాటు పడటం, మంచిదే అయ్యింది. నిజానికి వీటిలో చాలా శివ ఆరాధన కోసం నిర్మించినవే. ఈ కొండ ఉత్తర భాగమున నిర్మించిన పలు ఆలయాలు త్రికూటాచల శైలిలో ఉన్నాయి. అంటే, మూడు మందిరాలుగా ఉండి, ముఖ్య మందిరానికి కుడిఎడమలుగా చిన్న మందిరాల నిర్మాణం జరుగుతుంది. ముఖ్య మందిరము పడసాల కు లంబంగా ఉండి దేవాలయాలు బయటి గోడలు సాధారణంగా పూలతీగలు వేలాడుతున్నట్లు చెక్కి ఉంటాయి. అలంకరించిన పూలదండలా , దాదాపు , మూడు డజన్ల కంటే ఎక్కువ ఆలయ సముదాయాలు ఈ కొండపైన ఉన్నాయి.

ఈ ఏటవాలు కొండపై ఉన్న మూల విరూపాక్ష దేవాలయం చాలా ప్రాచీనమైనది. దీని పేరుకు తగినట్లు, ఇది విజయనగర కాలానికంటే ఎంతో ముందుగా నిర్మించింది.



మూల విరూపాక్ష దేవాలయం

ఈ కొండ పైన విజయనగర కాలానికి ముందు నిర్మించిన అనేక దేవాలయాలను చూడవచ్చు. మూల విరూపాక్ష దేవాలయం ,ఈ హిమకూట కొండకు ఉత్తరం వైపుగాఉండి, విరూపాక్ష దేవాలయాన్ని చూస్తున్నట్లుగా ఉంది. తెల్లరంగు వేసిన గుండ్రని స్తంభాలు విజయనగర పూర్వ కాలానికి చెందిన నిర్మాణం గా గుర్తించవచ్చు. ఇప్పుడు చూస్తున్న నిర్మాణం , పాక్షికంగా శిధిలావస్థలోఉన్న దానిని పురావస్తు శాఖ పునరుద్ధరించింది.

వెంటనే కుడి (పశ్చిమ )వైపున 15 వ శతాబ్దపు ఒక సాధారణ గోపుర ప్రవేశాన్ని చూడవచ్చు. అక్కడ కొండపైన ఉన్న చిన్నచిన్న మందిరాలను చేరుకొని,ఈ కొండను చుట్టుముట్టి నట్లుండే కోట బురుజులను గమనించవచ్చు. హంపి లో పరిరక్షించిన నిర్మాణాలకి , ఈ కొండ మీది మంటపాలు , మందిరాలు ఉత్తమ ఉదాహరణలు .వీటిలో కొన్ని విజయనగర కాలం ముందస్తు నిర్మాణాలు కాగా , మరికొన్ని విజయనగర ప్రారంభ కాలంలోని నిర్మాణాలు . ఇవి, విరూపాక్షాలయం నుండి ఎత్తుగా, రాతి మేట వేసినట్లుండే ఏటవాలు కొండ మీద విస్మయాన్ని కలిగిస్తూ, క్రమముగా వుంచబడ్డట్లు ఉండే అమరికైన నిర్మాణాలు. నిజానికి , మొదట ఈ నిర్మాణాలన్ని విరూపాక్ష మందిరానికే అనుసంధానించి ఉండేవి. కృష్ణదేవరాయలు 16 వ శతాబ్దం ప్రారంభంలో విరూపాక్ష మందిరాన్ని





విస్తరించి ఒక విశాలమైన ఆలయ సముదాయంగా తీర్చిదిద్దారు. ఆ క్రమములో ఈ దారి మూసివేయబడి నప్పటికీ, గవిని తోరణముల రెండంతస్తుల మంటపం మాత్రం ఇప్పటికీ నిలిచి ఉన్నాయి. తుంగభద్రనది నుండి మన్మధ కొలనుకూ, అక్కడనుంచి విరూపాక్ష మందిరానికీ , పైకి యెక్కుతూ వరుస మంటపాల ముఖద్వారాలు నుంచి కొండ శిఖరం చేరుకోవచ్చు. అద్భుతమైన , విశాలమైన తుంగభద్ర లోయని ఈ కొండ శిఖరాగ్రాం నుంచి వీక్షించటం మరపురాని అనుభవం.



ఈ హిమకూటం పై ఉన్న మండపాలు 13 వ మరియు 14 వ శతాబ్దాల దక్షిణ భారతదేశపు విలక్షణ నిర్మాణశైలిని కనిగిఉంటాయి . ఒకటిరెండు మందిరాలకునలుచదరపు ద్వారమంటపాలు కూడాఉన్నాయి. ప్రతి పెద్ద ఆలయాంలో, మూడు అనలంకృత మందిరాలు ఉండి గోడలపై మాత్రం సరసమైన పనితనంతో , కిరీటధారణ వంటి నమూనాలతో పైకప్పుల్నీ అమర్చారు.పైన ఉదాహరించిన వాటిలో ఉత్తర ముఖంగా ఉన్న రెండు గుళ్లలో ఒక గుడిలోని మంటప స్తంభానికి ఉన్న శాసనాలకు చారిత్రక ప్రాధాన్యత కలదు. 14 వ శతాబ్దం ప్రారంభలో హంపి పరిసరప్రాంతాలని పరిపాలించిన కంపల రాజు



అతని తల్లిదండ్రులు మరియు మరొక సమీప బందువు స్మారకార్థం ఈ గుడిని నిర్మించినట్లు ఈ శాసనం ద్వారా తెలుస్తుంది. కొండ మీద ఉన్న అన్ని దేవాలయాల వలె, కంపల రాజు నిర్మించిన ఆలయగర్భగుడిలోను సాధారణ శివలింగాలే ప్రతిష్ఠించారు. ఈ ఆలయాల నిర్మాణం కదంబ శిల్పరీతి లో జరిగింది. ఒక

స్తూపిక ,అంటే, గుడిలో మూల విగ్రహము ఉండెడి చోటికి మీఁద విమానమువలె ఎత్తుగాకట్టిన కట్టడము ఉంటంది. సాధారణంగా గుడి విమాన నిర్మాణం నాలుగువైపులా సమాన కొలతలతో



చదరముగా ఉండి , పిరమిడ్ ఆకారంలో ఎత్తుగా ఉంటుంది. శిఖరాన్ని కదంబ శిఖరం అని పిలుస్తారు.

సమీపంలోనే తూర్పు ముఖంగా ఉన్న మూడు మంటపాల దేవాలయం , గోడలలోపలినుంచి బయటకు పొడుచుకు వచ్చిన స్తంభాలతో, పై అంతస్తుల కప్పులు చదరం నుండి శిఖరం (కూట) లా మార్పుచెందే పొదగబడిన గోపురాలు సాధారణ రాష్ట్రకూట పద్ధతిలో ఉన్నప్పటికీ అవి 14 వ శతాబ్దం ప్రారంభంలో నిర్మించినవే. అలాగే ఈ కొండమీద మిగిలిన చాలా శివ మందిరాలు , గుళ్లు , విజయనగర రాజుల జ్ఞాపకార్థం నిర్మించారేమో తెలియలేదు, కానీ, విజయనగర రాజులు వారి తక్షణ పూర్వీకుల తో , కంపల రాజు లాగా, తాము ను జోడించుటకు చేసిన ప్రయత్నంగా చెప్పవచ్చు.



## ఏకశిల వినాయకుళ్ళు



కోట ప్రహరి ప్రాకారములతో శక్తివంతమైన హిమకూట కొండ మార్గాన్ని నిలకడగా అనుసరించి , తోరణము ద్వారా, సందర్శకులు ఎట్టకేలకు నిష్క్రమించడంతోనే, చట్రంలో బందించినట్లుగా కనుచూపు మేర మాతంగ పర్వత ప్రదేశం నిండిఉంటుంది. ఈ తోరణానికి కింద, హంపి నుండి హొస్పేట్ కు , కమలాపురానికి వెళ్ళే రహదారి కూడలికి సమీపంలో, ఒక స్తంభాల మండపంలో ఏకశిలా వినాయక శిల్పం ఉంది. ఈ 2.4 మీటర్ల ఎత్తైన వినాయకుడిని ఆవాగింజ (శశివెకలు) వినాయకుడని పిలుస్తారు.

కొద్ది దూరంలో, ఈ వరుసకొండల శిఖరం పైభాగంలో హంపి వైపు చూస్తు ఉండే ఒక పెద్ద హర్మిక నాలుగువైపులా నాలుగు ద్వారాల తో నాలుగు దారుల్నీ నియంత్రించే



రాళ్లు పరిచిన భాట హంపి వైపు నడిపిస్తుంది. అప్పటి దారుల ఆనవాళ్ళు ఇప్పటికీ చూడవచ్చు .ఉత్తరాన కొన్ని మీటర్ల దూరంలో ఒక నిరాడంబరమైనప్పటికీ సొంపైన దేవాలయం కనిపిస్తుంది. ఆ మండపం అసాధారణమైన 24 సన్నని నిలువు స్తంభాలతో ముందరి బాగం తెరిపిగా ఉండి, అక్కడినుండి దృష్టిపాఋనంత దూరము హంపి అందాలను చూడొచ్చు.అక్కడేఉన్న పెద్ద బండరాయిని 4.5 మీటర్ల భారీ వినాయకుడు కూర్చున్నట్లుగా చెక్కి ఆ ఆలయాన్ని నిర్మించారు.

ఈ వినాయకుని తొండం క్రిందికి వంగి కుడిచేతిలోని అన్నపుముద్దని ముక్కుతో రాచుకొంటునట్లుగాను, భారీ పొట్ట ముందుకి పొడుచుకొని వచ్చినట్లుగాను చెక్కారు. ఈ ఏకశిలా విగ్రహం మినపగింజ (కడలేకలు) వినాయకుడు గా ప్రాచుర్యం పొందాడు.

## కృష్ణాలయ సముదాయము

ఇక్కడ వివరించిన పర్యటన, దక్షిణదిశలో కొనసాగి , కమలాపురం వైపు దారితీస్తుంది.ఇక్కడ ఈ కండ శఖరం నుంచే కృష్ణ దేవాలయ సముదాయ నైసర్గికస్వరూపాన్ని కన్నులపండుగగా దరశించవచ్చు. క్రిష్ణ దేవాలయ సముదాయము, హంపికి సుమారు 500 మీటర్ల దూరంలో కృష్ణపురానికి కేంద్రకమై ఉన్న మరొక పవిత్ర విడిది. ఈ గుడికి కూడా తూర్పున చాలా విస్తృతమైన బజార్ వీధి స్తంభావళి తో విస్తరించి ఉండటం విషేషం. కాని, ఈ వీధి ఆలయం కంటే తక్కువ స్థాయిలో ఉంది. ఈ వీధి లో కుప్పకూలిన మండపాలు, చెల్లాఛదురైన స్తంభాలను చాలావరకు ఇక్కడి చెరకు మరియు అరటితోటలు మింగివేసి తమలో కలుపుకున్నాయి. వీటిని దాటుకుంటూ వీధికి ఉత్తరంగా, ఒక కొండ వంపు క్రింద చుట్టూ స్తంభాలతో ఒక దీర్ఘచతురస్రాకారపు కళ్యాణి అని పిలవబడే కోనేరు,




దాని మద్యలో నీటిలో తేలియాడుతున్నట్లు ఉండే ఒక చవికె , ఎంతో మనోహరంగా ఉంటుంది.

ఘనమైన శిల్పాలతో ప్రవేశగోపురం ఆలయ రాజసాన్ని సాధికారంగా చెబుతున్నట్లు ఉంటుంది .ఈ గోపురంపై విష్ణుమూర్తి దశావతారాల, పురాణ ఇతిహాసా దృశ్య శిల్పాలని అమర్చారు.గోపుర గోడలపై ఇతిహాసా దృశ్యాలను మలచిన కొన్ని దేవాలయాలలో ఇది ఒకటి. 1513 లో, ఈ గుడి

సముదాయాన్ని, కృష్ణదేవరాయలు, వుత్కళ దేశ గజపతి రాజు పై విజయానికి చిహ్నంగా స్థాపించాడు .



ఆ సందర్భంలో, ప్రస్తుతం ఒరిస్సా రాష్ట్రంలో ఉన్న ఉదయగిరి కోట (వుత్కల్) నుండి లూఠీ చేసిన బాలకృష్ణుని రాతి విగ్రహాన్ని అందులో ప్రతిష్ఠించాడు. ( ఆలయం నుండి తొలగించబడిన ఈ విగ్రహాన్ని, ప్రస్తుతం చెన్నై లోని రాష్ట్ర ప్రభుత్వం సంగ్రహణాలయంలో చూడవచ్చు).

ప్రశస్తమైన చెక్కడాలకు, శృంగారమైన శిల్పకళకు కృష్ణ దేవాలయం ప్రసిద్ధమైంది. కృష్ణదేవరాయలు రసహృధయులు కాబట్టి, అతని కాలం లోని కట్టడాలన్ని సౌంధర్యంతో ఉట్టిపడుతుంటాయి.

గోపురం ఇప్పుడు చాలా శిధిలమైన ఉంది ,కానీ ఇటీవల పునరుద్ధరించిన దాని ముఖ మంటపము ఎత్తైన స్తంభాలతో



ఆకట్టుకుంటుంది .అసంపూర్ణంగా సంరక్షించబడిన ఇటుక నిర్మాణాలపైని దృశ్యాలు (పశ్చిమ ముఖం) ఒరిస్సా లో జరిగిన యుద్ధ విశేషాలను వివరిస్తాయి. ఇటీవల జరగిన మరమ్మతులో అసలు చిత్రాలపై కొంత పని చేసి సరళీకృతం చేశారు .గోపురం త్రోవ లోపల ద్వారబంధరాలపై అందమైన కన్యపడుచులు పెనవేసుకొనట్లున్న లతల్ని సతారంగా చేతులతో పట్టుకొన్నట్లు ,ఆసక్తికరమైన పేదరాశి పెద్దమ్మ కధల్లోని చంద్రునిలో దాగిఉన్న కుందేలు బొమ్మకు ఇరువైపులా నాగుపాములనూ శృంగార రసవత్తరంగా చెక్కారు.




ప్రధాన ఆలయం ముందు గోడలో అమర్చిన రాతి పలకపై కృష్ణదేవరాయల యొక్క సైనిక ఆక్రమణలు , శూరకృత్యాలు చేసిన దాన ధర్మాల వివరాలతో శాసనం ఏర్పాటుచేసారు. ఈ గుడిని త్వరగా పూర్తిచేయాలనే ఆతురుతలో ,కొన్ని నాణ్యతలేని శిల్పాల ఎర్పాటు చేసినట్లుగా అనిపిస్తుంది కాని , ఈ స్మారకనిర్మాణం ,16 వ శతాబ్దపు శిల్పకళకు ఒక విశిష్ట ఉదాహరణ. ఆలయ ప్రవేశంలో చేయి దన్నుకోసం ఎర్పాటు చేసిన చిన్న గోడ, స్తంభాలపై అద్భుతంగా యాలి శిల్పాలు అకట్టుకుంటాయి.

సమీపంలోనే ఉత్తరాన బయట ఉన్న చిన్న మండపాలను దేవేరులకోసం కేటాయించారు .ప్రాకారము పొడుగునా నిడుపుగా కట్టి వుండె మంటపము దక్షిణం వైపున ఒక త్రోవ వరకు సాగుతుంది ఈ .త్రోవ అంతకుముందుగా నిర్మించిన ఒక ప్రవేశద్వారం వంటి నందనానికి దారితీస్తుంది ,అయితే .తరువాత ఈ కట్టడాన్ని కలుపుతూ ఒక ఇటుక బురుజును నిర్మించి ఈ గుడి సముదాయన్ని విస్తరించారు . లోపలి ప్రహరీనుంచి బయటి ప్రహరీకి మద్య ప్రాంగణం లో ఆరు కలశములతో ఉన్న గోపుర శిఖరము లాంటి నిర్మాణం ఉంది .ఇది రాళ్ళతో నిర్మించి సున్నపు లేపనం తోకప్పబడి ఉంది. ఈ భవనం కు పైకప్పు కు మెట్లదారి ఉండటం కూడా చెప్పదగిన విశేషం

హంపికి వెళ్ళే ప్రధాన రహదారి ఈ ఆలయ ప్రాంగణం గుండా వెళుతుంది. ఆలయంముందు దారిలో, ఒక దీర్ఘచతురస్రాకారపు రాతి పాత్ర ఉంది. ఈ పాత్రను ఆలయ ఉత్సవాల కోసం ధాన్యాన్ని నిల్వ చేయడానికి ఉపయోగించి ఉండేవారు. ఇది ఏర్పాటుచేసిన స్థానం మరియు ఆకృతి , భక్తులు ఆహార దాన్యాన్ని అలయానికి విరాళంగా అందించటానికి అనువుగా ఉండటాన్ని సూచిస్తుంది

గుడిప్రాంగణం పరమట ద్వారం దగ్గర ఉన్న సన్నని త్రోవ ఒక పెద్ద దీర్ఘచతురస్రాకారపు భవనంవైపుకు నడిపిస్తుంది. ఇస్లామిక్ శైలి లో నిర్మించిన ఈ భవనం , బహుశా, దాన్యాగారం అయిఉంటుంది. దీనివెనకగా ఉన్న మెట్లు ఎక్కితే మంచి దృశ్యాలు వీక్షించవచ్చు.

## ఏకశిలా నరసింహస్వామి

కృష్ణ మందిర సముదాయం బయటి ప్రహరినుండి ,ప్రధాన రహదారి ఎక్కువ వెడల్పుతో మరొక మూడు ముఖాల సింహద్వారం లాంటి మంటపము వైపు కొనసాగుతుంది.సమీపంలోని ఒక



పాదచారుల దారి గుండా వెళితే నరసింహస్వామి ఏకశిలా విగ్రహం వస్తుంది .6.7 మీటర్లు ఎత్తైన ఈ భారీ విగ్రహాన్ని ,ఒక రాక్షసుడు 7,తలల నాగుపాము ముసుగు కింద యోగా భంగిమలో కూర్చున్న విష్ణుమూర్తి అవతారం , మనిషిమొండెం , సింహంతల రూపంతో నరసింహస్వామిగా మలచారు. దేవుడు పొడుచుకు వచ్చిన కళ్ళు మరియు కోరలు తో భయంకరమైన ముఖం కలిగి , సహచరిలక్ష్మిదేవి ఆనవాళ్ళు మాత్రమే మిగిలి అసలు రూపం అగుపించనప్పటికీ , అతను చిరునవ్వుతో , ప్రశాంతమయిన ఆనంద రసపట్టులో ఉన్నట్లుగాఉంది .ఈ విగ్రహం తల కాళ్ళు మరియు మోకాలు అన్ని పునరుద్ధరించినవే.



ఎప్పుడూ పూర్తికాని చిహ్నాలతో ఉన్న గోడలు ,ద్వారబంధరాలు, అతిపెద్ద చదరపు రచ్చచావడి ఈ ఏకశిలా విగ్రహం చుట్టూ ఉన్నాయిద్వారం వెలుపలగా ఉన్న . శిలాపలకంపై 1528 లో కృష్ణదేవరాయలు దీనిని ఏర్పాటు చేసినట్లుగా చెక్కిఉంది. నరసింహస్వామి పక్కనే ,బల్లబరుపు పలకలు కప్పిన పైకప్పుగల ఘనాకారపు గదిఉంది ధానిలో .వృత్తాకార పీఠము మీద నిలబడి , 3 మీటర్ల ఎత్తైన ఒక ఏకశిలా శివలింగము ఉంది.

## ఉద్దాన వీరభద్ర దేవాలయం & చాత్ర



దక్షిణదిశలో కమలాపురం వైపు నడుస్తున్న రహదారి, నీళ్ళు కట్టబడ్డ సారవంతమైన పంటపొలలోనూ, కొండలనడిమి పల్లపు భూబాగంపైనా కలియ దిరుగుతూ ఒక పెద్ద మలుపు వద్ద ఉన్న ఉద్దాన వీరభద్ర దేవాలయం ఆగుతుంది. ఈ మలుపుకు ముందుగా 16 వ శతాబ్దం వైష్ణవ దేవాలయం ఉంది. ఇది పూర్తిగా పాడుబడినప్పటికీ, సరసముగా నిర్మించిన ఒక వరండా , దారిలోకి చూస్తూఉన్న యాళీ స్తంభాలు ముందుగా అటే నడిపిస్తాయి. సమీపంలోని మందిరము శిధిలమై , దైవపీఠముండు స్థలము ఖాళీ గా ఉంది.దగ్గర లోని మోటుశిలపై ఒక చేతిలో అన్నపుముద్ద ఇంకొక చేతిలో తెడ్డుగరిటె పట్టుకొని, ఛాముండేశ్వరి గా పూజలందుకునే కాళిమాతను చెక్కారు.

రహదారికి ఆవలివైపున ఉన్న ఉద్దాన వీరభద్ర ఆలయానికి యాత్రికులు సమూహాలుగా వచ్చి, క్రమం తప్పకుండా సందర్శిస్తారు. ఇది స్థానిక వివాహాలకు కూడా ఒక ప్రసిద్ధమైన వేదిక. శిల్పకళాపరంగా తక్కువ ప్రమాణాలు కలిగిఉన్నప్పటికీ, ఇక్కడ శివుడు, రౌద్రమైన యోధుని రూపంలో విల్లు , బాణం, కత్తి మరియు డాలు పట్టుకొని మనసుకు తగిలేలా 3.6 మీటర్ల ఎత్తు గా ఉంటాడు.ఒక చిన్న దక్షప్రజాపతి విగ్రహాన్ని కూడా పక్కనే

చూడవచ్చు. హంపిలోనే ఎత్తైన మాతంగ కొండ శిఖరం పైఉన్న ఈ వీరభద్రుని గుడికి సంబందించి ఒక ప్రాచీనకథ ప్రచారంలో ఉంది. దక్షుని కుమార్తె సతి , అతని అనుమతి లేకుండా శంకరుణ్ణి పెండ్లాడడం, తరువాత, దక్షుడు యాగంచేస్తూ సతీశంకరుల్ని పిలవక పోవడం, పిలవని పేరంటానికి వెళ్ళిన సతిని దక్షుడు అవమానించడం, పదుగురిలో అవమానాన్ని తట్టుకోలేక సతి అగ్నికి ఆహుతి అవడం, ఈ విషయం తెలుసుకొని శంకరుడు జటాజూటం నుంచి ఒక పాయను పీకి భూమిపై విసరడం, దాని నుంచి ఉద్భవించిన వీరభద్రుడు, కాళికాదేవి దక్షుని యాగం దగ్గర భీభత్సాన్ని సృష్టించి తరువాత అతనిని సంహరించడం, దేవతలంతా శంకరుణ్ణి ప్రాధేయపడినప్పుడు దక్షుణ్ణి మేకతలను ఇచ్చి బతికించడం, తరువాతి జన్మలో సతీదేవి పంపాదేవిగా అవతరించి శవుడ్ని (విరూపాక్షుణ్ణి) వివాహమాడటమే ఆ కథ. అందుకే, సతీసహగమనానికి సంబంధించిన ఆనవాళ్ళు శిలారూపంలో కనిపిస్తున్నాయి

వాస్తవానికి, ఈ ఆలయం రహదారి ప్రక్కనేఉన్న బహిరంగ సింహద్వారము లాంటి కట్టడమే కాని, విజయనగర కాలం తరువాత, ప్రస్తుత దేవాలయంగా నిర్మించడం జరిగింది. ప్రవేశ ద్వారం ముందు సతి సంప్రధాయాన్ని సూచించే ఆసక్తికరమైన రాయిని చూడవచ్చు. దీనిపై , ఒక మరణించిన వ్యక్తి, తన ముగ్గురు భార్యలతో కలసి ఉన్నట్లుగా చెక్కారు. బహుశా, ఇతనే , ప్రక్కనే ఉన్న శిలాశాసనం లో పేర్కొన్న విధంగా, 1545 లో వైష్ణవ ఆలయాన్ని మరియు వీరభద్రుని విగ్రహాన్ని స్తాపించిన సైనికాధికారి అయాఉండవచ్చు.



ఉద్దాన వీరభద్ర దేవాలయం చుట్టూ విస్తారమైన స్తంభావళి తోపాటు రెండు ఎత్తైన వసారాలతో ఉన్న నిర్మాణం బహుశా , దాన్యాగారం ,ఉందికానీ, ఈ పంటపొలాలలో మరుగునపడుతోంది.

## అష్టభుజ దోన మరియు భోజనశాల

జలధారాంతర కేళికానిలయ మష్టాస్యంబు తత్క్రీడలో
పల స్వేచ్ఛావరణీయ లూగుదురు శుంభద్వ్యోమగంగాసరి
త్కల హంసీమృదు రావగీతముల నాకాంక్షించుచున్ రాచవా
రలు చేటీజన హాస్యవాగామృతధారామోహితాత్మవధుల్



దక్షిణదిశలో కమలాపురం వైపు ప్రయాణం కొనసాగిస్తూంటే , ధ్వంసము చేసినటువంటి ప్రవేశద్వారం గుండా పట్టణపు ప్రధాన కేంద్రానికి చేరి ,విలక్షణంగా సృష్టించబడిన రాళ్ల మిట్టమీదికి ఎక్కుతారు. దీనిని, అక్కాచెల్లెళ్ళ గుట్ట అని పిలుస్తారు. ఎడమవైపు(తూర్పు కు)కు తిరగకుండా అదేదారిలో



కొనసాగితే ఒక చదునుచేయని భాట రాజప్రాసాధంవైపు నడిపిస్తుంది. సందర్శకులు ఒకక్షణం ఆగి, ఎడమ (ఉత్తరం) కి తిరిగితే, అన్నివైపులా తోరణాలు ఏర్పాటుచేసిన ఒక గోపురంలాంటి నిర్మాణం, దానిలో అష్టభుజ దోన కనిపిస్తుంది. సమీపంలో పగిలిపోయిన టెర్రకోట నీటిగొట్టాలు , ఒకప్పుడు దోనకు నీటిని సరఫరా చేసినవి ఇంకొకవైపు (దక్షణం) పడగొట్టిన ఆనవాళ్ళు , ఇంకొంచం దక్షణంగా ఒక భోజనశాల కనిపిస్తాయి. ఈ నీటి కాలువకు ఇరువైపులా తినుభండారలను వడ్డించడానికి వాడే వృత్తాకార భోజనపళ్ళేం లాంటివి చెక్కి , ఆ ప్రాంతం ఒక బహిరంగ వనభోజన స్థావరంగా కనిపిస్తుంది.ఇది హంపిలోనే ఒక ప్రత్యేక ఆకర్షణ. ధీనిని అందరూ కలసి ఎదురెదురుగా కూర్చొని



భోజనం చేయడానికి అనువుగా రెండు వరుసల్లో శాశ్వత భోజనపళ్ళేలను డెబ్బయిఐదు అడుగుల పొడవున ఎర్పాటు చేసారు. కూర , అన్నము మొదలగు అహారపదార్థాలు వడ్డించటానికి వాలుగా పెద్ద మరియు చిన్న గంటలను రాతి పైనే చెక్కారు. అరటిఆకుల్ని , చిన్నచిన్న పాత్రల ఆకారం లోను రాతిపై చెక్కడం చూస్తే అశ్చర్యం కలుగుతుంది. మూడు అడుగుల వెడల్పు రెండు అడుగుల లోతు ఉన్న ఒక కాలువ ఈ రెండు వరసల్నీ వేరు చేస్తుంది. ఈ కాలువ వడ్డించడానికి, అలాగే శుభ్రం చేయడానికి ఉపయుక్తంగా ఉంటుంది.వొడిగాఉన్నప్పుడు కాలువలో నడుస్తు వడ్డుంచేవారు.



తినడం అయిన తరువాత , కాలువలో నీటిని వదిలి శుభ్రం చేయడానికి వాడేవారు. కాలువలు మరియు గురుత్వాకర్షణ ద్వారా అత్యంత తెలివైన నీటి పంపిణీ వ్యవస్థ హంపిలో ఉండేది. భోజనశాలకు దగ్గరలోనే ఉన్న అష్టభుజ దొన, పీడనాన్ని ఆరు టెర్రకోట నీటిగొట్టాల ద్వారా నియంత్రిస్తుండవచ్చు.సమీపంలోని తుంగభద్రా నది సమృద్ధిగా నీరు సరఫరా చేసిఉంటుంది.



ఈదారి ఇక్కడనుంచి రాణుల స్నానవాటిక కూ తరువాత కమలాపురం గ్రామానికి వెళుతుంది. కానీ మనం అంతకు ముందు చూచిన చదునుచేయని దారిగుండా రాజప్రాసాదంపైపు నడుద్దాం.

## భూగర్భ దేవాలయం



రాజ ప్రాసాదపు పర్యటనను భూగర్భ దేవాలయం నుంచి ప్రారంబిద్దాం. ఒకప్పుడు, ఈ ఆలయం సగం భూమిలోపల ఉండటంవలన దీనిని భూగర్భ దేవాలయం అని పిలిచేవారు , కాని ఇది ఇప్పుడు తవ్వకాలవల్ల పూర్తిగా బహిర్గతమయ్యింది. భూమి లోపలి గుడి కాబట్టి, అంతర్గతంగా కొంతవరకు నిరాడంబరంగా ఉంటుంది. సాదారణంగా ఈ గుడి చుట్టుముట్టి ఉన్న పొలాలనుంచి వచ్చిన వరదనీటితో పాక్షికంగా మునిగిఉంటుంది కనుక, అప్పుడు సందర్శకులు చీకటి చిత్తడి లో కాళ్ళీడ్చుకుంటూ నడవక తప్పదు. హిమకూట కొండ మీది 14వ శతాబ్దపు పిరమిడ్ రాతి గోపుర నిర్మాణాలని ప్రతిబింబంచే కట్టడాలు మనల్ని వాస్తు పద్మవ్యూహం నుంచి బయటికి రానివ్వవు. గర్భాలయం లో ప్రస్తుతం ఏ విగ్రహం లేదు కానీ మండపము బయట ఏర్పాటు చేసిన శిలాశాసనం ప్రకారం మొదట ఇక్కడ విరుపాక్షుని ప్రతిష్టించినట్లు తెలుస్తుంది. ఈ గుడి అనేక రాజ భవనాలకు ఉన్న సామీప్యతను బట్టి దీనిని రాజకుటుంభీకులు ఉపయోగించి ఉండవచ్చు. ఈ గుడి



సముదాయాన్ని తూర్పువైపు నుండి 15వ శతాబ్దపు ప్రాధమిక గోపురం ద్వారా ప్రవేశిస్తాం. ఈ ఇటుక వాడని గోపుర నిర్మాణశైలి హిమకూట కొండ పైన ఉన్న గోపురాల్ని గుర్తుకు తెస్తుంది. తరువాతి కాలంలో అదనంగా ఏర్పాటు చేసినట్లుండే ఈ గోపురం నిర్మాణం ఎప్పటికీ పూర్తికాలేదు. ప్రధాల ఆలయం చుట్టూ ఒక నీటి కాలువ వ్యవస్థను కూడా చూడవచ్చు. ఇక్కడ కళ్యాణమండపం చూడముచ్చటైన నిర్మాణం.

### రాజమందిరము

కొద్ది దూరంలో , బాటకు ఆవలివైపు, తవ్వకాలలో బయటపడిన రాజభవన అవశేషాలను , ఇటుకరాయి మొదలగు వాటితో తాపీపని చేసి నిర్మించిన పునాధులను, సున్నము మొదలగు వాటితో వేసిన గచ్చు, రాళ్ళు మొదలగు వాటితో నిర్మించిన గోడల క్రింది బాగాలు చూడవచ్చు. భవనం నిలకడకోసం వాడిఉంటారనుకునే చెక్క స్తంభాలు , వాటితోపాటు, అలంకరణ కోసం చేసిన అలంకరణలు, చెక్కదూలాలు, లోకప్పు , పైకప్పు అన్నీ కాలగమనంలో అదృశ్యమైయ్యాయి. భవనం అడుగు పీఠం అంచలంచలుగా



స్థాయి పెరుగుతూ నడుమలో U ఆకారం లో నిర్మించారు. ఆస్థానమందిరము మద్యలోఉండి చూట్టూ ఆస్థాన అధికారులకొరకు నిర్మాణాలను ఎర్పరచినట్లుగా ఉంది. కొంత ఉత్తరంగా జరిపిన తవ్వకాలలో బయటపడిన రాజ భవనాలు కూడా సరిగ్గా ఇదే నమూనా పునరావృత్తం అయ్యింది. సమీపంలోని ఒక రాయిపైనుండి చూచినట్లయితే, దాదాపు 15 ఇలాంటి నివాస భవనాల మూలాలు దగ్గర దగ్గరగా కలిసిఉన్నట్లుగా కనిపిస్తాయి. వీటిని కలుపుతూ ఇరుకైన దారులు చూడవచ్చు. గుంపుగా ఉన్న వీటి నిర్మాణంలో సమగ్ర ప్రణాళిక ఉన్నట్లుగా కనిపించదు. పురాతత్వ శాస్త్రజ్ఞులచే , ఇది రాజభవనము అని ముద్ర పడినప్పటికీ , ఇక్కడ ఎవరు ఎప్పుడు నివసించారో తెలిపే చారిత్రక ఆదారాలు మాత్రం లభ్యంకాలేదు. అయినప్పటికీ, అక్కడ నిర్మించిన నీటికాలువలూ, వ్యాయామశాల, అలాగే లభించిన చైనా పింగాణి, సందర్భోచితంగా దరించే బంగారు ఆభరాణాలు, నిజానికి ఇక్కడ నివాసమున్నది మాత్రం విజయనగర ఆస్థానినికి చెందినవారే అని సుచిస్తున్నాయి. నేలను అంటుకొని , విరిగి ఛిద్రమైన నాట్యగత్తేల బొమ్మలు, మెట్లకు ఇరువైపులా ఎర్పరచిన యాళీ

చిత్రాలతో శిల్పీకరించిన చిన్న గోడలు తప్ప మిక్కిలి నెలవుతో చేయఃబడిన ఘనమైన వాస్తుకళా సౌందర్యం అంతా మాసిపోయింది. విజయనగరం అప్పుడు శిలలను శిల్పాలు గా మలచితే, ఆ శిల్పాలే ఇప్పుడు శిలలుగా ~~మారాయి~~ మార్చారు.



ఈ నివాస భవనశిధిలాలు ఆ లోయ ప్రాంతం అంతా విస్తరించి దూరంగాఉన్న చిన్నకొండల వరకు వ్యాపించి ఉన్నాయి. వీటి నిర్మాణం ఎంతో సరళంగా ఉండటాన్ని గమనించవచ్చు. ఈ నివాస భవనాలు చాలావరకు దీర్ఘచతురస్రాకారంలో ఉండి, ప్రహరీగోడలతో వేరు చేయబడి ఉన్నాయి. కొన్ని ఇల్లు గుఙ్జం లాయం తో జతచేసి ఉన్నాయి.కొన్న ఉల్లు పద్దవిగా ఉండి, చట్టా అంచలంచల పెరుగుదలతొ ఉన్నయి. బహుశా, ఇవి మంత్రులు, సేనాపతుల కోసం కావచ్చు.



త్రోవకి తిరిగివచ్చిన సంద్శకులు దక్షణంగా ప్రహరీగోడల మూలగా ఎత్తులో నిర్మించిన ఒక గమ్మటం ఆకారం లోఉన్న నందనాన్ని చూస్తారు. ఈ నందనము తామర రేకులను పోలిన వంపు గవాక్షాలు ఉన్నాయి. ధారికి ఉత్తరంగా ఉన్న రాళ్ల గుట్టల దగ్గర, వృత్తాకార, దీర్ఘచతురస్రాకార ధాన్యాగారాలు బయటపడ్డాయి.

ఇక్కడ T కూడలి నుండి ఎడమచేతి వైపుకు తిరిగితే జెనానా ఆవరణము.

### జెనానా ఆవరణము

ఎత్తైన ప్రహరీగోడలతో ఉన్న ఈ ప్రాంగణాన్ని జెనానా ఆవరణ అని సాధారణంగా అంటారు. ఈ ప్రాంగణానికి ఈ పేరు కొంత తప్పుదోవ పట్టిస్తుంది. ఈ పేరు విజయనగర కొలువులోని మహిళలు ఇక్కడ నివసించటాన్ని సూచిస్తుంది. కాని , ఏనుగు లాయం మరియు కవాతు మైదానం సమీపంలోనే ఉన్న ఈ ప్రాంగణంలో రాణివాసం ఉండే అనకాశం చాలా తక్కువ. చాలా వరకు ఇక్కడ విజయనగర రాజు లేక అతని సేనాధిపతులు నివసించి ఉండవచ్చు. సూమారు చతురస్రాకారంలో ఉన్న ఈ ఆవరణం ప్రహరీ నాణ్యమైన సన్నని రాతిబండలను చేర్చి, అమర్చి , పైన అర్ధచంద్రాకారంగా సున్నపు పోత పోసి నిర్మించారు. పశ్చిమం నుండి తూర్పుకు 200 మీటర్లు విస్తరించి ఉన్న ఈ ఆవరణ లో



అనేక నిర్మాణాలు వివిద ఆకృతులతో నిండిఉంది. పైకప్పు వంపుగా ఉండి దీర్ఘచతురస్రాకారంలో నిర్మించిన భవంతిలో, ఇప్పుడు పురావస్తు శాఖ వాళ్ళు ధుఖాణం తెరిచారు. ఎలాంటి అచ్చాదనా లేకుండా , ధారాళముగా గాలి ప్రసరింపఃజేయటానికి వీలుగా చిన్నచిన్న రంధ్రాలతో ఉన్న గోడలని బట్టి ఆయుధగారమో, బొక్కసమో లేక కొలువుకూటంలోని నాయకులు చమటలు పట్టేలా శ్రమించడానికై వ్యాయామశాలనో అయిఉండవచ్చు. చిక్కగా సరంధ్రీకరించిన పిట్టగోడల వంపులు, ఇంటివాసాల చివరలు పాము పడిగ విప్పినట్లు గా ఎర్పరచిన తాఫిపనితనము చూసితీరవలసిందే. తరువాత తవ్వకాలలో బయటపడిన రెండు భవనాల పీఠాలు ఉన్నాయి. అత్యంత అందంగా అలంకరించబడిన మూడు అంచల అడుగుమట్టము, ఆ రాయి పై పడవలో విహారంను చెక్కిన వుబుకువాటు పనితనము చూడముచ్చటైనది.

రాజప్రాసాదంలో బాగా సంరక్షించిన ముఖ్యమైన వాటిలో ప్రబలమై యుండే పద్మారామం (లోటస్ మహల్) ఒకటి. ఈ భవనానికి చిత్రవిచిత్రమైన పేరు ఉన్నప్పటికీ, 1799 నాటి రేఖాచిత్రపటం లో సూచించిన ప్రకారం, ఇది సభాభవనమే అయిఉంటుంది. కాని కొంతమంది పురావస్తు శాస్త్రవేత్తల ప్రకారం, జనానా ఆవరణలోని రాజకుటుంబ మహిళలు సహవాసేచ్ఛతో ఒకరినొకరు కలసే స్థలం కావచ్చు.చిత్రాంగిని మహల్ మరియు కమల్ మహల్ అని కూడా పిలువబడే ఈ లోటస్ మహల్ , హంపిలోని లౌకిక లేక మతేతర నిర్మాణ వర్గానికి చెందినది. ఈ నగరం ముట్టడి తరువాత జరిగిన



విధ్వంసాలనుండి చెక్కుచెదరక మిగిలిన నిర్మాణాలలో ఇది ఒకటి. హంపిలోని ఇతర ప్రధాన నిర్మాణాల వలె కాకుండా, దీనిని సున్నపు గచ్చు మరియు ఇటుకల కూర్పుతో నిర్మించారు.

నలుఛదరపు ఛతుర్స్రాకార మంటపనిర్మాణ ప్రణాళిక ను పోలిఉండే ఈభవనం ఇరువైపులా వొకటికొకటి వొంకముగా వుండి, ముందుకు పొడుచుకొని వచ్చినట్లుగా నిర్మించారు. మూసపోసినట్లుగా మలచిన రాతి అడుగు పీఠముపై ఈభవనాన్ని పెంచి అందంగా తీర్చిదిద్దారు.





పక్షిరెక్కల ఆకారంలో నిర్మించిన గవాక్షాల నీడపట్టుకై రెండువంపులతో ముంజూరునూ, వీటన్నిటిపైన గుంపుగాచేర్చిన పిరేమిడ్డు ఆకారముగా వుండే తొమ్మిది గోపురాలు, ఆలయ నిర్మాణ వాస్తుసాంప్రధాయం నుండి వ్యుత్పన్నమైనవే. అందుకు విరుద్ధంగా , నడవలో విలువంపు ఆకారంలో నిర్మించి సున్నంతో పోతపోసి అలంకరించిన ప్రవేశమార్గాలు, లోతట్టులో ఎర్పరచిన గుమ్మటముల వంటి, విలువంపైన ఆకార నిర్మాణాలు మాత్రం సుల్తానుల శైలిని తేటతెల్లం చేస్తుంన్నాయి. ఈ వేరువేరు మూలాల్ని చక్కగా కలపటం ద్వారా నవప్రవర్తకమైన , రమనీయమైన మిశ్రమ ఆకృతులను ఉత్కృష్టరీతి లో సృష్టించడం విజయనగరం ప్రత్యేకత. ఈ భవనానికి అనుకొని మోటతనముగా నిర్మించిన మిద్దెపడి గట్లు నుంచి ఎత్తుగా వున్న పైఅంతస్తు , దానికి ఉద్దేశింపబడిన ఉపయోగాన్ని స్ఫుటంగా విశదపరుస్తుంది. ఇలాగే, మిశ్రమ విదానంలో నిర్మించిన పహరావాడు నిలిచే బురుజుల్ని జనానా ఆవరణం నైరుతిమూల మరియు ఉత్తరం గోడ నడిభాగములోనూ చూడవచ్చు. ఇక్కడ కూడా గుడి నిర్మాణానికి సంబందించిన ముంజూరు, గోపురాలతోనూ, సుల్తాను శైలికి చెందిన దిబ్బ ఆకారంలోఉండే లోకప్పు , మొనదీరిన తోరణాలతోనూ మిశ్రమ శైలిని వినియోగించారు.ఈ ఆవరణకు పశ్చిమోత్తరదిక్కులోని పహరా బురుజు మాత్రం పాక్షికంగా శిధిలం అయ్యింది. ఈ ఆవరణలోని ఇతర నిర్మానాలు అయిన నీటిని నిల్వచేయడానికై ఎర్పరచిన లోతైన తొట్టి, ధీర్ఘచతురస్రాకార ధాన్యాగారము, పునాధులుగా మిగిలిన గోడలు కూడా ఇలాంటి అంతర్గత నిర్మాణాకృతులను కలిగిఉన్నవే అయిఉండవచ్చు.

## ఏనుగు లాయం మరియు దగ్గరలోని ఇతర నిర్మాణాలు

జనానా ఆవరణ తూర్పు గోడకు ఉన్నఒక నిరాడంబరమైన ప్రవేశం ద్వారా ఒక విశాలమైన కూడలి, బహుశా, సైనిక, జంతు కవాతు ప్రదర్శన స్థలం కావచ్చు.ఇది , తూర్పునఉన్న ఏనుగు లాయం ను పైనుంచి చూస్తున్నట్లుగా ఉంటుంది.



రాజప్రాసాధంలోనే అత్యంత గంభీరమైన నిర్మాణం, ఏనుగు లాయం. ఈ లాయం పొడవైన వరుసలో 11 గదులతో ఉండి, ఒకొక్కగదిలో రెండు ఏనుగులను ఉంచుటకు వీలుగా ఉంది. ఒకటి విడిచి ఒకటిగానున్న గుమ్మటములు మరియు ప్రవేశ ద్వారములకు ప్రక్కనే ఉన్న 12 వంపు కట్టడాలు, ఒకొక్క వంపు కట్టడంపై సుష్ఠుగా అమర్చిన మూడేసిచొప్పున చిన్న వంపు కట్టడాలతో ఉంటుందీ కట్టడం. బహుశా, డోలు మొదలగునవి కొట్టువాళ్ళ కోసమో లేక ఇతర సంగీత వాద్యకారుల కోసమో ఈ భవనాన్ని ఉపయోగించి ఉంటారు. దురదృష్టముచేత , దీని పైన పిరమిడ్డు ఆకారముగా వుండే గదిల నిర్మాణం దెబ్బతింది.



కవాతు మైదానాన్ని ఉత్తరం వైపునుంచి చూస్తూనట్లుగా ఉండే భవనం కూడా లాయం వలే ఆకట్టుకునే నిర్మామం. 11 మొనదేలిన తోరణాలతో , పొడవైన ఇరుకు నడవాతో నిర్మించిన ఈ తాళ్వారము బహుశా, సైనిక కవాతును వీక్షించడానికి ఏర్పరిచిన ప్రేక్షకస్థానం కావచ్చు. ఈ భవనం లోపలి భాగం , నిర్మాణము సరిగ్గా జనానా ఆవరణం లోని విలువంపుగాకట్టిన నిర్మాణంతో సరిపోలి ఉంది కాని ఇక్కడ లోకప్పు

లేదు. దీనిని కుస్తీపోటీలు, సైనిక ,జంతు విన్యాసాలు నిర్వహించే క్రీడాస్థలం గా ఉపయోగించి ఉంటారు కానీ , దీనికి పేరు పెట్టిన విధంగా , ఇది ,సైనిక నివాస గృహసముదాయం ఎంతమాత్రం కాదు.

కవాతుచేసే మైదానానికి పశ్చిమంగా పతనమైపోయిన రెండంస్తుల సింహద్వారము , రెండు వైపులా ఎత్తైన వేదికలతో, దగ్గరనే ఉన్న మెట్లకిరువైపులా ఎర్పాటు చేసే ఆతిపెద్ద ఏనుగు తలలను చెక్కిన చేయిపిడి గోడలతో నిర్మించినట్లుగా ఉంది. ఉత్తరంగా , దక్షిణంగా కుప్పవేసినట్లు పడిఉన్న రాళ్ళు ఇతర అనుబంధ నిర్మాణాలను సూచిస్తున్నాయి.



దీనికి సమీపంలో, దక్షిణంగా, చిన్నగోడలతో మాధవ దేవాలయ సముదాయం ఉంది. ఇక్కడఉన్న రెండు మండపాలలో, ఒకటి కొత్తగా పునఃనిర్మించినదే కానీ, గోపురము లేదు.రెండవ మందిరానికి ఉన్న చిన్నఇటుకరాయి గోపురం రాతిగోడలమీద నిలబెట్టిఉంటుంది.ఈ మండపం ముందుబాగంలో రాయిపై చెక్కిన 2.7 మీటర్ల ఎత్తైన అంజనేయస్వామి విగ్రహం ఉంది. ఇది హంపిలోనే ఎత్తైన అంజనేయ విగ్రహంగా చెప్పుకోవచ్చు.ఇంత ఎత్తైన విగ్రహాన్ని ఎలా ఇక్కడ పెట్టారో , ఇంకా అది అగోచరమే.



ఎంతో దగ్గరలోనే ఉన్న క్రుంగిపోయిఉన్న ఎల్లమ్మ మందిరంలో కాళికాదేవి ఇప్పటికీ పూజ లందు కుంటుంది. రాజప్రాసాధం నుంచి ఈశాన్యంగా రహదారిని వీక్షిస్తున్నట్లుగా ఈ గుడి, గుడిలోని కాళికా నిలిచిఉంటాయి.

ఏనుగు లాయం నుంచి 150 మీటర్ల దూరంలో వెనుక వైపు (తూర్పు) నడకదారి పాత నిర్మాణాలను చుట్టుముట్టి మింగివేస్తూ , కొత్తగా వృద్ధిచెందుతున్న పంటపొలాలకు దారితీస్తుంది.అవి కూడా దారిలోకి విగతంగా చూస్తూఉంటాయి. వీటిలో ఒకటి 1426లో నిర్మించిన పరాశవంత తీర్థంకర జైన దేవాలయం. ఉంకొంచం దూరంలో, సముదాత్త మైన సంహద్వారం కోట బురుజులతో కలపబడిఉంటుంది. ఇక్కడ నుండి ఈ దారి , రాజప్రాసాదపు బయటి ప్రాకారాల ద్వారా బయటకు వెళుతుంది. కొంచందూరంలో ఉన్న ఒక రాతిపలక పై చెక్కిన శిలాశాసనం ద్వారా ఈ రాజద్వారం బుక్కరాయల కాలాన్ని సూచిస్తుంది.ఈ రాజద్వారం ద్వారబందరాలపై ఆసక్తికరంగా కోపైన గడ్డాలతో, పొడవైన పై దస్తులతోనూ చెక్కిన బొమ్మలు ఇస్లాంమతానికి చెందిన రక్షకులపై ఉంటాయి. వీటిలో ఒక ద్వారం ఇప్పుడు కమలాపురం పురావస్తు శాఖ వారి సంగ్రహాలయం లో చూడవచ్చు. ఇక్కడినించి ఈ త్రోవ తలారీఘాట్ వరకు కొనసాగుతుంది.



## వెయ్యి రాముళ్ళ గుడి.

కాలిబాటకు తిరిగివచ్చి జనానా ఆవరణకు దక్షిణంగా కొన్ని అడుగులు నడక కొనసాగిస్తే సందర్శకులు రాజప్రాసాదానికి మద్యగా ఉండే వెయ్యిరాముళ్ళ (హజార రామ) గుడిని చేరుకుంటారు. నిజానికి, రాముడ్ని రామచంద్రుడుగా పూజించిన ఈ రామాలయం విజయనగర ప్రభువులకు రాచరికపు గుడి గా ఉండేది. హంపి ప్రమాణాలతో పోలిస్తే, ఈ దేవాలయం చిన్నదే అయానప్పటికీ, దీనికి ఉన్న చాలా ప్రత్యేకతల వలన ఎంతో ప్రసిద్ధమైంది. దేవరాయ-1 చే 15వ శతాబ్దం మొదట్లో స్తాపించబడిన ఈ దేవాలయం నాణ్యమైన శిల్పనిర్మాణం తో పాటు చెక్కిన కథావిషయం కూడా గొప్ప ఆసక్తిని కలిగిస్తుంది.



ముఖ్యంగా గమనించే విషయం ఏమంటే, దేవాలయ సముదాయం ప్రహరీ గోడల బయటివైపు పొడవైన వరుసలతో ఒక భూమికను ఆధారంగా తీసుకొని దానిపైన రూపాలు పైకి ఉబ్బుగా వచ్చి ఉండేట్లు సాగిన శిల్ప రచనా రీతి. ఇవి ఏనుగుల ఊరేగింపులు, ముస్లిమ్ సహాయకులతో గుర్రాల సవారి, వివిద సైనిక శ్రేణుల మెఱవడులను వర్ణిస్తున్నాయి. మృదంగము, మద్దెల, డోలు, తుడుము వంటి వివిద చర్మవాయిద్యాలను మోగిస్తున్న స్త్రీలు, కోలాటం ఆడుతూ నృత్యం చేస్తున్న స్త్రీలు, వసంతోత్సవ పండుగలో రంగులు చల్లుకొనుచు ఉరకలేస్తున్న స్త్రీలు ఇక్కడ ముఖ్యంగా కనిపిస్తారు. మహానవమి ఉత్సవం ఇప్పడు జరిగినట్లుగానే సరిగ్గా అలాగే జరిగేదని కూర్చోనిఉన్న రాజు తట్టుకై ఊరేగింపుగా తరలివస్తున్న ఏనుగులు, గుర్రాలు, స్త్రీలు తెలియచేస్తున్నారు. ఈ శిల్పాలు ఎంత వాస్తవికతను ప్రతిబింబిస్తాయంటే, ఏరెండు జంతువులుగానీ, ఏ ఇద్దరు మనుషులు గానీ ఒకేరకంగా ఉండరు.



ఈ దేవాలయం లోపలికి తూర్పువైపు నుంచి ఒక మండపం వంటి ప్రవేశద్వారం ద్వారా ప్రవేశంచవచ్చు. ఈ మండపానికి

*హజారస్వామి దేవాలయానికి ఒక ప్రక్కన అనుకుంటా, అద్భుతమైన శిల్పచాతుర్యం చూసాము. జన్మ తరియించే సుందర దృశ్యము. ఒక వలయాకారంలో రాసక్రీడ చిత్రించి ఉన్నది ఆ నల్లరాతిలో:*

*అంగనా మంగనా మంతరే మాధవో,*
*మాధవోం మాధవోం అంతరేష్టాంగనా*

*అనే, శ్రీకృష్ణకర్ణామృత శ్లోకము జీవకళ ఉట్టి పడుతోంది. ఏ మహాశిల్పి చిత్రించాడో!*

*"అబ్బా! ఎంతబాగుంది!! చచ్చిపోవాలని ఉన్నది!!" అన్నాను నేను*

*"అవును! ఇంత అద్భుతమైన అనుభవం కలిగాక ఇంక బ్రతకడమెందుకూ!" అన్నాడు కృష్ణశాస్త్రి*

**సాహితీ సౌందర్యారాధకుడు ఆచంట జానకీరామ్ (1902-1992) "నా స్మృతిపథంలో" నుంచి**

*అదే భావాన్ని అన్నమయ్య*

*"ఒకొక్క సతి నడుమ ఒకొక్క రూపూ గైకొని*
*ఎక్కువైతివి కృష్ణా నినేట్ల నమ్మేదిరా"*

*అంటూ సరళీకరించాడు.*

గోపురంలేదు కానీ , స్థంభాలమీద భైరవుడ్ని (ఉగ్రరూపంలోని శివుడు) , మహిషాసురమర్ధినిల లక్షణమైన ప్రతికృతులను నడిచేదారిలో చెక్కారు. వెంటనే కుడిచేతి వైపున (ఉత్తరం) ఉన్న ప్రహరీ లోపలి గోడలపై చెక్కిన శిల్పాల వరుసలను చూడవచ్చు. ఇవి రామాయణ వృతాంతాన్ని వర్ణిస్తున్నాయి. వీటిని, ఎడమనుంచి కుడికి, క్రిందినుంచి పైకి చదివేవరుసలో కదించారు.



ప్రహరీ గోడల మద్యలో ఉన్న ఈ గుడిని, 16వ శతాబ్దం లో నిర్మించిన ఒక వెల్పలి మండపము ద్వారా చేరుకోవచ్చు. రాజవంశానికి చెందిన భక్తుల, దేవుళ్ళ ప్రతిమ లను ఇటుకతో తయారు చేసి, గచ్చుపూసుట ద్వారా తయారు చేసిన రమ్యమైన శిల్పాలను గర్భగుడి వెలుపలి గోడలపై అలంకరించారు. అక్కడనుంచే , వలయాకారంలో ఉన్న పొట్టి స్తంభములపై నిలిచిఉన్న ముఖ మంటపము సుస్పష్టముగా కనిపిస్తుంది. ఈ స్తంభాలు రెండు శీర్షముల తో 15వ శతాబ్దం సాదారణ నిర్మాణ రీతి ని ప్రతిభింబిస్తుంది. శిలాశాసనం దేవరాయల్ని

పంపాదేవి సర్వదా కాపాడుతున్నట్లు ప్రధాన వాకిలి ప్రక్కనే ఉన్న సంస్కృత సాధికారంగా చెప్పుతుంది.

మూడు వరుసల్లో మండప గోడలపై చెక్కిన 108 రామాయణ ఇతిహాసాన్ని వర్ణించే బొమ్మలు , ఈ గుడిలో రాముడే ప్రతిష్ఠించబడిన దేవుడని స్పష్టం చేస్తున్నాయి. ఇవి, ఈ చధరపు మండపంలో సప్రదక్షిణంగా (కుడి నుండి ఎడమకు) గోడలకు అమరిఉన్నాయి. ఈ దృశ్యాలు వాల్మీకి కుర్చొనిఉన్న రాజుకు కథ చెప్పడం తో మొదలై, దశరధుడు అగ్నిప్రవేశం చేయడం, ఈ రెండూ మండపానికి వాయవ్యమూలన, జయోత్సవములో కట్టిన తోరణములతో రాముడ్ని పట్టాభిషిక్తున్ని చేయడం నైరుతిమూలలో ముగుస్తుంది. మిక్కిలి కీలకమైన ఇతిహాస దృశ్యాలకు, ద్వారమునకు ఇరువైపులా మరియు మూలలయందు స్థానము కల్పించారు అనడానికి రావణుడు తనకుతానే శివుడి స్థావరం ముందు విధేయుడై నిలబడిన పరివ్రాజకుని రూపం నుంచి వివిధ అస్త్రశస్త్రాలతో వాయుగత రధమును నడుపుతున్న రాక్షసునిగా పరివర్తనం చెందటం (నైరుతిమూల), హనుమంతుడు సముద్రాన్ని లంఘించడం (ఉత్తర ద్వారం) దృశ్యాలు తార్కాణాం.



రాముడు హనుమంతునికి తన అంగుళీయకము నివ్వడము (దక్షణం), సీత హనుమంతునికి తన శిరోమణి ని ఇవ్వడము వంటి దృశ్యాలను అపురూపంగా గుడి ముందరిగది గోడలకు కూర్చారు. గర్భగుడి బయటి గోడల నిర్మాణం మూఁడువంతులుగోడతో కలిసిపోయినట్లు చెక్కిన స్తంభాల ప్రక్షేపం, రాయి రాయి నడమవచ్చే అంచులను కలిపిన వొప్పైన అమరిక, కూడా ఎంతో ఆసక్తిని కలిగిస్తుంది. ఇటుకతో కట్టిన గోపురాన్ని మొత్రం సక్రమంగా రక్షించలేకపోయారు.

బయట ఇంత ధారాళముగా విస్తారముగా ,ప్రదర్శించిన శిల్పకళ మందిరం , అందుకు విరుద్ధంగా , మంటపం లోపల కొంతవరకుఆడంబరశూన్యంగా ఉంటుంది .అయినప్పటికీ నాలుగు , అద్భుతావహమైన మెరుగుబెట్టిన స్తంభాలు అలంకృతమైన కాండభాగం తో అలరిస్తాయి. వీటిపైన విష్ణుమూర్తిని ఇరవైనాలుగు రూపాలతో దర్శనము చేయటం తోపాటు, కొన్ని రామాయణ పాత్రలను

అందంగా ప్రస్తావించారు.(ఈ స్తంభాలకు బాగా సానపెట్టిన అగ్నిశిలల జాతి రాళ్ళు వాడారు. ఇవి, ఆ ప్రాంతానికి చెందినవి కాదు. బహుశా, పశ్చిమ కర్ణాటకకు సంభందిచినవి అయాఉండవచ్చు.)



గర్భగుడి విగ్రహాలు లేకుండా ఖాళీగా ఉంటుంది. రామ, లక్ష్మణ, సీతా విగ్రహములను పటిష్ఠంగా పట్టిఉంచటానికి ఉపయోగించిన పీఠము మాత్రం మూడు బెజ్జాలతో మిగిలిఉంది. చాలాకాలం క్రితమే సీతా రామ, లక్ష్మణులు అక్కడనుంచి మాయమైయ్యారు.

ఇదే ఆలయప్రాకారం లో ఇలాంటిగుడే కాని చిన్నది రెండు మందిరాలతో ఉంది. ఇవి, లక్ష్మి, నరసింహ ఆలయాలు కావచ్చు. ఇక్కడకూడా అనేక రామాయణ ఇతివృత్త దృశ్యాలతోపాటు ఉగ్ర నరసింహుడు హిరణ్యకశపుని పొట్టను చీల్చి ప్రేగులు లాగి వధించిన ఉదంతం కూడా చెక్కబడింది. ఈ చిన్న గుడి మీది ఇటుకలతో అంతస్తులుగా నిర్మించిన గోపురం శీర్షబాగము ధీర్ఘచతురస్రాకారపు శిఖరకూటంగా ఎర్పాటు చేసారు. అసలు గుడిగోపురం కంటే ఈ గుడి గోపురం కొంత బాగానే కాపాడబడిందని చెప్పవచ్చు. ఇక్కడి లక్ష్మీనరసింహల విగ్రహాలను కూడా గుర్తించగలము. ప్రాకారంలో వాయవ్యమూలన ఉన్న రచ్చచావడి వలే, ముందు సగంమూసి ఉండే మంటపము కూడా 16వ శతాబ్దం లో నిర్మించినదే. ఈ రచ్చచావడి కొన్ని రామాయణ దృశ్యాలను చెక్కిన రాళ్ళను చీకటి లోనికి నెట్టి మరుగున పడవేశాయి.

హంపిలోని అన్ని ప్రముఖ రహదారులు హజారరామ దేవాలయం వైపే నడిపించినట్లుగా, చుట్టూ వ్యాపించిన భూభాగ అక్షీయ సమరేఖనం ధ్రువీకరిస్తుంది. అంతేకాక, రామాయణంలో ఉల్లేఖించిన పరిసరాలలోని అనేక ప్రాంతాలతో అనుసంధానించబడి ఉండటం కూడా ఈగుడి ఎంత కీలకపాత్ర పోషించిందో తెలియచేస్తుంది. సందర్శకులు , ముఖ్యదేవాలయం మండపం మద్యలో నిలబడి ఉత్తర ద్వారము మరియు అవరణ సింహద్వారము ల గుండా తేరిపార చూస్తే మాతంగ కొండ శఖరాలు, అలాగే, తూర్పు వాకిలి గుండా చూస్తే మాల్యవంత కొండలు కనిపిస్తాయి. ఇంతకుముందే అనుకున్నట్లు , ఈ రెండు కొండలూ రామాయణ కథతో చక్కగా ముడిపడి ఉన్నాయి. దగ్గరిలో చుట్టూ ఉన్న ఆవరణాలకి ఈ వెయ్యిరాముళ్ళ గుడికి మద్య సంబంధ భాందవ్యాలను తెలిపే

ఆనవాళ్ళు ఇంకా ఉన్నాయి, దక్షణ కైనారము గోడకి ఉన్న చిన్న ద్వారం ఒక చిన్న యిఋకువీధికి నడిపిస్తుంది. రాజు ప్రజలతో కలసి జరిపే బహిరంగ ఆచారవ్యవహారలకు సంబంధించిన ఆవరణలను (తూర్పున) , అతని ఏకాంత జీవితానికి ప్రియమైన నివాస మండలాలను (పశ్చిమంగా) వేఋచేస్తూ ఈ చిన్న సందు ఉంది.

హజారరామ దేవాలయ ప్రహరికి తూర్పుగా కొంచం దూరంలో ఒక పునర్నిర్మించిన దీపస్తంభము మరియు చిన్న హనుమాన్ మందిరము ఉన్నాయి.ప్రక్కనే ఉన్న కొలను చుట్టూ కుర్చోవడానికి



అనువుగా ఎర్పరచిన పలకలరాళ్ళు నతమైనాయి. ఛిన్నాభిన్నమైన ఇతర భవన నిర్మాణాలు త్రోవకు ఇరువైపులా ఒక ద్వారతోరణం వరకు ఉండి రాజప్రాసాదం నుంచి ఈశాన్యదిక్కు గా బయటకు నడిపిస్తాయి.

### హజారరామ గుడికి పరమట పక్క



వెయ్యిరాముళ్ళ గుడికి పరమట ప్రక్కఉన్న కొన్ని ఆవరణలుల్లో కూడా ఔత్సాహిక పరిశోధకులను ప్రోత్సహించే అనేక విషయాలు ఉన్నాయి. ఇక్కడఉన్న రాజభవన నిర్మాణ అవశేషాలు రాజప్రాసాధంలోని భవన నిర్మాణాలని పోలి ఉన్నాయి. ఇక్కడి ఒక ఆవరణకి ఊహాత్మకంగా ఖజానా అని పొరపాటు గా పేరు పెట్టారు. చిక్కైన దోవలగుండా మలుపులు తిరుగుతూ, గదులను , నడవాలను కలుపుతూ ఉండే వాకిళ్ళ గుండా నడిస్తేగాని రాజమందిరాలను, వాటి అధీనం లోఉండే సంబందిత భవనాలను చేరుకోలేము. సుల్తాన్ సంప్రదాయంలో నిర్మించిన రెండు నిర్మాణాలు మాత్రం కొంత వరకు రక్షించబడ్డాయి.



వీటిలో ఒకటి అష్టకోణ మేలుకట్టు కాగా, ఇంకోకటి , తొమ్మిది గుమ్మటముల వంటి పైకప్పుతో ఉత్తరం వైపు చూస్తున్న సమాదరణ మండపము.

## కొలువుకూటముమహానవమి దిబ్బ మరియు తటాకాలు ,

హజార రామాలయానికి దక్షణంగా రెండు వాకిళ్ళగుండా నడిచి ఒక ప్రహరీ ఉన్న ఆవరణకు చేరుకోవచ్చు. ఈ ప్రహరీ దాదాపు 250 నుంచి 300 మీటర్లు విస్తరించి ఉంది. రాజప్రాసాదంలోనే అతి పెద్ద చతుష్కోణమైన ఈ ఆవరణ ఒక్కటే ఆచారవ్యవహారాలను నిర్వహించడానికి అనువుగా



నిర్మించినది గా గుర్తించవచ్చు.ముందుగా 100 రాతి మెట్లతో నిర్మించిన ఎత్తైన కొలువుకూటంన్ని చూస్తాం. ఇది కొయ్యదూలాలతో చేసిన నిర్మాణమై విజయనగరాన్ని శత్రుసైన్యాలు ఆక్రమించి నాశనం చేసినప్పుడు పూర్తిగా కాలిపోయిఉండవచ్చు. నిర్మాణ ఆదారాలు, ఆనవాళ్ళు ఏమీలేనప్పటికీ దాని ఘనమైన నిజరూప దర్శనము ఊహా కల్పనచేసేలా ప్రేరేపిస్తుంది.ఈ కొలువు కూటాన్ని రెండు మట్టాలుగా విభజించి, పరమటదిక్కున ఎత్తుగా ఉన్న మట్టాన్ని అనలంకృతమైన రాళ్ళతో నిర్మించారు. దక్షిణంవైపున పడికట్టు అదృశ్యమయిపోయిన కొలువు కూటానికి చేరుస్తుంది. ఈ చావడికి ఆనుకొని దక్షణంగా చిన్నచిన్న వేదికలు తక్కువ ఎత్తులో ఛతురస్రాకారంలోనూ, దీర్ఘఛతురస్రాకారంలోనూ ఏర్పాటు చేసారు. ఈ వేదికలను వేరుచేస్తూ చిన్న ఆస్థాన మంటపములున్నాయి. వీటిలొఒకటి చదునైన సుద్దరాయి పలకలతోనో లేక సున్నపురాయి పలకలతోనో పరచి విభిన్నంగా ఉంటుంది. నైరుతిమూలన ఒక భూగృహం ఉంది . దాని నిర్మాణానికి వాడిన సుద్దరాయి రాయి స్తంభాలు, గోడలకు వాడిన పలకలు 11వ లేక 12వ శతాబ్దం లో ఛిన్నాభిన్నమైన ఏదైనా గుడికి చెందినవి కావచ్చు. ఈ నేలమాళీగ ధనాగారమై కర్తవ్యం నెరవేర్చి ఉండవచ్చు. ఈ రహస్యగదికి తూర్పువైపున అతిసమీపంలో ఒక పీఠాన్ని చక్కటి శిల్పాలతో పునరుద్ధరించారు. చాలా గోడలు అలాగే అనేక నీటి గుంటలు ఈ ప్రదేశంలో కనిపిస్తాయి.



ఈ ఆవరణకు పూర్వోత్తర దిక్కును ఆక్రమించి

, వివిద అంచెలలో ఎత్తుగాను సమముగాను పరిచిన పలకలతో కట్టబడి ప్రబలమైన ఇంకొక వేదిక చాలా పొందికగా ఉంటుంది. దీనిని మహానవమి దిబ్బ అంటిరు. ఇది ఈ ఆవరణలోనే ఎత్తైన కట్టడం. ఇక్కడినుంచి రాజప్రాసాదాన్ని నలుదిక్కులా పరికించవచ్చు. ఈ వేదిక క్రింది రెండు వరుస రాతి అంచలు 14వ శతాబ్దంలో ఈ రాజభవనం నిర్మాణం జరిగినప్పటివే కావచ్చు. వీటిపైన , రాజు దైనందిన కార్యకలాపాలను పూర్తిమేరకు తేటపరచే భూమికను ఆధారంగా తీసుకొని రూపాలు లోతుకు పోయి ఉండేట్లు సాగిన శిల్ప



రచనతో నింపివేశారు. అద్వితీయమైన ఈ విజయనగర కళ ఇక్కడ కొంత ప్రథమ రూపమైన దైనప్పటికీ చాలా సత్తువగలదిగా కనిపిస్తుంది. రాజు కొలువుతీరి ఉన్నట్లుగా, కుస్తీ, మల్లయుద్ధాలను జాగరూకుడై గమనిస్తున్నట్లుగా, జింకలను వేటాడుతున్నట్లుగా, చిరతపులిని వాడియైన ఆయుధముతో పొడుచి చంపుతున్నట్లుగా ఈ శిల్పాలతో వర్ణించారు. మొనదీరిన టోపీలు దరించిన విదేశస్తులు , ముఖ్యంగా కేంద్రీయ ఆసియా కి చెందిన తురుష్కులు, దుడ్డు కర్రలు పట్టుకొని , గుఱ్ఱాలను నడిపిస్తూ, ఖంజరి యను చిన్నచర్మవాద్యము మొగిస్తున్నట్లు చెక్కారు. వరుసల్లో ఏనుగులు, గఱ్ఱాలు, ఒంటెలు మరియు మధ్యే మధ్యే తటస్థమయ్యే శిల్పి కల్పితమైన జంతువులు కనిపిస్తాయి. దక్షణంగా ఉన్న సోపానాల వారగా , స్త్రీలు కోలాటం ఆడుతూ వేదికకు తూర్పువైపు నడుస్తున్నట్లు మూడవ అంచ పైకిచేరడానికి ఉన్న రెండువరుసల మెట్ల వరకూ చెక్కారు. ఇక్కడకూడా నల్లరాయి నే వాడారు కాని చాలా తక్కువ చెక్కుడు పని కనిపిస్తుంది. వేదికపైన కనిపించే స్తంభాలు నిలిపిన స్థలం అక్కడ మ్రానితో నిర్మించిన ఒక గొప్ప మండపము మధ్యలో ఉండి నాల్గుదిక్కులలో నడవా వంటి పక్కసాల్పు నిర్మాణం ఉండేదని సూచిస్తున్నాయి. 16వ శతాబ్దంలో వేదిక పడమరముఖాన్ని సుద్దరాయి పరిష్కరణంలతో శిరోభూషణము గా కలిపి పునరుద్ధరించారు. బాగా ధ్వంసం అవటం వలన మరియు సరిగ్గా అమర్చక పోవడం వలన మిగిలిపోయిన రాళ్లపై విచిత్రముగా చేసిన

వుబుకువాటు పనితనపు ఆనవాళ్ళు మాత్రం అగపడుతున్నాయి. వీటిలో, రాజదంపతుల జంటలు , యుద్ధానంతర విజయోత్సవ ఊరేగింపు, వసమతోత్సవ పండుగ వేడుకలలో గ్రామీణ యువతులు ఒకరిపైఒకరు వసంతం జల్లుకుంటున్నట్లు ఉన్న దృశ్యాలను బావింపవచ్చు. ఈస్మారక వేదికపై చెక్కిన అంశాలు ఏవీ దసరా ఉత్సవాలకు, మహానవమి పండుగకు చెందినవి కాకపోయినప్పటికీ, రాజు ఇక్కడే ఈ పండుగ సంధర్బంగా దేవికి జంతుబలులు సమర్పించేవాడని ప్రజల ప్రగాఢవిశ్వాసం. ఈ ఆవరణకు నీటిని తీసికొనిపోవుటకు మహానవమి దిబ్బకు దక్షణంగా లేవనెత్తిన తూము ఒకటిఉంది. ఇక్కడినించే ఒక ఛదరపు పలకల తటాకానికి కూడా నీరు నింపేవాళ్ళు. ఈ తటాకాన్ని



1980 లోనే పురావస్తు శాస్త్రవేత్తలు కనగొన్నారు. ఈ జలాశయాన్ని అవరోహించుటకు సమమిత క్రమములో వుంచిన మెట్లవరుస, నిలుచుటకు అనువుగా మెట్లమధ్య సమస్థలం , ఇవి సృజించే సంశ్లిష్ట విన్యాసాన్ని వెలుగునీడలు తోడై మెరుగు పరుస్తుంటాయి. ఈ తటాకానికి వాడిన సరసమైన రాళ్ళపై వరుసక్రమాన్ని గుర్తించడానికి సంఖ్యలు, దిక్కులను, ప్రక్కలను గుర్తించడానికి అక్షరాలను చెక్కారు. కాబట్టి, ఎక్కడో సుదూర ప్రాంతాలలో దీనిని నిర్మించి , తరువాత ప్రతిరాయిని రవాణా చేసి ఇక్కడికి పునర్నిర్మించి ఉండే అవకాశాలను కాదనలేము.దీనికి అతి సమీపములో, ఇంకొక పెద్ద దీర్ఘచతురస్రాకారపు , నీటిమడుగు 60 మీటర్ల కంటే ఎక్కువ పొడవు కలిగి ఉంది. దీనిని బహుశా అంతఃపుర జలకాలాటలకు ఉపయోగించి ఉండేవారేమో. ఈ ఆవరణలో మిగిలిన చిన్న కొలనులను రాచనగరు కర్మకాండలకు వినియోగించి ఉండవచ్చు.

### రాణీగారి స్థానఘట్టం మరియు అష్టభుజ స్థానపుగది

రాజ ప్రాసాద ఆవరణ ప్రాకార బయట నైరుతిమూలన, హంపి నుండి కమలాపురానికి వెళ్ళే రహదారికి తరువాత ఉన్నదే ఈ రాణీగారి స్థానఘట్టం. పేరుకు రాణీగారి స్థానఘట్టం అయనప్పటికీ, ఈ నీటి మేలుకట్టు, బహుశా, ఆస్థానంలోని ముఖ్యులైన మగవారికి, వారి సహచారిణుల కోసం నిర్మించినదై ఉండవచ్చు. ఈ స్థానఘట్టానికి ప్రత్యేకంగా ఉన్న చోటు లో ఘట్టాలతో పాటు ధుస్తులు మార్చుకోవడానికి అనువుగా కొంత స్థలం కూడా ఉండేది. ప్రస్తుతం ఘట్టాలు మాత్రం నిలిచిఉన్నాయి.



ఈ నిర్మాణం భారత-ముస్లీం సాంప్రదాయంలో విజయనగర వాస్తు రీతిలో నిర్మించారు. ఇది 30 ఛదరపు మీటర్లు నిర్మించగా, 15 ఛదరపు మీటర్లలో లోపలి గుండం 1.8 మీటర్లు లోతుతో ఉంది. ఈ భవనం బయటితట్టు కొంత కరకుగా, సాదారణంగా ఉన్నప్పటికీ, లోపలి తట్టు అందుకు పూర్తి విరుద్దంగా మనోజ్ఞమైన వరస తోరణాల తాళ్వారములు, అలంకృతమై విలువంపుగా కట్టిన సరంబి వివిద రూప రచనలతో ఛదరపు కొలనును చుట్టి ఉంటుంది. కాని ఆ కోలనులో ఇప్పుడు నీళ్ళు లేకపోవడం , జలకాలాటలలోని ఆనందాన్ని ఆస్వాదించలేక పోవడం మనతరం దురదృష్టం. అందముగా వుండడానికై మిద్దె జనలకు ముందర బయిటికి పొత్తించి , విలువంపుగా కట్టిన వసార , దానికి సున్నపుగారతో సున్నితము, కోమలము అయిన అలంకరణ చేసినట్లుగా ఉంది.ఈ భవనం చుట్టూ ఒక నీటి తూము ఉంది. బయట



మార్గం రాజభవనానికి నీరు సరఫరా వ్యవస్థ లో ఒక బాగం. కొంతదూరంలో తూర్పు మరియు



ఉత్తరంగా పతనం అయిపోయిన జలవాహ మార్గం ఉంది.

ఇక్కడ మనం చూచే ఇంకొక నిర్మాణం అష్టభుజ స్థానపుగది. దీనికి చుట్టూ స్థంభాలతో నిడుపుగా కట్టి వుండె మంటపము ఉంది. ఈ భవనం లోపల ఇంకొక అష్టభుజ వేదిక దీవిలా కొంచం ఎత్తులో నిర్మించారు. ఇక్కడికి దగ్గరలో,ఇటీవల జరిపిన తవ్వకాలలో, రెండు పెద్ద రాజభవనాల సముదాయం గోడలు మరియు పునాదులు బయటపడినాయి. అతి సమీపంలో , ఉత్తరంగా , ఇంకా విస్తృత మైన రాజభవన సముదాయం ఒకటి కొండని తొలచి నిర్మించిన మందిరానికి ప్రక్కగా బయట పడింది.



## ఛంద్రశేఖరస్వామి దేవళం

కమలాపురం నుంచి కోట ఆవరణ లోనికి ప్రవేశిస్తుంటే రాణీగారి స్నానఘట్టాలకు తూర్పుగా కనిపించేది విజయనగర 16వ శతాబ్దం కాలం నాటి నిర్మాణం చంద్రశేఖర స్వామి దేవాలయం.



నిజానికి ఈ గుడి, కమలాపురం నుంచి పెద్దఅంగడి వెళ్ళే పురాతనమైన దారిలో ఉంది. ఇది, బాగుచేసిన ప్రహరీ గోడలనడుమ తూర్పువైపు గోపురం ఉన్న ఆవరణలో ఉంది. ద్వికూట వాస్తురీతిలో నిర్మించిన ఈ మందిరము చంద్రశేఖరునికై నిర్మించినది. శివుని ద్వారపాలకులు వాకిలికిరువైరులా అలంకరించబడి ఉన్నారు.తూర్పు ముఖంగా ఉన్న మందిరం ద్రవిడ శైలిలో



గుండ్రని స్తూపాకారపు విమాన నిర్మాణం ను ,ధక్షణ ముఖంగా ఉన్న దేవీ మందిరం సాలశఖరాన్ని కలిగి ఉన్నాయి.

## పురావస్తుశాఖ సంగ్రహాలయం

కమలాపురంలో ఉన్న ఈ పురావస్తు సంగ్రహాలయం పరిమాణంలో స్వల్పమైన దైనప్పటికీ ఎంతో విలువైనది. సంగ్రహాలయాలలో సాదారణంగా ఉండే అనేక సంశయాలతోపాటు, ప్రయోజనకరమైన ప్రదర్శితములు , క్రొత్తగా చూస్తున్న సందర్శకులకు , అపారముగా కనిపించి ఆనందింపచేస్తాయి. రెండు నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయి. హంపి నైసర్గికస్వరూపము పోలికను చేసిన నమూనా పై స్మారక నిర్మాణాలను ఆయాస్థలాలలో అమర్చినది. స్థలప్రణాళికలతో పాటు ఈ ప్రధేశంలోని ఆయా ప్రాంతాల వివరాలను చక్కగా ప్రదర్శించే ఈ నమూనా ఇక్కడి స్మారక నిర్మాణాలపై ఒక అవగాహన కలగడానికి చాలా ఉపయుక్తం. మద్య ఆవరణములో ఉన్న ఈ పెద్ద నమూనా , హంపి ని సూక్ష్మరూపంలో ఇక్కడి కొండలూ,నదులతో సహా ప్రదర్శిస్తూ ఉంది. చివరి ప్రదర్శనశాలలో ఉన్న విపుల నమూనా చిన్నదైనప్పటికీ రాజ ప్రాసాధపు సమగ్రావలోకనము నకు తోడ్పడుతుంది ఈ ప్రదర్శనాలయం ఆవరణ చుట్టూతా నిలిపిఉంచిన శిల్పాలు, రాతిపలకలపై చెక్కిన బొమ్మలలో వీరభద్ర (శివునిచే సృష్టించబడిన





ప్రేతాత్మక దేవుడు), భైరవ (తన బార్య సతి మరణించిన వార్తను విని ప్రచండరూపాన్ని దాల్చిన శివుడు), భిక్షాటన మూర్తి (మానవ పుర్రెను పాత్రగా దరించి సన్యాసి రూపంలో వుండి సంచారించుచూ బిక్షాటన చేస్తున్నట్లు వర్ణించబడిన శివుడు), మహిషాసుర మర్ధిని (దున్న రూపంతో ఉన్న అసురున్ని త్రిశూలం తో అణిచివేస్తూ ప్రచండరూపాన్ని దాల్చిన శక్తి) , శక్తి (శక్తిని ప్రతిబింబంచే దేవత), కార్తికేయ (శివుడు అగ్నినుంచి సృష్టించిన ఈ దేవుడు నెమలివాహనదారుడు), వినాయకుడు (పార్వతీదేవి, శివుడు సృజించిన ఏనుగు తల గల దేవుడు), అంజనేయ, గరుడ మరియు నాగుపాము లవి ముఖ్యమైనవి. విలువైన దుస్తులు దరించిన రాజదంపతుల మూర్తిచిత్రాలు (ఇప్పుడు తలలు లేవు), విజయనగర కాలంలో వాడిన పనిముట్లు,ఆయుధాలు,నాణాలు మరియు శాసనాలు కూడా ప్రదర్శనాలయంలో చూడవచ్చు. పిత్తలము తో చేసిన పత్రాల పుస్తకాన్ని ఉంగరపు తీగలతోచుట్టి కట్టిన సతీసహగమనం నకు ప్రతీక గా చెక్కిన రాళ్ళు అందంగా అలంకరించిన ఉద్యానవనంలో అమర్చారు.



చివరి విభాగంలో పురాతనమైన వాటిని ఉంచారు. విజయనగర చరిత్ర పూర్వపు మరియు ప్రాచీన విజయనగరనికి చెందిన పురావస్తువులు వరుసలు దీర్చిపెట్టారు. (దగ్గరలోఉన్న అనగొంది విజయనగరానికి పూర్వపు చరిత్ర).యుద్ధంలో మరణించిన నాయకులను, సతీసహగమనం చేసిన వీరుల బార్యలను, ముందుకు వచ్చి యుండే అచ్చులులా రాళ్ళపై చెక్కిన బొమ్మలను, పాలగచ్చు ప్రతిమలు, తవ్వకాలు జరిగిన స్థలంనుండి సేకరించిన పగిలిపోయిన పింగాణీ కుండ పెంకులు, తవ్వకాలు జరిగిన స్థలంలో తీసిన ఛాయాచిత్రాలు కూడా చూడవచ్చు.

## పట్టాభిరామ దేవాలయ సముధాయం

పురావస్తు సంగ్రహాలయానికి పొడిగింపు గా ,తూర్పున ఐదువందల గజాల దూరంలోని పట్టభిరామ దేవాలయాన్ని చూడవచ్చు. గుమిగూడిన జనాభా ఉండే ఈ గ్రామాన్ని మెలిపెట్టుతూ తిరిగిన త్రోవలో, ఎడమవైపు తటాలున బయటపడే తోపు కు ముందుగా ప్రహరీలతో ఉన్న చిన్న ప్రవేశాన్ని గుర్తిస్తారు. విజయనగరంలోని మిగిలిన అన్ని ముఖ్య దేవాలయాల వలే, పట్టాభిరామ ధేవాలయ



సముధాయన్ని కూడా జనవాసాలు చుట్టుముట్టి ఉంటాయి. ఈ దేవాలయంతో ముడిపడి ఉన్న పట్టణ ప్రాంతాన్ని వరదాదేవి అమ్మణ పట్టణ అని పిలుస్తారు. వరదాదేవి తుళువ వంశపు రాజు అయిన అచ్యుత రాయుని బార్య.

ఈ దేవాలయం ముఖ్య రహదారికి కొంత దూరంగా ఉండి, సందర్శకులు పసి గట్టటం కోంచం కష్టంగా ఉంటుంది కానీ ఇది పరిమాణంలోను, సమగ్రత లోను గమనార్హమైనది. ప్రసిద్ధమైన విఠల్ దేవాలయం అంత శృంగారమైనది కాకపోయినప్పటికి, పరిమాణంలో ఈ దేవాలయం దానికి సరిసాటి. 16వ శతాబ్దం కట్టిన అతి పెద్ద గుళ్ళలో ఇదిఒకటి. 180 గజాలు పొడవు, 101 గజాలు వెడల్పుతో ఈ నిర్మాణం జరిగింది. ఈ ఆవరణ లో మధ్యలో గల ప్రధాన రామాలయం తో పాటు దేవేరి సీత కోసం నిర్మించిన



దేవాలయం కూడా ఉంది. పవిత్రమైన గర్భగుడి కి ముందుగా ఉన్న పడసాల లోని సంయుక్త స్థంభాలు విజయనగర వాస్తు శైలికి మచ్చుతునక. తారతమ్యమును బట్టి చూస్తే లోపలిప్రక్క స్థంబాలు నిరాడంబరమైనవి గాను, బయటిప్రక్కవి వాటికంటే తీర్తైనవిగాను కనిపిస్తాయి. ఆవరణ లో ఆగ్నేయ దిక్కున దివ్యమైన కళ్యాణమండపము ఉంది. ఇక్కడకూడా స్థంబాలకు చోద్యమైన యాళీ శిల్పాలను చెక్కారు.

ఈ ఆవరణ అంతటా ఒకప్పుడు పలకరాళ్ళను పరిచారు, ఈశాన్యం లో ఇప్పటికీ వాటి ఆనవాళ్ళు గమనించవచ్చు. తూర్పుచివరన ప్రహరీగోడలకు ఆనుకొని ఉన్న ఎత్తైన గోపురం రధం వీదికి దారితీస్తుంది. ఈ గోపుర ఉపరినిర్మాణము ఇటుకలతోనూ, క్రిందిబాగం బలమైన గ్రానితము చేతను ఛోళుల సంప్రదాయ పద్ధతిలో నిర్మించారు. సాధారణంగా గోపురాలపై కనిపించే టెర్రకోట బోమ్మలు ఈ గోపురంపైన కనిపించవు కాని, క్రిందిబాగం చెక్కుచెదరక ఉంది. గోపురం పైఉన్న చాపద్వారం దగ్గర విజయనగర రాజ్యచిహ్నాం అయిన చంద్రవంక, మగపంది, ఛురిక లను గుర్తించవచ్చు. రధంవీదికి ఇంకా తూర్పుగా విస్తారమైన కోనేరు ఉంది. ఈ వీదిలొనే ఇప్పుడు ప్రాంతీయ రైతులు పంటలు పండిస్తున్నమూలంగా అక్కడికి చేరుకోవడం సులభతరం కాదు. కోనేరును చూడాలన్న, తూర్పుకు తిరిగి శ్రమకోర్చక తప్పదు.



## అర్ధగోళాకార ద్వారం

కోట సింహద్వారాలలో బ్రతికి బయయటపడిన ఒకేఒక్క ప్రవేశ ద్వారం ఈ అర్ధగోశాకార నిర్మాణం. అది, ఇప్పుడు ప్రవేశ ద్వారం పని చేయకపోయినప్పటికీ, హంపిలో బాగా పరిరక్షింపబడిన ఒక అందమైన నిర్మాణం.రాజ ప్రాసాధానికి అతి చేరువలో ఎత్తుగా ఉండటం వలన విజయనగర రోజుల్లో దాని ప్రాముఖ్యత ఏమిటో చాటి చెప్తుంది. నగరాన్ని పరివేష్టించిన కోట బురుజులు ఈ దీర్ఘఛతరప్రాకారపు నిర్మాణం వద్దే పేరుచేయబడింది. తూర్పు ముఖంగా ఉండే ఈ ద్వారం , హిందూ



నిర్మాణ సంప్రదాయం ప్రకారం మరియు సాంస్కృతికపరంగాను మంగళప్రదమైనదిగా భావిస్తారు. అయినప్పటికీ ఈ ద్వారానికి విలువంపు ఆకారంలో ఎర్పరచిన ప్రవేశాలు, వాటి పైన అర్ధగోళాకారం లో ఎర్పాటుచేసిన శిఖరం విలక్షణమైన మహమ్మదీయు రీతిని ప్రతిభింబిస్తున్నాయి. నగరానికి ఇంకొక ప్రముఖ మరియు పెద్దదైన భీమా ప్రవేశద్వారానికి ఈ ద్వారానికి చాలా అంతరం ఉంది. నగరానికి ఈశాన్యంగా ఉన్న తలారి ఘట్ట ద్వారానికి ధీనికీ కొంత సామీప్యత ఉంది. ఈ రక్షక ప్రవేశద్వారం లోపలిగోడమీద రక్షక దేవుడైన హనుమంతుడ్ని మలచారు.

ఇప్పుడు, ఈ ప్రవేశద్వారాన్ని చేరుకోవటం కొంచం కష్టం, ఎందుకంటే, నూతనంగా ఎర్పడిన పంటకాలువలు ప్రవేశద్వారానికే ప్రవేశాన్ని మూసివేశాయి. దీనిని చేరుకోవడానికి పట్టాభిరామ దేవాలయమే మార్గం.

### గనగిట్టి జైన దేవాలయం మరియు

ఈ దారిలో ఆసక్తికరంగా ఉండి ఆకర్షించే అతిపెద్ద పురాతన నిర్మాణం గనగిట్టి జైన దేవాలయం.ఈ దేవాలయం అనేక మండపాలతో, మందిరాలతో ఉండి నిర్మాణంలో ఆడంబరశూన్యత కనిపిస్తుంది.



మొండి అయిన గోడలతో , ఒక గర్భగుడి పైన వరుస అంతస్తుల్లో తగ్గతూ పిరమిడ్ ఆకారంలో గోపురం ఉంటుంది. మంచి పనితనాన్ని అంతర్భాగంలో చూపించి నప్పటికీ, రెండు శీర్షాలతో ఉన్న నిరాడంబరమైన స్థంభాలతో ఉంటుంది. 1385 లో, హరిహరరాయలు 2 ఆస్థానంలో ఉన్న ఇరుగప్ప అనే సేనాధిపతి దీనిని నిర్మించినట్లుగా ఉత్కృష్టంగా మలచిన గుడి ముందటి దీపస్థంభం పై శిలాశాసనం ఉంచారు.

## భీముని ద్వారం

విజయనగర ప్రాకారానికి ఉన్న అనేక సింహద్వారాలతో ఈ భీముని ద్వారం ఒకటి. దాని నిర్మాణ శైలి మరియు శిల్పకళ తో చాలా ఆసక్తికరంగా ఉంటుంది. విజయనగర సైనిక నిర్మాణాలకు ఇది ఒక ప్రామాణిక మచ్చుతునక. పౌరాణిక ఇతిహాసం మహాభారతం లోని భీముని పేరుమీద ఈ సింహద్వారానికి ఆ పేరు స్థిరపడింది. పంచపాండవులలో అతిబలిష్టుడు అయిన భీముడ్ని చెంగలువ పూవ్వుని ఎడమ చేతిలో గదని కుడిచేతితో పట్టకుని ఉన్నట్లు ఈ సింహద్వారంపై చెక్కారు. ఆకర్షణీయ ఆకృతి ఈ



సింహద్వారం యొక్క ఆసక్తికరమైన విషయం. ఎవరుకూడా ఆ చాపద్వారం ద్వారా సరళమార్గంలో పోలేరు. పడమటివైపు తోరణము నుండి చాపద్వారం సముదాయం కు ప్రవేశిస్తాం. ఎదురుగా దారికి అడ్డంగా ఒక గోడవంటి నిర్మాణం ఉంటుంది. మొదట కుడివైపుకు, వెంటనే ఎడమవైపుకు , ఇంకొక సారి ఎడమవైపుకు తిరిగి ఈ అడ్డంకులదారి నుండి ఉత్తరంవైపుగా బయటపడతారు.

దాడికి వచ్చిన సైన్యానికి ఇద ఒక ప్రమాధకరమైన మలుపు. ఏనుగులపై వచ్చే శత్రుసైన్యం ఇక్కడ అకస్మాత్తుగా ఎదురుదాడిని ఎదుర్కనక తప్పదు. ఇక్కడ ద్రౌపధి జుట్టుముడి వేసుకుంటున్నట్లు , ప్రక్కనే ద్రౌపధిని అత్యాచారానికి ప్రయత్నించిన కీచకుడ్ని భీముడు అతి కిరాతకంగా పరిమారుస్తున్నట్లు కుడ్యచిత్రాలుగా చెక్కరు. కలువమొగ్గ కొనాకారపు బంధని ఆలంబనగా ద్వారబంధపు అడ్డకమ్మి ఉండటం గమనించదగిన విషయం.




పురావస్తుశాఖ తవ్వకాలలో బయటపడిన ఈ ద్వారం దగ్గర వారి గుర్తులను గుర్తించవచ్చు,

## మాల్యవంత కొండ

తెరగు రెండుగా చీలిన దగ్గర కుడివైపుకు (తూర్పుగా) తిరిగి కంపిలిదారి పట్టాలి. మాల్యవంత కొండ ప్రక్కగా ఉన్న త్రోవని అనుసరించి దాదాపు 600 మీటర్ల వరకూ నడవడం గొప్ప అనుభవం. కొండ



పైఅంచున రఘునాధస్వామి దేవాలయం చెప్పుకోదగ్గ రామాయణ స్ఫూర్తి సంబంధమైన , అనేక ఆసక్తికరమైన శిల్పవిశేషాలతో ఉంది. ఈ గుడిని బాగానే సంరక్షించారు అని చెప్పవచ్చు. దీనికి తూర్పు, దక్షణం గోపురాలతో రమణీయంగా ఉంటుంది. దక్షణ గోపురం ఎదుట ముఖ మంటపము ఉండి, చక్కగా చెక్కిన యాళీ శిల్పాలతో అమరిఉంటుంది. దీని నిర్మాణ ప్రణాళిక కృష్ణదేవాలయ సముదాయపు శిధిలమైన తూర్పు వాకిలిని పోలిఉంటుంది. దీని పైనిర్మాణము గారశిల్పాలతోను అమరిన రంగులతోను అలంకరించారు. ప్రాకారపు గోడలపై చిత్రవిచిత్రమైన జలచరమైన పాములు, చేపలు, తాభేళ్ళు వంటి ప్రాణున్ని చెక్కారు. గర్భగుడిని ఆనుకొని ఉండే బండరాయపై సీతారాములను లక్ష్మణ, హనుమంత సహితంగా ఉండే దృశ్యాన్ని చెక్కారు. పైకప్పునుండి పొడుచుకు వచ్చినట్లుండె పెద్ద బండరాయి కొనపై ఉన్న చిన్న గోపురాన్ని పాక్షికంగా పునర్నిర్మించారు. అవరణకు దక్షంగా ఉన్న నూరుకాళ్ళ మండపము లోపలి స్తంభాలతోటీ, పైకప్పు కేసిన రాతి పలకరాళ్ళతోటీ చెక్కుచెదరక ఉంది. ఆవరణ వెనక గోడకు (పడమర) ఉన్న చిన్న ద్వారం ఒక



గోడలో రాతితో బిగించిన అర లాంటి అమరిక కు దారి తీస్తుంది. అక్కడనుండి నగరకేంద్ర దృశ్యాన్ని చక్కగా చూడవచ్చు. సహజంగా ఏర్పడిన కొండ పగులు కు వరుసగా చెక్కిన శివలింగాలు, నందులు చూడముచ్చటైనవి.

### అహమ్మద్ ఖాన్ మసీద్, సమాధి మరియు తలారీ ఘట్ట ద్వారం

కమలాపురం నుంచి తలారి **ఘట్టము** వెళ్ళేదారికి తిరిగివచ్చి , 800 గజాలు ముందుకు నడచి ఎడమవైపు(పరమట) ఉన్న హీనమైన దారిలో ,సందర్శకులు , కాలప్రవాహపు ఆటుపోట్లను



తట్టుకొని నిలబడిన విజయనగర కాలంనాటి నగరప్రాంతానికి చెందిన ముస్లిం నివాస భవనాలను గమనిస్తారు. ధేవరాయ-2 కాలంలో సైన్యదిపతిగా పనిచేసిన అహమ్మద్ ఖాన్ 1439 లో నిర్మించిన మసీదూ, ఒక సమాధి మరియు ఎనిమిది భుజాలతో ఉన్న ఒక భావి ఇక్కడ నిలిచిఉన్నాయి. పొట్టికాళ్ళ తో



ప్రాథమిక మండపం లాగా మసీదును నిర్మించి వెనుక గోడలో గూఁడు ను అమర్చారు. ప్రక్కనే ఆనుకొని ఉన్న సమాధికి కూడా గోడలో అర్ధచంద్రాకారపు గూళ్ళతోనూ, గమ్మటంతోనూ నిర్మించారు. ఒకప్పుడు ఈ భవనాలకు నాణ్యంగా పూత పూసిన గచ్చు ఇప్పుడు క్షయమైపోయింది. మిగిలిన సమాధులు మరియు స్మశానం, విడిచిపెట్టేసిన బాటకు ఇరువైపులా కండ్లబడుటుంది. కొత్తగా వేసిన మార్గం , ఈ లోయను సస్యశ్యామలం చేస్తూ పరుగులు తీసే తురుత్తు



కాలువను దాటి ఉత్తరందిశగా తలారీ **ఘట్టము** గవను ద్వారా పట్టణాన్ని విడిచి వెళుతుంది. విలువంపైన కిటికీలపై బురుజు గోడలు, వాటిపై కోటకొమ్ములు పాక్షికంగా శిధిలమైనప్పటికీ ఈ సింహద్వారం నిలిచిఉంది. ఇక్కడినుండి అరమైలు దురంలోఉన్న తలారి **ఘట్టము** వద్ద నదిని దాటి అనగొంది చేరుకోవచ్చు. ఇక్కడినుంచి ఎడమవైపుకు (పరమటకు) వెళ్ళే కాలిబాట మనల్ని అతి రమణీయ మైన విఠల్ ధేవాలయ సముదాయం వైపు నడిపిస్తుంది.

### విఠల్ దేవాలయ ప్రాంగణము

దారిలో నడుస్తూ మొదటగా గమనించే ఒక మండపము మద్యలో అరుగుతో, ఇటుకలతో నిర్మించిన గోపురంతో ఉంటుంది. ఇది ఇప్పుడు పచ్చని పంటపొలాల నడుమ మనోహరంగా నిలబడి ఉన్నప్పటికీ, నిజానికి ఈ నిర్మాణం మైలు పొడవున విఠల్ దేవాలయ సముదాయం నుండి స్తంభావళితో ఏర్పాటు చేసిన ముఖ్యమైన వీదికి ఒక చివరి అంచు. నగరవీధులలో రధంపై ఊరేగించిన ఉత్సవవిగ్రహాలను ప్రజల దర్శనార్థం ప్రదర్శించేటందుకు ఈ మండపాన్ని ఉపయోగించేవారు. ఇదేదారిలో కొనసాగితే, రధవీధి లో నిలచిఉన్న స్తంభాలు కనిపించసాగుతాయి.




ఈ వీధికి ఎడమవైపున (దక్షణంగా) ఆలయం , కుడివైపుకు (ఉత్తరంగా) పొడగింపబడిన ద్వారమంటపం ఉన్నాయి. విజయనగర చిహ్నాలుగా ముందరకాళ్ళు ఎత్తి నిలబడిన గుర్రాలను చెక్కిన స్తంభాలను అక్కడంతా ఎర్పాటు చేసారు. 16వశతాబ్దం మద్యకాలంలో ఈ గుడి నిర్మాణం పూర్తి అయ్యింది. ఈ ముఖ మంటపము , మెట్లు తోకూడిన ఒక పెద్ద దీర్ఘచతురస్రాకారపు పుష్కరిణి కి దారి చూపిస్తుంది. తటాకం మద్యలో ఒక చిన్న గోపురం తో మంటపము ఉంది. కొంచము ముందుగా, వీధి చివరన ఆలయ సముదాయం యొక్క ప్రధాన గోపురం కనిపిస్తుంది. విజయనగరంలోని నివాస సముదాయాలలోనే ప్రధమంగా ఉండే ఈ పవిత్ర ప్రదేశానికే ఈ గోపురం జీవస్థానము.



విఠల్ దేవాలయం విజయనగర కాలపు శిల్పకళ యొక్క పరిపూర్ణ సామర్థ్యమును దెలిపెడు అత్యుత్తమ నిర్మితి. ఎవరైనా, మానవునికి, దేవునికి ఉన్న స్పర్థను తెలుసుకోవాలంటే భూమిమీద ఉన్న ఒకేఒక ప్రదేశం ఈ హంపి లోని ఈ విఠల్ దేవాలయం. దీని ప్రసస్థిని మాటల్లో చేప్పాలనడం నిజానికి న్యాయము కాదు.ఏ పైనము , ఏ పరిస్థితి విఠల్ దేవాలయాన్ని నిర్మించడానికి దోహద పడిందో నిర్ధారించదుకు చరిత్రలో సరి అయిన ఆదారాలు లేకుండా ఒక ప్రహేళిక లా మిగిలిపోయింది. కొంతమంది విద్యాంసుల అంచనా ప్రకారం దీని పునాధులు 15వ శతాబ్దం చివరి దశకంలోనో చాలా మటుకు తళువ రాజవంశం స్థాపనాకాలమైన 16వ శతాబ్దం మొదటి దశకంలోనో జరిగిఉంటుంది. ఆ రాజవంశానికి చెందిన పిమ్మటి రాజులు, వారివారి రాణులతోను, మంత్రులతోను, అధికారులతోను కలసి విలువైన బహుమతులు ఇచ్చి, అధనపు నిర్మాణాలని చేపట్టినట్లు తెలుస్తుంది. విస్తారమైన పరిధిలో దీర్ఘచతురస్రాకారపు ఆవరణములో మూడువైపులా గోపురాలతో ఈ గుడి నిలచిఉంటుంది. 1513లో కృష్ణదేవరాయని ఇద్దరు బార్యలు తూర్పు, ఉత్తర దిక్కుల్లో గోపురాలు నిర్మించగా, తరువాతికాలంలో దక్షణం వైపు గోపురం ఇంకా ఎక్కువ ఆలంకారికముగా తీర్చిదిద్దారు. ప్రధాన దేవాలయం రెండు విడతలుగా నిర్మించినట్లు అవగతం అవుతుంది. మొదటి దశలో, విశాలమైన చుట్టు మండపాన్ని నిర్మించారు. ఈనడుమనే దానిని పునరుద్ధరించి, మామూలు స్థితికి తేవడం జరిగింది. ఆలయం లోపలికి నడిచే దారి చుట్టూ ఇటుక గోపురాన్ని నిర్మించారు. ఈ గుడి ద్వారాలు అలాగే లోకప్పు మంటల్లో తగులపెట్టి, పగులగొట్టి ,కశి తీర్చుకోన్నట్లు , అనేక సాక్షాధారాలు ఉన్నప్పటికీ, ఆ గర్భగుడిలో అప్పటినుంచే లేని విగ్రహమే అందుకు ప్రధాన సాక్షం. అయినప్పటికీ, ఈ కట్టడం బయటిగోడలు సరసముగా కల్పించిన అడుగు పీఠాన్ని, స్తంభకుడ్యాలని చాలవరకు పదిలపరచ గలిగాయి.

1554 లో సదాశివ సైన్యాధిపతి , రెండవ దశలో నిర్మించిన , జేగీయమాన విస్తృత మండపం ఒకటి. ప్రస్తుతం ఈ మండపం చాలా భాగము దెబ్బతింది. ముందరికి పొడుచుకొని వచ్చినట్లుండే అనేక స్తంభాలతో అతి జటిల పథకం ప్రకారం దీని నిర్మాణక్రమం సాగింది. అలంకృతమైన పీఠం పై లేపిన ఈ మండపం గోడలపై ప్రాచ్యర్చులు మరియు ఇతరులు గర్భాలను నడిపిస్తునట్లు , మధ్యమధ్య



చిన్నచిన్న గూళ్ళ తో అంతరాయం ఏర్పరచి , వాటిలో విష్ణుమూర్తి అవతారాలకు స్థానం కల్పించి, ఆ స్థానాన్ని చేరుకోవడానికి మెట్లవరసతో పాటు ఇరువైపులా దన్నుకోసం జంతువుల బొమ్మలు చెక్కిన చెయిపిడిగోడ ను కూడా అమర్చారు. ఒకే శిలని అతిశయముగా అత్యంత ,దక్షతతో వివిద స్తంభాలుగానూ, గోడలతో కలసిఉన్న అర్ధస్తంభాల రూపము యేర్పరచేలా చేసిన విధమే ఈ మండపానికి ఎనలేని ప్రఖ్యాతిని తెచ్చిపెట్టింది. ఒక స్తంభం తిన్నని నిడుపాటి భాగానికి గెల లాగా సమావృతంగా , సన్నగా, పలుచగా చెక్కిన స్తంభాలను సున్నితంగా తట్టినప్పుడు నాధం ప్రభవిస్తుంది, వీనుల విందుగా ప్రసరిస్తుంది. ఈగుడిలోని శిల్పాలు, విజయనగర శిల్పులు సాధించిన వాస్తు శోభ యొక్క అంతర్దృష్టిని ప్రస్ఫుటపరుస్తాయి. ఈ మండపంలో 56 సంగీత స్థంభాలు ఉన్నాయి. వీటిని సరిగమపదనిస స్థంబాలని కూడా అంటారు. రెండువంపులతో ఉన్న ముంజూరు క్రింద దాగినట్లు నిలిచిన స్తంభాలు , ముంజూరు మూలలలో రాతితోనే చెక్కిన దీపపు గొలుసులు వేలాడుతున్నట్లు ఎర్పరచారు. మండపం అంతర్గతంగా నాలుగు విశాలమైన వసారాలు గా విభజించి , ప్రతి వసారా కి నాలుగుతట్లా సన్నని పొట్టి స్తంభాలు అమర్చి వాటిపై యాళి మరియు అనేక విభిన్న శిల్పాలను, వాధ్యకారులతోపాటు (తూర్పు వసారా) నరసింహుని వివిద అంశాలను (ఉత్తర వసారా) రమణీయంగా చెక్కారు. ఒకదానిలో ఒకటి బంధించిన లావాటి దూలముల ఆలంబనగా గంభీరమైన లోకప్ప ను ఎర్పరచారు. ఈ లోకప్పు కు కూర్చిన ఘనమైన రాతి పలకలు కొన్ని పన్నెండు గజాల కంటే ఎక్కువగా విస్తృతించాయి. ఉత్తర దక్షణాలలోని వసారా లోని లోకప్పును, దివ్యముగా చెక్కిన లోకప్పు పలకలను , వాటిని మోస్తున్న అన్ని రాతి దూలలను చాలావరకు పూర్తిగా భద్రము చేయగలిగారు.




ఈ సంగీత మండపానికి వెంటనే ముందుగా (తూర్పు) ఒక రధంలాగా చెక్కిన నిర్మాణం ఇరువైపులా ఒక జత రాతి చక్రాలు బిగించి పైన గరుడ మందిరము చాలా అందముగా నైపుణ్యంతో చెక్కిన స్తంభాలతో తీర్చిదిద్దినట్లు ఉంటుంది. దానిపైన మొదట్లో ఉన్న ఇటుక గోపురం 19వ శతాబ్దం చివర్లో తొలగించారు. పెద్దపెద్ద అంగలువేస్తూ నడుస్తున్నట్లుండే ఏనుగులను (ఇవి అంతకు మునుపు సంగీత మంటపం ముందు వాకిలి దగ్గర ఉండేవి) కూడా అప్పుడే ఇక్కడ అమర్చారు. నిజానికి మొదట్లో ఇక్కడ గర్రాలు ఉండేవి, వాటి తొకలను ఇప్పటికీ గమనించవచ్చు. రెండు విడివిడిగా ఒంటరిగా నిలబడి ఉన్న మండపాలను ఈ రధం దగ్గరగా చూడవచ్చు. వాటిలో దక్షణంగా ఉన్న మండపం నిర్దుష్ట అనురూపమైన కొలతలతో , నాణ్యమైన శిల్ప కళా రీతులతో , నాలుగు వైపులా జతలుజతలుగా చెక్కిన యాలీల పై



ముస్లీం సంప్రదాయ దుస్తులు దరించిన యుద్ధవీరులు స్వారిచేస్తున్నట్లు శ్రేష్ఠమైన శిల్పాలుగా చెక్కారు. మండపం లోపల ఎత్తైన వేదికను, దానికి చుట్టూ ఉన్న యాలీ శిల్పాల జోడీలు పద్మాన్ని పైకి యెత్తినట్లుగా ఉన్నలోకప్పు ను శిల్పీకరించారు. ఉత్తరం దిశగా ఉన్న మండపంలో కూడా చక్కని రంగస్తలాన్ని నిర్మించారు కాని ఇక్కడ దానిని ఉత్తరం గోడకు ఆనించి కట్టారు. ఈ రెండు మండపాల తోపాటు రాతి రధం సహా 1554లో ఈ గుడి ఆవరణలో అదనంగా చేపట్టిన సమకాలీన నిర్మాణాలే. ఏమైనప్పటికీ , దక్షణ గోపురము ప్రక్కనే ప్రాకారము వరకు నిర్మించిన నూరు కాళ్ళ మండపం మాత్రం కృష్ణదేవరాయల శాసనం ప్రకారం 1516 లో నిర్మించబడింది. ఈ శాసనము

బయటిగోడలపై అప్పటి వాడుకలోని త్రిభాషలలో అంటే కన్నడ, తెలుగు మరియు తమిళ భాషలలో గాటుపెట్టి రాసినట్లుగా నమోదు చేసారు.

గుడికి తూర్పువైపుగా కొనసాగిన స్తంభావళి కాక, ఇంకొక చిన్న వరుస స్తంభాలు ప్రాకారములు ఉన్న ఒక గుడి సముదాయం లోపలికి శిఖరం లేని గోపరము గుండా ద్వారమంటపంలా ప్రవేశిస్తాయి. ప్రవేశద్వారం ఉన్న గోడలపై రామాయణ కథాదృశ్యాలను చెక్కారు. గుడిలోపలి



మండపంలో లోకప్పు ను పైకిలేపినట్లుగా యాళీ చిత్రాలను చెక్కారు. చారిత్రక భోగట్టా లేకపోయినప్పటికీ, బహుశా ఈ ఆలయము లో రామానుజాచార్యునే ప్రతిష్ఠించి ఉంటారు. విఠల్ దేవాలయం ప్రాసాదం చుట్టూ నిర్మించిన ఇతర కట్టడాలు ఇతర ఆల్వార్లకు సంబందించినవి కాగా 1556 లో వాయవ్యమూలన నిర్మించిన గుడి తిరుమంగై ఆల్వార్ కు చెందినది. ఇలాంటిదే ఇంకొక గుడిని దక్షణ గోపురంకు అనుసందానించారు. ఈ ప్రాంతంలో అతిసమృద్ధిగా కనిపించే క్షీణించిన మంటపాలు, స్తంభావళి, మఠములు, వంటఇళ్ళు, గోడలు మరియు యాగశాలలు ఇక్కడ చురుకైన పట్టణ ఆవాస ప్రజా జీవితం ఉండేదనీ, దానితో పెనవేసుక పోయిన విఠల్ దేవస్తానం నకు సంబందించిన ఆల్వార్ల ఆరాధన విధానం నిర్ధారిస్తున్నాయి. శిధిలమైన గోడల, ఇతర నిర్మాణాల రాళ్ళూ రప్పలూ మరియు ఆహారం తయారు చేయుటకు ఉపయోగించే రోళ్ళు ఇక్కడ పెద్దపెద్ద సమూహములుగా ప్రజలు నివశించేవారని తెలుస్తుంది.

తుంగభద్రనదికి సమాంతరంగా ఉన్న కాలిబాటలో నడుస్తూ రెండంతస్తుల మండపం లాంటి సింహద్వారం వద్ద విఠల్ పురాన్ని వదలివేస్తాం ఈ సింహద్వారానికి ముందుగా .5 మీటర్ల కంటే ఎత్తైన రాజ తులాబారం ఉంది .ఇప్పటి మత సాంప్రదాయంలాగానే ,విజయనగర ఛక్రవర్తులు కూడా తమ బరువుకు సరిసమానమైన బంగారము లేక రత్నమణి మాణిక్యాలు తూగి వాటిని దేవాలయ బ్రాహణులకు, పూజారులకూ పంచిపెట్టేవారనేది నమ్మకము . ఈ కార్యక్రమం ముఖ్యంగా చంద్ర గ్రహణం మరియు సూర్యగ్రహణ కాలమందు జరిగేదని తెలుస్తుంది. రెండు నిలువుగా పాతిన రాతి స్తంభాలు , ఒక అడ్డదూలం లో లోహపు గొలుసును గట్టిగా పట్టి ఉంచుటకు వలయాకారంలో అమర్చిన కొక్కం ఈ తులాబారం లోఉన్నాయి. ఒక నిలువు స్తంభంపై రాజు అతని కచేరిని చెక్కరు.

## సుగ్రీవుని గుహ మరియు నరసింహుని దేవళము

విఠల్ దేవాలయ సముదాయం నుంచి హంపివైపుకు వెళ్ళే కాలిదాట కొంతవరకు పూర్వపు రక్షణార్థమైన కట్టడాల మీదుగా నడిపిస్తుంది. ఈ దారిలో తుంగభద్రా నది భిన్నమైన దృశ్యాలు ఎన్నో



తటస్థిస్తాయి. ఇక్కడినుంచే వేగంగా సుడులు తిరుగుతూ ప్రవహించే నది, విజయనగర వారధి కి ఉన్న రాతి తోరణము కూడా చూడవచ్చు. వారధి దిగువ భాగాన నదీ ప్రవాహంలో ఉన్న ఒక భారి మండపాన్ని పురంధరదాస్ మండపమని పిలుస్తారు. పురంధరదాస్ (1484-1564) విజయనగర ఆస్థానములో ప్రఖ్యాతిపొందిన సంగీత వేత్త మరియు కర్ణాటక సంగీత సంప్రదాయానికి ఆధ్యుడు.



దారిలో కుడిప్రక్కన (ఉత్తరం), తెలుపు మరియు మట్టిరంగు మార్చిమార్చి వరుసలుగా పూసిన బండరాళ్ళు కనిపిస్తాయి. దీనినే సుగ్రీవ గహ అని పిలుస్తారు. ఇది రామాయణ ఇతిహాసంతో గల సంబంధాన్ని తెలియచేస్తుంది. దగ్గరిలోని కొలనును సీతాసరోవరము అంటారు. ఎడమవైపు (దక్షణం) ఎత్తుగాఉన్న కొండ పైకి పొడవుగా ఉన్న వరుస మెట్లు ఒక దేవళముకు తీసుకు వెళతాయి. ఇదే నరసింహుని గుడి. హిమకూట కొండపైని మందిరాలవలే, గర్భగుడి పైన నిర్మించిన గోపురము వివిద అంతస్తులకు చుట్టూత చూరును దించినట్లుగా చెక్కటం తొలి రీతులను అనుసరించిన సంప్రదాయమే. గర్భగుడి కి ముందు ఉన్న మండపానికి ఇరువైపులా ప్రవేశమూ, ప్రవేశానికిరువైపులా హనుమంతుడ్నీ, గరుడున్నీ చెక్కి రక్షణ కల్పించారు. మండపంలోని స్తంభాలను నాజూకుగాను, స్తంభాగ్రాన్ని గండ్రంగాను చెక్కారు. ఇక్కడినుంచి వైభవోపేతమైన తుంగభద్రా లోయ సర్వదిగ్దర్శనం తోపాటు కనుపారేంత దూరములో ఆశగా హంపిలోని విరూపాక్షుని ప్రధాన గోపురం కూడా కనిపిస్తుంది.

### తిరువేంగళనాధదేవాలయ సముదాయం (అచ్యుతరాయ)

కాలిబాటలో ఇంకొంతదూరం నడచి సందర్శకులు స్తంభావళి వీది చివరకు వచ్చి, తిరువేంగళనాధుని గుడిని సమీపిస్తారు. విజయనగరం లోని పవిత్ర కేంద్రాలలో ఒకటైన తిరువేంగళనాధుని గుడి అచ్యుతపురానికే కేంద్రస్థానం. నదికి దగ్గరగా వీది చివరన



ప్రహరీగోడలతో చుట్టిఉన్న ఈ దేవాలయ సముదాయాన్ని తూర్పునుంచి ఒక గోపురము లేని సింహద్వారం గుండా ప్రవేశిస్తాము. ఈ సింహద్వార గోడలపై విజయనగర సామ్రాజ్య చిహ్నాలయిన పంది, ఖడ్గము చెక్కిఉన్నాయి. చాలాబాగం శిధిలం అయిన ఈ దేవాలయ సముదాయం , 1534 లో , దేవాలయ పేరునుబట్టి చాలామంది పొరపాటున ఊహించినట్లు అచ్యుతరాయనిచే కాక , అతని బావమరిది హిరియ తిరుమలరాయనిచే నిర్మింపబడింది.ఈ నగరంలోని ఇతర ముఖ్యమైన పవిత్ర దేవాలయ సముదాయాల వలే, ఈ దేవాలయం నుంచే బజారువీది మొదలౌతుంది. ఈ వీది దక్షణంనైపుగా సాగి పరమట ప్రక్కన మాతంగ కొండ , తూర్పన గంధమధన కొండల మద్యగా తుంగభద్రానది వరకూ విస్తరించి ఉంటుంది. ఈ విపిణీవీది చాలావరకు జీర్ణమైపోయి, నిర్మాణంలో వినియోగించిన రాళ్ళు బయటపడ్డాయి. గుడికి ఎదురుగా ఉన్న వీదిలో , స్తంభావళికి దగ్గరలో, రెండు వోగులు గా వోసిన చదరమైన రాతిబండలు , అప్పటి రధం నిలుపుస్తలాన్ని సూచిస్తుంది. పరమటిపైపున ఉన్న వరుస స్తంభాల వెనుక చాలా పెద్దది కాని పాడుబడిపోయిన , దీర్ఘచతురస్రాకారములో ఉన్న కోనేరు చుట్టుమెట్లతో మద్యలో చిన్న మండపంతో కనిపిస్తుంది.

రెండు ఒకేరకమైన ప్రామాణక , ఇప్పుడు అసంపూర్ణంగా నిలిచి ఉన్న, గోపురాల ద్వారా గుడిలోనికి ప్రవేశించవచ్చు. గోపురానికి క్రిందిబాగంలో ఉన్న గోడలలోనుంచి పొడుచుకొని వచ్చినట్లుండే స్తంభాలు, పైకిపోయే కొలది తగ్గుతున్న పరిమాణంతో ఉండే అంతస్తుల తో ఫిరమిడ్ ఆకారాన్ని పోలిఉండే గోపురాలు , గోపుర పైబాగం ఇటుక, సున్నం ఖళాయితో అందముగా అమర్చిన దేవతా విగ్రహాలు లేక శృంగార భంగిమలతో అలరించె బొమ్మలతో నిర్మించే దక్షణభారతదేశ శైలినే ఇక్కడి ప్రామిణిక గోపురాలుగా గుర్తించాలి.

## కోదండరాముని గుడి మరియు నదిఒడ్డున శిల్పకళ

నదిననుసరించే కాలిదాటలో కొంతదూరం నడిస్తే అక్కడే కోదండరామ దేవాలయం. ఇది పవిత్ర స్నానఘట్టంమైన చక్రతీర్థం వైపుకు చూస్తూ ఉంటుంది. ఇక్కడ తుంగభద్రానది ఉత్తరంగా పయనించి మిట్టాపల్లముగా వుండే ఇరుకుదారిలోకి ప్రవేశిస్తుంది. గుడికి ఎదురుగా విస్తరించిఉన్న రావిచెట్టు క్రింద ఒక దీపస్తంభం ఉంది. ఈ చెట్టు మూలం దగ్గర చెట్టును చుట్టుకొనట్లు నాగు పాము



శిలలుఉన్నాయి. యాత్రికులు గర్భగుడిలో బండరాయిపై చెక్కి అమర్చిన సీతా రామ లక్ష్మణ సమేత హనుమంతుని దర్శించుకుంటారు. రెండు వైపులా ఉన్న ద్వారమండపంలకు అలంకరించిన యాలి శిల్పాల ద్వారా ఇక్కడికి చేరుకోవచ్చు.వెనుక (దక్షణం) వైపు ఎత్తులో అనేక మందిరాలను



చూడవచ్చు. వాటిలో ఒకటి పురాతన విఠల్ దేవాలయం, సాధారణ పిరమిడ్ ఆకారంలోఉన్న గోపురంతో ఉంది. కొండను తొలచి ఎర్పరచిన ఇంకొక దేవాలయం లో, ఒక మీటరు పొడవు వెడల్పులతో ఎనిమిది కోణాల నక్షత్రం లోపల అతి సున్నితంగా అంజనేయస్వామి ప్రతిమ మేళవించారు. మూడవ ఆలయాన్ని నిప్పులు విరచిమ్మే విష్ణుమూర్తి ఆయుధమైన చక్రాని కి అంకితంచేసారు.కోదండరామ దేవాలయానికి ఉత్తరంగా వెళ్ళేదారి ఇరుకైన తుంగభద్రలోని

కోటితీర్ధానికి నడిపిస్తుంది. రాతిబండలపై పాకుతూ సందర్శకులు అనేక అసాదారణ చెక్కడాలకు ఎదురుపడతారు. వీటిలో ఒకటి , రెండు పెద్ద మండలాల చిన్న శివలింగాలు మరియు రెండవది అద్భుతంగా అమరిన అనంతశయనుడు. ఇంకొక రాయముఖము పైన విష్ణుమూర్తి ఇరవైనాలుగు రూపాలతోపాటు నరసింహ, హిరణ్యకశ్యపుడు కధాదృశ్యాలను చూడవచ్చు. దగ్గరలో నది ఒడ్డునే ఉన్న ఇంకొక ఆసక్తికరమైన మందిరంలో దాతల బోమ్మలతో పాటు అనేక దేవతల బోమ్మలను మలచారు.ఇటీవలి కాలంలోనే అవి విధ్వంసానికి గురైనాయి.



చక్రతీర్ధానికి ఎదురుగాఉన్న స్థంభావళిని, కనుమలని అనుసరించి బండరాళ్ళను చుడుతూ తుంగభద్ర ప్రక్కనే కొంత నడిస్తే హంపి బజారువీదికి చేరుకుంటాము.



## హంపి బజారు చివర మరియు మాతంగ కొండ

బజారువీది కి చేరుకొని ఎడమవైపుకు (తూర్పు) తిరిగితే, సందర్శకులు త్వరగా గమ్యస్థానం చేరుకుంటారు. ఎనిమిది వందల గజాలదూరంలో విరూపాక్ష దేవాలయ సముదాయపు గాలి గోపురం వీదికి ఆ చివర గా కనిపిస్తుంది. ఇక్కడ అనేక నిర్మాణాలు గుంపుగా ఉంటాయి. రధోత్సవ సమయంలో జరిగే అనేక వేడుకలలో ఉపయోగించడానికై నిర్మించిన రెండంతస్తుల మండపం కూడా వీటిలో ఒకటి. 12వ శతాబ్దపు సుద్దరాయి స్థంభాలను తిరిగి ఉపయోగించి ఈ మంటపాన్ని



నిర్మించారు. దానిని ఇప్పుడు కంకరరాళ్ళు, సిమెంటు, ఇనుము మొదలగు వానిని వాడి నిర్మించిన వేదిక కు కలిపారు. ఆవేదికకు దగ్గరలోనే పునర్నిర్మించిన మరొక మండపాన్ని ఇక్కడి పాత ఛాయాచిత్రాల ప్రదర్శనాలయంగా మార్చారు. బండరాళ్ళ క్రిందుగా వీదికి ఉత్తరచివరన ఉన్న ఒక బహిరంగ మండపంలో మహాగాత్రమైన నంది ఉంది. దీని తల మాత్రం బాగా దెబ్బతింది.నంది పక్కనుంచి  ఉన్న మెట్లదారి మిట్టమీద ఉన్న తిరివేంగళనాధ దేవాలయ సముదాయానికి నడిపిస్తుంది.



కొంతదూరం హంపివైపు వెనుకకు నడిస్తే , ఇంకొక దారి ఎడమ (దక్షిణం) ప్రక్కుకు మాతంగ కొండకు తిరుగుతుంది. ఈ దారి కొండచుట్టూ తిరిగి దక్షిణం పక్కవాటుగా ఉన్న మెట్లదారి కి చేరుతుంది. ఈ మెట్ల దారి నిర్మాణం విజయనగర కాలంలో జరిగినదైనప్పటికీ, ఇప్పటికీ చెక్కుచదరక మంచి స్థితిలో ఉంది.

మాతంగ కొండ శిఖరం మీద వీరభద్రస్వామి మందిరం శిధిలమైన మండపాలు , మండువాల మధ్యలో గుర్తించవచ్చు. ఈ కొండ శిఖరం మీద నిల్చుని రాజ ప్రాసాదాలను, పవిత్ర పావన క్షేత్రాలను, తుంగభద్రా లోయ పంటపొలాల సొగసులను విజయనగరం పూర్తి విన్యాసాన్ని వీక్షించవచ్చు. ఒక వేకువఝాము న అక్కడికి చేరుకుంటే ఆ అనుభూతి ఒక జీవితకాలం.



సందర్శకులు ఇప్పుడు తిరిగి బజారువీదికి వచ్చి విరూపాక్ష దేవాలయ సముదాయం వైపు నడక సాగిస్తారు. వచ్చేదారిలో, చాలా ఎతైన స్థంభాలతో నిర్మించిన మండపాలు, వాటిపై మిగుల శ్రమపడి చేసిన తీరైన పిట్టగోడలు గమనించవచ్చు. ఇవి 19వ శతాబ్దం మొదట్లో హంపిలో చేపట్టిన పునరుద్ధరణ లో బాగంగా నిర్మించారు. వీటిని రథోత్సవ పండగలప్పుడు ముఖ్యమైన నాయకులు ఆసినులు కావడానికై నిర్మించినట్లుగా తెలుస్తుంది. ఇవి, ఇప్పుడు చాలా స్థంభాల మండపాల లాగాలే ఆక్రమణదారుల కబ్జాకు గురైనాయి. కొంతలోకొంత మేలు ఏమిటంటే, వారిని తొలగించడాలికి చేస్తున్న ప్రయత్నాలు మంచి ఫలితాలను ఇవ్వ నారంబిచాయి.



## హోస్పేట్

ఒకప్పుడు రాజదానికి శివారు లో కృష్ణదేవరాయనిచే అతని పట్టపురాణి తిరుమలదేవి పేరున తిరుమలదేవి అమ్మన పట్టణంగా నిర్మింపబడి , ఇప్పుడు పూర్తిగా దుమ్మూధూళితో నిండిన ఆధునిక హోస్పేట్ చాటున మరుగున పడి పోయింది. ఈ మరుగున పడిన వాటిలో కృష్ణదేవరాయలు డోమిన్గో పీస్ ను కలసిన బంగళా కూడా ఉంది. ఇక్కడ కనిపించే ఒకేఒక చారిత్రాత్మక కట్టడం

